# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]




**Address Correction Requested**

August 1995

# తెలుగు జ్యోతి

**************************

సంపుటి:12 ఆగష్టు 1995 సంచిక: 8

**************************

# THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

**రాధికా స్వాంతనం !!**

టి. సాయికృష్ణ

హైదరాబాదు

## మామాట

ఈ సారి జ్యోతి రావడానికి కొంచెం అస్వస్థత చేయడం వల్ల ఆలస్యం అయింది. క్షమించండి.

ఈ సంచికలో పి.వి.జి (పే 20,21), వేమూరి వేంకటేశ్వరరావు (పే 36,37), గవరసాన సత్యనారాయణ (పే 38) రచనలను చూస్తూంటే నేను 1971లో ఈ దేశానికి వచ్చినప్పుడు శ్రీయుతులు పెమ్మరాజు వేణుగోపాలరావు, గవరసాన సత్యనారాయణ, రావిపూడి సుబ్బారావు, పరిమి కృష్ణయ్య గారలు కలిసి రెండు సంవత్సరాలు వ్రాతప్రతిగాను, ఆ తరువాత మూడు సంవత్సరాలు యమ్. శేషాచలం వారి ముద్రణతో అచ్చుప్రతిగానూ అమెరికాలో మొట్ట మొదటి పూర్తి తెలుగు పత్రికగా వెలువడిన త్రైమాసిక 'తెలుగు భాషా పత్రిక' గుర్తుకు వచ్చింది. అందులో శ్రీ వేమూరిగారు, శ్రీ వేలూరిగారు ప్రతినెల మంచి రచనలను చేస్తూండేవారు. మళ్ళీ వీళ్ళందరూ పుంజుకొని మన తెలుగు జ్యోతికి ఇతోధికంగా రచనలతోనూ, ఇతరత్రా సహాయం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. వీరేగాక అమెరికాలోని తెలుగు కథకులందరూ ఈ జ్యోతిని ప్రజ్జ్వజిల్ల చేయగలరని ఆశిస్తున్నాను. ఈ మధ్య మన జ్యోతి బాగుంటుందని పలుచోట్ల వింటున్నాను. ఇదంతా మీ అందరి ప్రోత్సాహం వల్లనే. సమకాలీన కథలు, తమ పరిసరాలకు సంబంధించిన సంఘటనల గల్పికలను వ్రాస్తూంటే బాగుంటుంది. ఇక్కడి కథకులందరూ రచనా నిష్ణాతులే. అట్లాంటానుండి పూడిపెద్ది శేషుశర్మగారు ( పే 22-25) వ్రాసినా, ఫేర్‌లాన్ నుండి బేతనపల్లి బోస్‌గారు(పే 29-31) వ్రాసినా ఇతివృత్తం దాదాపు ఒకటే. తమాషా ఏమిటంటే ఒకరు పురుషపరంగా వ్రాస్తే, ఇంకొకరు స్త్రీపరంగా వ్రాశారు. రెండు ఇతివృత్తాలు ఈ మధ్య అమెరికాలో తీవ్రంగా కనిపిస్తున్నవే. వీటిపై పాఠకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తారనుకుంటాను. ఎప్పుడూ వ్రాయని నిర్మలగారు(పే 12,1 3)సమకాలీన సంఘటన గూర్చి బాగా వ్రాశారు. ఇలాగే నూతన రచయితలు ముందుకు వస్తారని ఆశిస్తున్నాను....(మిగతా 5 వ పేజీలో)

## విషయ సూచిక


1. మామాట .......................................... 2,5
2. From the President .......................... 3
3. శ్రీ సాయినాథస్తవమ్.. శేషం సుప్రసన్నాచార్య............ 3
4. Darling..Poem.. Bulusu Laxman ................. 3
5. వంటా–వార్పూ...పరిణం లక్ష్మి ....................... 7
6. నా కొరకు..బహుమతి కథ..కృష్ణజ ..................... 8,9
7. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ ................ 11
8. అవమానం..కథ..తాజీప్రసాదు ......................... 11
9. దశమ తానా మహాసభలు...నిర్మల కొచ్చర్లకోట.......... 12,13
10. 20 qns. of the month....Bharati Kalasapudi........ 15
11. విలువల విందు..బహుమతికథ..లీలామణి............... 17–19
12. అణ్వాస్త్ర మహాయుగం....గేయం....పి.వి.జి............. 20,21
13. కొత్తగా రెక్కలొచ్చెనా?...కథ...పూడిపెద్ది శేషుశర్మ..... 22–25
14. మెలపులు...శ్రీ పింగళి...వేమూరి వేంకటరామనాధము.. 26,27
15. అర్థం–అపార్థం....కథ..బేతనపల్లి బోస్ .............. 29–31
16. సమస్యాపూరణం...నాగఫణిశర్మ ........................ 31
17. Matrimonials.. July 1995 ......................... 31
18. అతడూ–అన్నం ముద్ద..బహుమతికథ..వి.వి.సత్యనారాయణ 32,33
19. పాటలో ఏముంది..వ్యాసం...సి. నారాయణరెడ్డి......... 34,35
20. ఖనిజాలు–ఖనిజలవణాలు..వ్యాసం....వేమూరి............ 36,37
21. Application Form.................................. 6
22. Answers to 20 Questions........................... 38
23. పువ్వు...గేయం...గవరసాన సత్యనారాయణ.............. 38


దీపావళి - అక్టోబరు 28,1995
10AM - 6PM.
కూచిపూడి నృత్య పోటీలు, నాటిక కదంబ కార్యక్రమము

నాదబ్రహ్మ శాల
నేదునూరి కృష్ణమూర్తి కచ్చేరి: అక్టోబరు 8,1995


EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


++++++++++++++++++++++++++++++++++++++++++++++


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


==============================================


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

From the President: August 1995

Dear Members/Guests:

The summer vacations are coming to an end and many of you are busy with back-to-school activities and planning for the new school year.

Preparations for the Deepavali program are being finalized and flyers will be mailed in the third week of September, 1995. For the very first time, we will be conducting dance competitions int he Kuchipudi style of dance. Entry forms and details are being sent to dance schools within the next two weeks. The Deepavali program will be combined with this dance competition starting at 10 AM and ending at around 6 PM. Complete details will be published in Telugu Jyothi soon.

We are seeking donations to defray the costs of this program and hopeful of meeting printing and mailing costs of the flyer by soliciting advertisements. Other major expenses include hall rental, security and food costs. I urge all our members to come forward with cash contributions to help us offset these costs. If only five to eight of our members contribute $300.00 each we will be able to meet our expenses. All contributions are tax deductible and you would be helping to promote our cultural heritage.

The trustees have decided to find volunteers for preparing food to be served at the Deepavali function. If you would like to volunteer, please call Nirmal Kocherlakota or any of the trustees.

We have recently acquired two software packages for typing Telugu script, whihc according to our Editor, Kidambi Raghunath, will be easier to operate on many home computers. We need volunteers to prepare the manuscripts for Telugu Jyothi; many of you have computers at home, and if you can spend some time in typing two or three articles each month, it would be a great help in preparing the magazine. If you would like to help us, please call Murty Bhavaraju or Kidambi Raghunath.

Satyam Srikonda, President - TFAS


BURGDORFF
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832


## DARLING

As I laze on the evergreen landscape,
lined with cherry all along,
O darling!
My thoughts capture you all day long.
In every eye I see your beauty's eye
In every sound I hear the murmur of your lips,
saying 'I LOVE YOU', perhaps.

The cherry's no match for your rosy cheeks
Nor for those tender lips.
Not the cherry, not the tender green
Only you can make my life evergreen.
And as I dream lying on this green,
my heart beseeches yours.
Come to its door like Radha advancing towards Krishna,
wearing those beautiful smiles.
The birds sing here.
Alas! the son doesn't vibrate.
Let your mellifluous tone ring in my ears,
to raise waves of love inchoately, and
echo in the valley around.

The setting sun brings in an aura of silence.
I imagine your footsteps tread softly.
My heart beats faster.
And in the unknown vacancy, I stretch my hands
only to embrace the thin air.

In the solitude I murmur to myself,
'O daring! my love for you is ever flowing
with tender kisses,
never to kiss you goodbye'.

- **Bulusu Lakshman**

## శ్రీ సాయినాథస్తవమ్
## (అనుష్టుప్ శ్లోకములు)

శ్లో॥ సర్వమ్మైతెక రూపాయ ఖండయోగ ధరాయ చ
భక్తాభీష్టప్రదాతాయ సాయినాథాయ మంగళమ్॥

శ్లో॥ సర్వదేవ స్వరూపాయ సర్వరోగ హరాయ చ
షిర్డీ స్థల నివాసాయ సాయిశాయి నమోస్తుతే॥

శ్లో॥ విశ్వాకృత స్వరూపాయ సర్వపాప హరాయచ
విశ్వప్రేమ ప్రదాతాయ సాయీశం ప్రణమామ్యహం॥

శ్లో॥ జగత్కాంతి ప్రదాతాయ జగదోద్ధారహేతవే
మనోనైర్మల్యదేహాయ సాయినాథ నమోస్తుతే॥

శ్లో॥ నమో క్రాంతిస్వరూపాయ నమో చైతన్యహేతవే
నమో విశ్వాయ శాంతాయ సాయిరామా నమోస్తుతే॥

శ్లో॥ నమో విష్ణుస్వరూపాయ శివరూపాయ సింధవే
విద్వజ్జనాత్మనే దేవా! విశ్వేశాయ నమోస్తుతే॥

శ్లో॥ నమో దేవ్యేచ బౌద్ధాయ నమో కువలయాత్మనే
నమో లక్ష్మీస్వరూపాయ సర్వేశాయ నమోస్తుతే॥

శ్లో॥ నమో సత్యస్వరూపాయ నమో ధర్మవ్రతాయ చ
నమో మోక్షప్రదాతాయ సాయిదేవ నమామ్యహమ్॥

— శేషం సుప్రసన్నాచార్య
*Husnabad, AP*

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ______________ Fax: ______________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

## BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

## మామాట –2వ పేజీ తరువాయి

జూలైనెల ఆఖరివారంలో నేను వ్యాపారరీత్యా మద్రాసు, బెంగుళూరు, హైదరాబాదు, భోపాల్, న్యూఢిల్లీలలో ఒక వారంరోజులపాటు సంచరించాను. నేను వెళ్లినరోజుననే మద్రాసులో ప్రపంచ తెలుగు సమాఖ్యవారి కార్యవర్గం సమావేశమౌతుంటే శ్రీ చిత్తరంజన్‌గారి ఆహ్వానంపై హాజరయ్యాను. వారు డిసెంబరు 1996లో విశాఖపట్టణంలో రెండవ ప్రపంచ సమావేశం జరుగుతుందని నిర్ణయించారు. అదేగాక తెలుగుజగతి అనే త్రైమాసిక పత్రికను మల్లిక్‌గారి సంపాదకత్వంలో నెలకొల్పారు. ఇక్కడి విశేషాలను పంపుతే తప్పక ప్రచురిస్తామన్నారు. వారందరకూ అంగబలము, అర్థబలము, సాహితీబలము సమృద్ధిగా దొరుకుతుందికాబట్టి వారి ధ్యేయాలను త్వరగా సాధించగలరు.

ఈ మధ్య బొంబాయిలో నిర్మాణస్థలాల ధరలు మిన్నుముట్టుతున్నందువల్ల అందరూ బెంగుళూరువైపు గాలి మళ్లించారు. అక్కడకూడా ధరలు విపరీతంగా పెరిగినందున, మదరాసు, హైదరాబాదులపై దాడి చేస్తున్నారు. ముందుగానే హైదరాబాదు రస్తాలలో దారిచూసుకవెళ్ళడం అసంభవమౌతున్న సమయంలో ఈ క్రొత్త విజృంభణకు హైదరాబాదు తట్టుకోగలదా అనిపించింది. విశాఖపట్టణంకూడా అభివృద్ధిచెందుతున్నది. హైదరాబాదు ఫార్మసీ సిటీగా తయారయింది. అయితే భారీపరిశ్రమలు మాత్రం రావడంలేదు. పెట్టుబడుదారులందరూ, తమదైన కొద్దిమొత్తం పెట్టుబడిపెట్టి, మంచి రిపోర్టు వ్రాయించి, ఎన్‌ఆర్‌ఐల పెట్టుబడులను రాబట్టి, బ్యాంకులు, ఇతరసంస్థల వద్ద అప్పుతెచ్చి, సరుకుల తయారీ కాకముందే స్టాక్‌మార్కెట్‌కు వెళ్లి ఎలాగో ఒకలాగు స్టాకును పెరిగించడానికి విశ్వప్రయత్నం చేసి అదృష్టం బాగుండి అది ఎక్కువయితే వెంటనే స్టాకులనమ్మి డబ్బు చేసుకుంటున్నారేగాని, ఉత్పత్తిని పెంచి, లాభాలను సంపాదించి ఆ లాభాలను పెట్టుబడుదారులకిద్దామన్న ఉద్దేశ్యం ఎక్కడా కనిపించడంలేదు. ఒకవేళ ఆ స్టాకులు పెరుగకపోతే మన పెట్టుబడులు గోవిందా గోవిందా. తాము, తమ సంబంధీకులు పెట్టినడబ్బును ఏదోవిధంగా జాగ్రత్తచేస్తారేగాని, మిగతావారి డబ్బు హుళుక్కే. ఎవరిని నమ్మాలో, ఏ రిపోర్టులను నమ్మాలో తెలియడంలేదు. కనీవినీ ఎరుగని జీతాలు (మంచి ప్రొడక్షన్ మేనేజరు కావాలంటే నెలకు కనీసం 50,000 రూపాయలజీతం, కారు, ఇల్లు, డ్రైవరు, వెకేషన్ ప్లానులు యిస్తేగానీ రారంట!) కొందరికే వస్తున్నాయి. ఏ రెస్టారెంటు చూసినా ఎప్పుడూ నిండుగానే ఉంటున్నది. మరి అందరికీ డబ్బు ఎక్కడినుండి వస్తోందో?

హైదరాబాదులో శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతిగారిని కలుసుకోవడం తటస్థించింది. ఆవిడ కవయిత్రి, వక్త, గాయకురాలేగాక చిత్రలేఖనంలో కూడా ప్రవేశముందన్నారు. మన తెలుగుజ్యోతిని చూసి అందులో ప్రచురణ నిమిత్తం తమ రచనలను, ముఖచిత్రాలను పంపిస్తామన్నారు. శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి ఇంటర్నేషనల్ ఫౌండేషన్, కళలను వృద్ధిచెందించడానికి, కళాకారులను సన్మానించడానికి ఏర్పడింది. మొదటి సమావేశం సెప్టెంబరులో జరుగుతుందని అనుకొంటున్నారు.

ఇంకో బాధచెందించే విషయమేమిటంటే, చిన్నపిల్లలకు 'చేతిలో వెన్నముద్ద'లాంటి పద్యాలు, తెలుగును నేర్పించేవాళ్ళు ఎవరూ కనపడటంలేదు. మూడేళ్ళనుండి కాన్వెంటు స్కూల్సే. బోలెడంత హోమ్‌వర్కు. అయితే ఆ హోమ్‌వర్కులో తెలుగెక్కడా కనిపించలేదు. ఇలా తెలుగు వృద్ధిచేయండి అని వ్రాస్తూంటే నన్నో ఛాందసుడిగా జమకట్టేవాళ్ళు చాలామందే ఉన్నారు. అయినా మంచివాటిని, చెడుచేయనివాటిని విడిచిపెట్టవద్దనడంకూడా తప్పయితే మరి ప్రపంచం ఎలా తిరుగుతోందో, ఏ ప్రక్కకు ఒరుగుతోందో, ఏ ముక్కలుగా విరుగుతోందో??????.........మరి మీరేమంటారు.

ఇట్లు....తమనేస్తం

......కి.ర.



Dr. Aruna, daughter of Prof. Peddapullaiah and Sussela Sannuti, our TFAS life members and regular, active participants in all functions, is married to Prof. Mohan Tatikonda, son of Profs. Jagannatha Rao and Uma Vijayalakshmi of Oshkosh, WI, on October 23, 1994 at the Governor Morris Hotel, Morristown, NJ.

Aruna is currently doing fellowship in pulminory medicine at Univ. of NC and Mohan is teaching at Kenan Flagler Business School at the UNC in Chapel Hill, NC. TFAS congratulates the couple and wishes them a happy and prosperous future.



Ms. Lakshmi, daughter of Drs. K.V. Rao and Jyothi Rao, our TFAS life members, founding members, donors and most regular and active pareticipants of TFAS, is married to Pradeep Massand, son of Mr. Kishinchand and Padmini Massand of Long Island, NY on June 18, 1995 in Syosset, NY.

Lakshmi is a business graduate from New York University and is currently TFAS youth trustee. She has participated regularly in dance and music programs of TFAS and always a willing volunteer at our functions. Pradeep is the Director of Information Systems, ABC Carpet & Home in NYC. They currently reside in Glen Oaks, NY and friends can call them at (718) 470-64 44. TFAS wishes all the best for this couple

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________________

ADDRESS: ________________________
No. Street

________________________
City State/Zip Code

PHONE: ________________________
Home Office

OCCUPATION: ________________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:________________________
Address:________________________

City/State/Zip Code____________________

# అమెరికా వనిత – వంటా వార్పూ (5)

పరిణం లక్ష్మి ఎస్. రావు, West Nyack, NY

## తెలుగు Snacks

అప్పుడే ఎండాకాలం వచ్చేస్తోంది. దాంతో పాటు మధ్యాహ్నం స్నాక్స్ కావాలని మన పిల్లలు, పెద్దలు కూడా గొడవ చేస్తారు. మన చిరుతిండ్లు రెండు ఇక్కడ వ్రాస్తాను.

### 1. చిట్టి బూరెలు (పుల్ల బూరెలు)

3 cups పుల్ల పెరుగు (పెరుగు తోడు పెట్టి రెఫ్రిజిరేటరులో పెట్టకుండా ఒక రోజు బయట వుంచితే పులుస్తుంది. Winterలో అవుతే 2 , 3 రోజులు బయట వుంచితే బాగా పులుస్తుంది. పుల్ల పెరుగుతో బాగా గుల్లగా వస్తాయి).

1 cup మైదాపిండి(All purpose flour)

1 cup బియ్యం పిండి (rice flour)

1 cup సగ్గుబియ్యం, పైన చెప్పిన పుల్ల పెరుగులో కొంత తీసుకుని ఒక bowlలో నాన బెట్టాలి.

2 గం. తరువాత బియ్యం పిండి, మైదా పిండి, ఉప్పు, కారం, జీలకర్ర, చిటికెడు ఇంగువ, కొత్తిమీరి, పచ్చి మిరపకాయలు సన్నగా తరిగినవి, ఉల్లిపాయ నచ్చినవాళ్ళు, అది కూడా సన్నగా తరిగి, అన్నీ మిగిలిన పుల్ల పెరుగులో కలిపి, పకోడీల పిండి మాదిరి చిన్న చిన్న పునుకుల్లా , నూనెలో వేయించి , దోరగా లేక వేడి వేడిగా తింటే చాలా రుచిగా వుంటాయి.

టొమేటో చట్నీ దీన్కి సైడ్ డిష్. టీ, కాఫీ, బియర్ డ్రింక్ లు ఫాలో చేసి చూడండి, మీ వారు మెచ్చుకుంటారు!

* * * * * * * * * * *

### 2. శనగ గారెలు

1 cup Yellow split peas or శనగ పప్పు

నాకు split peas తో చేసినవి నచ్చుతాయి. గుల్లగాను, రుచిగాను వుంటాయి.

పప్పు 4,5 గంటలు నానపోసి, అది 6 పచ్చి మిరపకాయలు, తగినంత ఉప్పు వేసి, blend చేసి అందులో కొత్తి మీరి, అల్లం, 2,3 పచ్చి మిరపకాయలు సన్నగా తరిగి కలిపి, నూనెలో వేయించుకో వచ్చు. అర చేతి మీద batter గుండ్రంగా flatగా తట్టి నూనెలో వేయించాలి. ఉల్లిపాయలు నచ్చిన వాళ్ళు సన్నగా తరిగి అవి కూడా కలిపి వేయించుకో వచ్చు. క్రింద వ్రాసిన టొమేటొ పచ్చడితో రుచికరంగా వుంటాయి వేడి వేడిగా తింటే!

* * * * * * * * * * *

### 3. టొమేటో చట్నీ (ఆధరువు)

4,5, టొమేటోలు ముక్కలుగా తరిగి (పెద్ద సైజులో) కొంచెం నూనెలో వేయించాలి. అది వేగే సరికి కొంచెం ముద్దగా కచ్చి-పచ్చి ముక్కలుగా వుంటుంది. అవాలు 2 t.spoons, మెంతులు 1 t.spoon, 1 pinch ఇంగువ నూనెలో వేయించి, అదీ ఈ వేగిన టొమేటో, కొంచెం చింతపండు, ఉప్పు, పసుపు తగినంత వేసి blend చెయ్యాలి. కొంచెం brown sugar or బెల్లం, రుచికి తగినట్లుగా వేసుకోవాలి. కొత్తి మీరి వేస్తే మంచి వాసనతో ఘుమఘుమలాడుతూ వుంటుంది.

* * * * * * * * * * *

పైన వ్రాసిన చిట్టి బూరులు, శెనగ గారెలు – టొమేటో తెట్నీ ఆధరువుగా మధ్యాహ్నం snackగా ఇస్తే, ఒక్క తెలుగువాళ్ళే కాదు, అందరూ ఎంజాయ్ చేసి, appreciate చేస్తారు. Try them, you may like them.

# కథల పోటీ ఫలితాలు

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ), ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక, రాజాలక్ష్మి ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యాన జరిగిన కథల పోటీలో బహుమతికి ఎంపికైన కథలు.

ప్రథమ బహుమతి క్రింద రూ. 5000ల బహుమతికి ఎంపికైన కథ

*1. 'నా కొరకు చెమ్మగిల్లు' – కృష్ణజ*

రెండవ బహుమతి క్రింద రూ. 3000లను అందుకున్న కథ

*2. విలువల విందు – బి.లీలామణి*

మూడవదిగా రూ. 1,500ల బహుమతిని గెల్చుకున్న కథ

*3. అతడూ-అన్నంముద్దా – అడబాల వి.వి.సత్యనారాయణ*

ఈ మూడు బహుమతుల తర్వాత, ఒక్కో కథ రూ. 1000ల చొప్పున బహుమతులందుకున్న 12 కథలు.

1. అస్తమించని సూర్యుడు – వేదుల శకుంతల
2. దారి – ఎం.వి.లత
3. జీవనగీతం – రెంటాల వాగేశ్వరరావు
4. అభ్యంతరం లేదు – పి.విజయలక్ష్మి
5. విలోమం – చిలుకూరి దేవపుత్ర
6. హాట్ న్యూస్ – రంగనాథ రామచంద్రరావు
7. పురుగు – టి.వి.పద్మావతి
8. మార్కెట్‌లో మనిషి – వల్లేటి బాలాజీ
9. తద్దినం – ఎం.నిర్మల
10. తట్ట బతుకులు – వట్టి శివపార్వతి
11. అడవిలో వెన్నెల – పొన్నాడ సత్యప్రకాశరావు
12. స్పందన – పూజిత

పై బహుమతులు పొందిన కథలతో పాటు, మరికొన్ని సాధారణ ప్రచురణకు స్వీకరించాము. వాటి జాబితానూ, బహుమతి పొందిన కార్టూనిస్టుల జాబితానూ వచ్చే సంచికలో ప్రకటిస్తాము. బహుమతుల నిర్ణయంపైన కానీ, ప్రచురణ కాని కథలను తిప్పి పంపమని కోరే విషయమై కానీ ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ అవకాశం లేదని మనవి చేస్తున్నాం. పోటీలో పాల్గొన్న రచయితలకూ, రచయిత్రులకూ, కార్టూనిస్టులకూ అభినందనలతో పాటు, మా ప్రియ పాఠకులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాం.

-ఎడిటర్

'తెలుగు కళాసమితి' (న్యూజెర్సీ)వారి కథల పోటీలో ప్రథమ స్థాయిలో 5,000 రూపాయిల బహుమతి|నందుకున్న కథ|

# నా కొరకు చెమ్మగిల్లు...

నేను చూస్తున్నాను

నిర్నిమేషంగా చూస్తున్నాను.

నా పెద్దకొడుకు మహేశ్ టైగర్‌ను ప్రేమగా దువ్వుతూ ఏదో ఆలోచిస్తున్నాడు.

మహేశ్ కళ్ళు చెమ్మగిల్లాయా? అవును.

టైగర్ మా ఇంట్లోనే జన్మించిన మా పెంపుడు కుక్క.



'కృష్ణజ'

కుక్క అనేది జాతి కనుక అనక తప్పదుగానీ మనిషి కన్నా ఇంగితం, విశ్వాసం కలది టైగర్. ఎంత వేగం! ఎంత చురుకు! ఎంత సౌందర్యం! అవన్నీ ఇప్పుడు ఏమైపోయాయి? నాలాగే టైగర్‌ను కూడా వృద్ధాప్యం కబళించింది.

శ్వాస తీసుకోవడం కూడా కష్టమైపోయి మూడు రోజులుగా మరణయాతన అనుభవిస్తూ, మూగగా భరిస్తూ కన్నీరు విడుస్తోంది టైగర్.

మహేశ్ ఏదో ఆలోచిస్తూ టైగర్‌ను ఆప్యాయంగా దువ్వుతున్నాడు. మహేశ్ ఆలోచన దేన్ని గురించి?

టైగర్ రొప్పుతోంది...ఆ దృశ్యం హృదయవిదారకంగా వుంది. మహేశ్ కళ్ళల్లో నీళ్ళు...

"బాబూ! మహేశ్... బాధపడకు" అని ఓ ఓదార్పుమాట పలికేందుకు కూడా అశక్తుణ్ణి.

జరా భారం నా జవసత్త్వాలను పీల్చి పిప్పి చేసి నన్ను శల్యావశిష్టుడిని చేస్తే, పక్షవాతం అనే వ్యాధి నా శరీరావయవాల కదలికతోపాటు నా మాటను కూడా కబళించింది.

మంచం మీద నుండి కదలలేని, ఓ మాట మాట్లాడలేని, ఓ పలుకు వినలేని వృద్ధ రోగిని. ఆ పైవాడి పిలుపు కోసం ఎదురు చూస్తూ క్షణక్షణం దుర్భరమైన ఈ జీవితాన్ని అసహ్యించుకుంటూ మరణాన్ని ఆహ్వానిస్తూ క్షణమొక యుగంగా జీవిస్తున్నాను.

ఒక్కోసారి...ఒక్కోసారి ఏమిటి...ప్రతి క్షణం ఆత్మహత్య చేసుకుని ఈ జీవితాన్ని ముగిద్దామనే ఆవేశం కలుగుతుంది. అందుకూ నేను అశక్తుణ్ణే అని స్ఫురించి కళ్ళు

చెమ్మగిల్లుతాయి. హృదయం దుఃఖభారంతో రోదిస్తున్నా కళ్ళు ఒక్క కన్నీటి చుక్కను చిందించేందుకు కూడా అశక్తాలు.

ప్రాణులకు వృద్ధాప్యం ఒక భయంకర శాపం కదా! ఒక్క మాటలో చెప్పాలంటే ఆ మూగజీవి టైగర్ పరిస్థితికీ నాకూ ఏమీ తేడా లేదు.

కానీ, నాకంటే కూడా టైగర్ అదృష్టవంతురాలు. టైగర్‌కు మహేశ్ ప్రేమ, ఆప్యాయతలు మిగిలాయి. చివరి క్షణాల్లో టైగర్ మహేశ్ నుండి ఓ కన్నీటి చుక్కను పొందగలుగుతోంది.

మరి...నేను...? నాకేం మిగిలింది? నాకు ఇద్దరు కొడుకులు. మహేశ్ తరువాత గర్భవతి అయిన నా భార్యకు 'స్కానింగ్' చేయించాను. గర్భంలోనిది 'ఆడ శిశువు' అని రిపోర్ట్ రావడంతో అబార్షన్‌కు ఏర్పాటు చేయించాను.

“ఓర్పు, దయ, కరుణ, ప్రేమ, మమకారాలు ఆడపిల్లలకే ఎక్కువ వుంటాయండీ, రేపు మన ముసలితనంలో పిడికెడు సానుభూతి, ఓ కన్నీటి చుక్క లభించేది మనకు ఆడపిల్ల వద్దనుండేనండీ” అంటూ నచ్చచెప్పబోయిన నా భార్యను సెంటిమెంటల్‌ఫూల్‌గా మనస్సులో ఈసడించుకుని, మమకారాలూ లేవు మరమరాలూ లేవు...అంటూ 'బి ప్రాక్టికల్' అనే సలహాలాంటి ఆజ్ఞను జారీచేసి ఆమె నోరు మూయించాను.

ఆ తరువాత సురేష్ పుట్టాడు. లక్షల లక్షల కట్నంతో పిల్లను అత్తవారింటికి సాగనంపే బాధ్యత నుంచి తెలివిగా తప్పించుకున్నందుకు నన్ను నేనే అభినందించుకున్నాను.

మా దగ్గరే పెరిగితే తల్లి తన ప్రేమతో పిల్లల్ని పాడుచేస్తుందేమో...అనే భయంతో పిల్లల్ని ఖరీదయిన హాస్టల్లో వుంచి గొప్ప చదువులు చదివించాను. మహేశ్ ఇప్పుడు దేశంలోకల్లా పెద్ద కార్డియాలజిస్ట్. చిన్నవాడు విదేశాల్లో గొప్ప బిజినెస్ మాగ్నట్.

గొప్ప ప్రాక్టికల్ నాలెడ్జితో నా పిల్లల్ని అలా తీర్చి దిద్దుకున్నందుకు మరోసారి నన్ను నేను అభినందించుకున్నాను.

నా భార్యకు జబ్బు చేసింది.

రోజులో కనీసం ఓ పది నిముషాలయినా తన దగ్గర కూర్చోమని ప్రాధేయపడేది. “సెంటిమెంటల్ ఫూల్! మందులు పనిచెయ్యాలి గానీ, నేను దగ్గర కూర్చుంటే రోగం తగ్గిపోతుందా?”

నాకు ఎన్ని పనులు? నేను అటెండ్ కావలసిన సెమినార్స్ ఎన్ని? సబ్‌మిట్ చేయవలసిన పేపర్లు ఎన్ని, ఈవిడ దగ్గర కూర్చుంటే నాకెలా కుదురుతుంది?

నా భార్య చనిపోయింది.

ఆ సమయంలో కూడా నేను ఆమె దగ్గర లేను.

“మెర్సీ కిల్”కు సంబంధించిన సెమినార్‌లో పాల్గొనేందుకు వెళ్ళాను.

“తనకు తనుగానీ సమాజానికిగానీ, ఉపయోగపడకపోగా, నయంకాని వ్యాధులతో నరకాన్ని అనుభవించే దీర్ఘరోగులను మానవతా దృష్టితో చనిపోయేందుకు సహాయపడేందుకు ప్రభుత్వాలు చట్టాలుచేయాలి. మెర్సీ కిల్ హత్య కాదు.



వృద్ధాప్యం అనేది సూర్యాస్తమయ సమయం లాంటిదే. పసిడివేకువ పెండ్లిండ్ల హుషారులో పడినవారు నన్ను పట్టించుకోరు, నా కొరకు చెమ్మగిలు నయనమ్ము లేదు.... అనుకుంటోంది దీనంగా. కానీ, ఆదినం పట్టరాని పట్టపగలై వెలిగినప్పుడు, ఆవ్యక్తి, అజ్ఞాన అహంకారాల జోడు గుర్రాలపై స్వారీ చేసినప్పుడు.. ఏ ప్రాణిపై కరుణ చూపినట్టు? ఎవరికోసం కన్ను చెమ్మగిలినట్టు? ఇప్పుడు తనకోసం చెమ్మగిలే కన్నుకావాలంటే కనిపిస్తుందా? తానెంతో తనయుడూ అంతే కాదా!

పాపం కాదు. నేరం కాదు. పైగా దీర్ఘరోగులకు, వయోభార పీడితులకు మనం ఇచ్చే ఒక వరం” ఈ విధంగా సాగిన నా ఉపన్యాసానికి సభికులు జేజేలు పలికారు. కానీ ఆనాటి నా భావాలు ఈనాడు లేవెందుకని?

“హలో...డాడ్...హౌవార్యూ?” అనేసి రోజుకోసారి మొక్కుబడిగా పలకరించి కనీసం నా కంటి చూపును కూడా పట్టించుకోని మహేశ్‌ను చూస్తుంటే నా గుండె లోతుల్లో దుఃఖం పొర్లుతుందెందుకని?

నా కోడలు కనీసం పలకరించే తీరికైనా లేనంత బిజీ... మనుమలు...పసివాళ్ళు... నా గది ఛాయలకే రారు. రానీయరు...(నా కొడుకులు నాలాగే ప్రాక్టికల్. అందుకే నాకు మనుమలే తప్ప మనుమరాళ్ళు లేరు) నన్ను కనిపెట్టుకుని వుండి నా అవసరాలు తీర్చేందుకు ఓ ఆయాను ఏర్పాటుచేశారు.

ఈ వృద్ధ రోగికి సేవలు చేయవలసి వచ్చిన దౌర్భాగ్యానికి ఆ ఆయా ముఖం ఎప్పుడూ ధుమ ధుమ లాడుతూనే వుంటుంది. నాకే ఓ కూతురు వుండి వుంటే...?

కనీసం సంవత్సరానికోసారి నన్ను చూచేందుకు వచ్చినా, “నాన్నా! ఇప్పుడెలా వుంది?” అంటూ నా పక్కన కూర్చునేది కాదూ? ఎలా అయిపోయావు నాన్నా? అంటూ నా శరీరమంతా తన చేతులతో తడిమి నా చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని కన్నీళ్ళు పెట్టుకునేది కాదూ? తనవారు తనకొరకు విడిచే ఆ కన్నీటి చుక్కలో అంత ఆత్మశాంతి వుంటుందనే విషయం నాకిప్పుడే అనుభవంలోకి వస్తోంది.

“నాన్నా! ఇదిగో నీ మనుమలు. ఇది నీ మనుమరాలు. అమ్మపేరే పెట్టుకున్నాం” అంటూ పిల్లల్ని చూపించేది కాదూ...? వారు తమ చిట్టి చిట్టి చేతుల్తో నా కన్నీరు తుడిచేవారు కాదూ?

“నా కొరకు చెమ్మగిలు నయనమ్ము లేదు” ఎప్పుడో ఎక్కడో విన్న ఏదో పద్య చరణమొకటి ప్రతి క్షణం నా హృదయంలో మ్రోగుతూంది. నా కొడుకు చెమ్మగిలే నయనం కొరకు తపిస్తున్నాను. అలమటిస్తున్నాను. ఆక్రోశిస్తున్నాను. దేవిరిస్తున్నాను. టైగర్ పొందగలిగిన ఆ కన్నీటి చుక్క నేనెందుకు పొందలేక పోతున్నాను? నేను చేసిన పాపం ఏమిటి?

మహేశ్ ఎంతోసేపటికి ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా తటాలున లేచి నా గదిలో మెడిసిన్స్ అవీ అమర్చిన ఓ పెద్ద టేబిల్ వద్దకు వెళ్ళాడు.

నేను ఆశ్చర్యంగా చూస్తున్నాను.

మహేశ్ ఓ మందు సిరంజ్‌లోకి ఎక్కించడం చూశాను. ఈసారి ఆశ్చర్యంతోపాటు భయంతో నా కళ్ళు పెద్దవయ్యాయి. కారణం ఆ మెడిసిన్ ఏమిటో నాకు తెలుసు. క్షణాల్లో అతి సులువుగా ప్రాణంతీయగల అతిశక్తిమంతమైన 'పాయిజన్'.

మహేశ్ అడుగులు వేసి ముందుకు వస్తోంటే ఆ అడుగులు నా గుండెల మీదే పడుతున్నట్టు ఫీలింగ్. మహేశ్ గది బయటికి వెళ్ళిపోగానే పెద్ద బరువు దించుకున్న రిలీఫ్.

మహేశ్ టైగర్‌కు ఇంజక్షన్ చేసి వెనుదిరిగాడు. వాడి చూపులతో నా చూపులు కలుసుకున్నాయి. మహేశ్ తరువాతి టార్గెట్...ఎవరు...ఎవరు? ప్రాణ భయంతో నా రక్తం చల్లబడిపోయింది.

# CALL INDIA 0.59¢/MINUTE

# ANY TIME, ANY DAY !

IT'S NOW POSSIBLE WITH OUR ~~**PCI's EVERSAVER**~~™ *PREPAID CALLING CARD. A $100.00 VALUE CARD CAN BE OBTAINED BY SENDING A CHECK IN THE NAME OF PACIFIC CONTRACTS FOR $101.00 TO THE ABOVE ADDRESS. USE AND THROW TYPE CARD. SERVING THE COMMUNITY WITH LOW LONG DISTANCE RATES FOR MORE THAN A YEAR AND WE ARE THE FIRST COMPANY INTRODUCED NTC'S* **SURESAVER™** *THE BEST INTERNATIONAL CALLING CARD.*

**YOU ALWAYS GET RELIABLE PRODUCT FROM *" PACIFIC CONTRACTS, INC"* THE RELIABLE COMPANY**

## WANTED! COMPUTER PROGRAMMERS

PACIFIC CONTRACTS, INC has been providing Data Processing Consulting services to a diverse client base. Our target is to a diversified group of American Companies and the U.S. Government. Currently we are offering exiting opportunities to developers, System Testers, Project Leaders, System Administrators, Technical Supports and DBA's.

Please fax us your resume for immediate consideration. Sponsorship for H-1 and permanent residency available for qualified programmers.

PCI

## DIAMOND,RUBY,EMARALD & 22 K GOLD INDIAN JEWELRY

PACIFIC CONTRACTS, INC has been pioneering in Importing the highest quality Indian diamond jewelry from India since 1988 and serving the Indian community through out the United States. The next time you plan to buy Indian 22K gold jewelry , please check with us for our next Jewelry show dates in your city.

Acting Agents for :

**G.R.THANGA MALIGAI JEWELERS - MADRAS - INDIA**

**VUMMIDI BANGARU CHETTY TRUST - JEWELERS-MADRAS - INDIA**

## BUSINESS OPPORTUNITIES AT & WITH PACIFIC CONTRACTS

If you have an interest in doing business with in United States / with India & United States or with in India, please check with us regularly to participate in available Business Opportunities(No Network Marketings). PACIFIC CONTRACTS was established in 1988 and has several markets on hand and is always expanding in to different markets in the United States and India.

For additional information on our company or any of our products, please feel free to call me from 10.00 a.m to 9.00 p.m any day. I thank you for your time and looking forward to discuss more in detail in the near future.

With Regards,
Srinivas Polavarapu

**PACIFIC CONTRACTS, INC.**™

INTERNATIONAL TRADE • COMMUNICATIONS • COMPUTER CONSULTANTS

434 RIDGEDALE AVE. #11-108 • EAST HANOVER, NJ 07936, U.S.A.
TEL (201) 882-9083 FAX (201) 882-4286

# హైదరాబాదు లేఖ – ఆగష్టు 1995

అఖిలభారత స్థాయిలో రాజకీయరంగంలో పరిణామాలు జరగడం ప్రారంభమైంది. నేషనల్ఫ్రంట్ నుండి డి.యం.కె. వైదొలగింది. బి.జె.పి. దినదినానికి బలపడటం, కాంగ్రెస్ బలహీనపడటం స్పష్టంగా కన్పిస్తున్నది. రాష్ట్రకాంగ్రెసు నేతగా కె. రోశయ్యగారు ఎన్నికైనారు. న్యూఢిల్లీలో యువజన కాంగ్రెసునేత సుశీలశర్మ తనభార్య నైనాను చంపి పొయ్యిలో పారేయడం దేశం మొత్తాన్ని కదిలించిన సంఘటన అయింది. కాశ్మీరులో ఉగ్రవాదులు పర్యాటకులను అపహరించుకొని పోతున్నారు. 'బొంబాయి' చిత్రదర్శకుడు మణిరత్నంపై హత్యాప్రయత్నం జరిగింది.

వంశీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్వారు, రేలంగి ఆర్ట్ఎకాడమీ, తెలుగు కళాసమితి న్యూజెర్సీవారి సంయుక్త ఆధ్వర్యంలో సెట్విన్ ఛైర్మన్ ఇ.లక్ష్మీనారాయణగారికి సత్కారం జరిపారు. ప్రముఖులు ఎందరో పాల్గొన్న ఈసభలో తెలుగుజ్యోతి సంపాదకులు కి.ర. పాల్గొనటం విశేషం! కుమారి పద్మ(తెలుగు విశ్వవిద్యాలయం) కర్నాటక గాత్ర సంగీతకచ్చేరీతో అలరించింది.

లక్ష్మీపార్వతి–హరికృష్ణల మధ్య కుటుంబ కలహం తారస్థాయికి చేరి పత్రికలకు ఎక్కింది. శ్రీమతి లక్ష్మీపార్వతి, ఈనాడు పత్రికల మధ్య ప్రఛ్ఛన్నయుద్ధం సాగుతున్నది. వంశీ రామరాజుగారు ఆమె కాసెట్పాటలపై గోష్ఠి నిర్వహించారు. ఈనాడు పత్రిక మాత్రం ఆమెను విమర్శిస్తూ వార్తలు ప్రచురించింది.

మహానటి వాణిశ్రీ చలనచిత్ర పరిశ్రమలో 25 సంవత్సరాలు 'నెంబర్ వన్' గా ఉండి 300 చిత్రాలు నటించిన సందర్భంగా రజతోత్సవ వేడుకలకు సన్నాహాలు జరుగుతున్నాయి. బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాలు ఆమె త్వరలో పర్యటించవచ్చును. 1994వ సంవత్సరంలోని ఉత్తమ కళాకారులకు తెలుగు విశ్వవిద్యాలయం బహుమతిప్రదానోత్సవం నిర్వహించింది.

అమెరికాలో అతి పిన్నవయస్సు 'డాక్టర్ అంబటి'ని బిల్ క్లింటన్ అభినందించిన వార్త ఇక్కడి పత్రికలలో చాలా ప్రముఖంగా వచ్చింది.

ప్రముఖ విద్యావేత్త ఉస్మానియా మాజీ వైస్ ఛాన్సలర్ జి. రామిరెడ్డిగారు కన్నుమూశారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ సహాయ రిజిస్ట్రార్ వై. ఆంజనేయులు కాన్సర్తో కాలధర్మం చెందారు. సుప్రసిద్ధ ఆర్.ఎస్.ఎస్ నాయకులు సోంపల్లి సోమయ్యగారు అస్తమించారు.

పోతుకూచి సాంబశివరావుగారు విశ్వసాహితి పక్షాన 'తెలుగునవల' (1994), నాటకం– కథానికవంటి ప్రక్రియలపై సాహితీసమాలోచనం సదస్సులు విజయవంతంగా నిర్వహించారు. త్వరలో అవి గ్రంథరూపంలో రాబోతున్నాయి. దిలీప్కుమార్కు ఈ సంవత్సరం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. తెలుగు చిత్రానికి దేనికీ అఖిల భారతీయస్థాయిలో ఒక్క అవార్డుకూడా ఈ సంవత్సరం రాకపోవడం శోచనీయం.

జూన్నెల తెలుగుజ్యోతి అందింది. అందులో రాధికాశాస్త్రి గారి లేఖ చూచాను. ఆటా సభల గురించి స్థానిక పత్రికలలో వచ్చిన వార్తను మాత్రమే నేను మే సంచికలో రిపోర్టు చేశాను. అలాగే తానా సభలగురించి కూడా స్థానికుల వ్యాఖ్యానాలు ఆసంచికలో వ్రాశాను. అన్నమాచార్య సభలో హైదరాబాదులో జరిగిన సంఘటనను విమర్శిస్తూ చాలా పత్రికలు తీవ్రంగా వ్రాశాయి. ఐనా ప్రజా సాంస్కృతికరంగాలలో ఉన్నవారు ప్రశంసలతోబాటు విమర్శలను కూడా భరించచే మనస్తత్వం పెంపొందించుకోవలసి ఉంటుంది. జూన్నెల హైదరాబాదులేఖలో ఒక టైపింగ్ తప్పు దొర్లింది. కొత్త కాంగ్రెసునేత ఎన్.టి.ఆర్. అని ముద్రించారు. అదిసరికాదు–ఎన్.డి. తివారి అని ఉండాలి. ప్రముఖపండితుడు, విద్యావేత్త కీ.శే. ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారి 85వ జయంతి జరిగింది. వానలు బాగా పడుతున్నాయి. బోనాలు, మహంకాళి జాతరలు ఆషాఢమాసంలో ప్రత్యేకతలు. అన్నట్టు ఈసారి శ్రావణమాసంలో మూఢమి ఉన్నదని పెళ్ళిళ్ళు తర్వాతి నెలలకు వాయిదా పడ్డాయి.

––వచ్చేనెల కలుద్దాం. అందాకా శలవు, స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

**– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, ఏప్రిల్ 25, 1995.**

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

## ●అవమానం!



సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి తిరిగివచ్చిన రామారావు రాధతో "జీవితంలో ఎప్పుడూ జరగని అవమానం నాకు ఇవాళ జరిగింది" అన్నాడు.

"ఏమిటి, ఆఫీసరు అనవసరంగా మీ మీద విరుచుకుపడ్డాడా" అడిగింది రాధ.

"ఊహూ"

"మరి"

"ప్రతిరోజూ నేను సిటీబస్లోనే ఆఫీస్కి వెళ్ళివస్తూ వుంటాను గదా" చెప్పటం మొదలుపెట్టాడు రామాగావు.

"ఔను" అంది రాధ.

"మన ఇంటి దగ్గర స్టాప్ నుంచి మా ఆఫీస్కి ఒకటే స్టేజి గదా" అన్నాడు రామారావు.

"ఔను" అంది రాధ.

"టికెట్ లిమిటెడ్ స్టాప్ బస్లో తొంభై అయిధు పైసలనీ, ఆ బస్లోనే నేను వెళ్ళివస్తాననీ నీకు తెలుసు గదా" అడిగాడు రామారావు.

"తెలుసు" అంది రాధ.

"నేను ఆఫీసుకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు బస్లో కండక్టర్కి రూపాయి యిస్తాను. ఇవాళా వచ్చేటప్పుడు అలాగే ఇచ్చాను" చెప్పాడు రామారావు.

"డబ్బు తీసుకుని టికెట్ యివ్వక, డబ్బు ఇవ్వలేదని కండక్టర్ అన్నాడా" అడిగింది రాధ.

"టికెట్ ఇచ్చాడు. అదేం కాదు"

"స్టాప్లో దిగిన వెంటనే చెకింగ్ ఇన్స్పెక్టర్ అడిగితే టికెట్ పారేసుకోవడం వలన అందరి ముందరా ఫైన్ కట్టవలసి వచ్చిందా" రాధ సహనం కోల్పోతూ అడిగింది.

"కాదు" అన్నాడు రామారావు.

"మరి"

"రూపాయి తీసుకుని టికెట్ ఇచ్చిన కండక్టర్, టికెట్తో అయిదు పైసలు ఇచ్చాడు" అని అసలు విషయం చెప్పాడు రామారావు!

– తాజీప్రసాదు

---

రజనీ, నీవు ఎవరికి వోటు వేస్తున్నావ్? - అని అడిగింది శ్యామల.

'రంగమార్తాండా రావుకి'

'ఆయన అవినీతి ప రు డ నీ, లంచాలు తీసుకున్నాడనీ, క్రితంసారి నెగాక నియోజక వర్గం ముఖం చూడ లేదనీ ఎన్నో ఫిర్యాదులున్నాయి. ఆయన కంటె మేలుకదా విశ్వ కళ్యాణ రావు?' - అని శ్యామల ప్రశ్న.

'విశ్వ కళ్యాణరావు ఎంతో ఉత్తముడు ప్రజల కష్టసుఖాలు తెలిసిన వాడు. ఒకసారి ఎన్నికలో నెగ్గి, అధికారంలోకి వెళ్తే, నిష్కారణంగా ఒక మంచివాడు చెడిపోతాడు. అలా చెడగొట్టడం యిష్టంలేక, రంగ మార్తాండా రావుకే వోటు వేదామనుకున్నాను.' - అని తేల్చి చెప్పింది రజని.

—ఆర్ గోవిందరావు

కర్నూలు-2

# దశమ తానా మహాసభలు (చికాగో) – నా అనుభవాలు

నిర్మల కొచ్చెర్లకోట, Piscataway, NJ

ఇంతకుముందు ఎన్నోసార్లు తెలుగుజ్యోతికి ఏదో ఒకవిషయంమీద వ్రాయలనుకోవడమేగానీ తీరా కాగితం, కలం ముందుంచుకునేసరికి చెయ్యి కదిలేదికాదు. ఈసారిమటుకు నా తానా అనుభవాలగురించి వ్రాయాలన్న ఉత్సాహం ఎంత తీవ్రంగా ఉందంటే, అది మీ అందరితో పంచుకోకపోతే నాకిక మనశ్శాంతి ఉండదనిపించింది.

పోయిన తానా సభలకి అంటే ఇక్కడే దగ్గర్లో, లాంగ్ఐలండ్‌లో జరిగిన 9వ తానా సభలకి హోటల్‌ఖర్చు, స్నేహితులకి, చుట్టాలకి ఎంటర్‌టైన్‌మెంటుఖర్చు అంతాకలిపి దాదాపు వెయ్యిడాలర్లకి పైగానే తేలింది. అంతడబ్బూ తగిలేశామనిపించింది తీరా ఆ సభలుముగించుకొని ఇంటికిచేరేటప్పటికి.

ఈమారు ముందుగానే జాగ్రత్తపడదామని ప్లేను టిక్కట్లకి డబ్బు తగలేయకుండా, నేను మా శ్రీవారు కారులో 800 మైళ్ళు డ్రయివు చేసుకొని న్యూజెర్సీనుండి చికాగోకి వెళ్ళాలని నిశ్చయించుకున్నాం. జూన్ 30, శుక్రవారంనాడు హడావిడిగా సగంరోజులో ఆఫీసుపని ముగించుకొని ఇంటికివచ్చి, దారిలో తినడానికని పులిహోర, పెరుగన్నం చేసుకొని, ఆదరాబాదరా సూట్‌కేస్‌లో బట్టలుపడేసుకొని బయలుదేరాం.

లాంగ్‌వీకెండ్, ఇండిపెండెన్స్‌డే హోలిడే కావడంవల్ల దార్లో చాలా ట్రాఫిక్. రెస్ట్‌ఏరియాల్లో బాత్‌రూంలకి, కాఫీ వగైరాలకి పొడుగ్గులైన్లు. అరగంటవైటింగ్. శ్రీవారు వద్దంటున్నా నేనుసర్దిన పులిహోర పెరుగన్నాలు మా ప్రాణాలు నిలబెట్టాయి. రెండుగంటలు డ్రైవ్‌చేసేటప్పటికి హోరుమని వర్షం మొదలయింది. ఇకలాభంలేదు, ఏహోటల్‌లోనైనా ఉండిపోదామని ప్రయత్నిస్తే, మాలాటి బేవార్సుగాళ్ళు చాలామంది అదేప్రయత్నంలో ఉండటంవల్ల అర్ధరాత్రిదాకా మాకు గది దొరకలేదు. ఏదో ఐదుగంటలపాటు రెస్టు తీసుకున్నామనిపించి, మళ్ళీ రోడ్డుమీదపడ్డాం ఐదుగంటలకల్లా. శనివారం సాయంత్రానికి ఎలాగో చికాగో చేరుకున్నాం. శనివారంఅంతా తానాలో ఎలాగూ బిజినెస్ మీటింగులే, మనంవెళ్ళి చేసేపనేంలేదనుకుని ఆసాయంత్రం మా బావగారి అబ్బాయింట్లో రెస్టు తీసుకున్నాం.

ఆదివారం అంటే జూలై 2వతేదీన ప్రొద్దున్నేలేచి, తానాసభల్లో ఓపెనింగ్ సెరిమనీ మొదలెట్టే టైముకి హాజరవాలని హడావిడి మొదలెట్టాను. ఈమధ్యే జరిగిన మా అబ్బాయిపెళ్ళిలో వియ్యపురాలు ప్రేమతో ఇచ్చిన పేద్ద జరీఅంచు కంచి పట్టుచీర తీశాను–గ్రాండ్‌గా తయారవుదామని. తీరాచూస్తే నేను హడావిడిగా సూట్‌కేస్ సర్దినప్పుడు, పెట్టికోట్స్ పెట్టుకోవడం మర్చిపోయానన్న సంగతి గుర్తుకొచ్చింది. వ్రేలాడేసిన మొహం పెట్టుకొని మావారిని, మా నెఫ్యూని(వాడికి ఇంకా పెళ్ళవలేదు, వాడిపెళ్ళాం పెట్టికోట్ అడుక్కోవడానికి!) బతిమాలాను, అక్కడ దగ్గర్లో ఏవైనా ఇండియన్ షాప్ ఉంటే తీసుకెళ్ళమని. కారణం తెలుసుకొని పొట్టచెక్కలయ్యేలా నవ్వుతున్న వాళ్ళిద్దర్నీ చూస్తుంటే పుండుమీద కారం చల్లినట్లనిపించింది. 'లాభంలేదు పిన్నీ! మనం ఊరవతల ఉన్నాం. కొట్లు 12గం. కానీ తెరవరు. అవన్నీ చూసుకొని తానాకి వెళ్ళేటప్పటికి సాయంత్రం అవుతుంది'. అన్నాడు మావాడు. మావారేమో 'ఆ కాన్ఫరెన్స్‌కి జనం వేలసంఖ్యలో వస్తారు, నిన్నెవడూ చూడడుకానీ ఏజీన్సో లేక సల్వార్ ఖమీజో తగిలించెయ్'. అని ఒక బోడి ఉచిత సలహా పారేశారు నామొహాన. గత్యంతరం లేక మనంకూడా కనీసం అర్ధపతివ్రతలనిపించుకుందామన్న ఐడియాతో మావారిచ్చిన సలహాలో సగం మటుకు పాటించి, సల్వార్ మాత్రం ఉపయోగించి, దానిపైనే చీరకట్టి బుట్టబొమ్మలా తయారయి ఠంచనుగా అనుకున్న టైముకి సభలకిహాజరయ్యాం.

ముందుగానే రిజిస్టరు చేసుకున్నాంకదా క్యూలో నిలబడక్కరలేదనుకున్నాం. కానీ బాడ్జెస్ తీసుకోవడానికి క్యూలో నిలబడాలని ఒక వాలంటీరు వచ్చి చెప్పారు. ఇరవైనిమిషాలు నిలబడ్డాక మరో వాలంటీరువచ్చి అనౌన్స్‌చేశాడు బాడ్జెస్ మరోచోట ఇవ్వబడుతాయని. ఈ బాడ్జెస్ గురించ ఇక్కడ ఓచిన్న ఉపోద్ఘాతం వ్రాయాలి. అమెరికాలో ఏ కాన్ఫరెన్స్‌కి వెళ్ళినా రెండురకాల బాడ్జ్‌హోల్డర్స్ ఇస్తారు. మగవాళ్ళకి స్యూట్‌లేపిల్స్‌కి తగిలించుకోడానికి అనువుగా క్లిప్‌తో ఒకరకం, ఆడవాళ్ళకి డ్రెస్‌కి పెట్టుకోడానికి సేఫ్టీపిన్స్‌తో మరోరకం(ఇవి చీరలకి కూడా పనికి వస్తాయి). ఇక్కడ తానాలోమటుకు అందరికీ ఒకేరకం. కాలర్లు, లేపెల్స్ లేని మావంటి ఆడవాళ్ళం చాలామందిమి సేఫ్టీపిన్స్ వేటకి బయలుదేరాం. అవిదొరకని వాళ్ళు విసుగొచ్చి బాడ్జెస్‌ని పర్సుల్లో పడేసుకున్నారు(అడిగినప్పుడు తీసి చూపిద్దామని).

ఆహడావిడి ముగిశాక సడన్‌గా నాకు గుర్తొచ్చింది నా బుట్టబొమ్మ వేషధారణగురించి. వెంటనే లేడీస్‌రూంకి పరిగెట్టాను నిలువుటద్దంలో ఎంత హాస్యాస్పదంగా ఉన్నానో చూసుకుందామని(అన్నట్టు మా నెఫ్యూఇంట్లో మొహం చూసుకోవడానికి బాత్‌రూంలో షేవింగ్‌మిర్రర్ తప్ప మరో అద్దంలేదు). అక్కడ 'ఆంటీ మీచీర చాలా అందంగా ఉంది' అని కాంప్లిమెంట్ చేసిన కె.వి.రావుగారి అమ్మాయి లక్ష్మి, వెర్రిమొహం వేసి నిల్చున్న నన్నుచూసి 'ఒంట్లో బాగాలేదా ఆంటీ' అని అడిగింది. ఇక ఉండబట్టలేక అసలు రహస్యం బయటపెట్టాను. లక్ష్మి విరగబడి నవ్వుతుంటే– అయ్యబాబోయ్ నారహస్యం మొత్తం ఈతానాలో అందరికీ తెలిసిపోయేలా ఉందని హడలిపోయాను. నవ్వుతూనే కీకార్డ్ తీసి 'ఆంటీ మేము ప్రక్కనే హయట్‌లో ఉన్నాము. ఫలానాచోట్లో నావి, మాఅమ్మవి బోలెడు పెట్టికోట్స్ ఉన్నాయి. మీకు కావలసినవి తీసుకోండి' అంది. నా పాలిట ఆపద్బాంధవి దొరికిందనుకొని త్వరత్వరగా హోటల్‌వేపు బయల్దేరాను. దారిలో కలిసిన మావారితో సంగతి చెప్పి పదినిముషాల్లో వచ్చేస్తానని వేగంగా నడుస్తున్న నేను నవ్వులు వినిపించి ఒక్కసారి వెనక్కి తిరిగి చూసేసరికి, మావారు, మానెఫ్యూ, లక్ష్మి, ఆమెభర్త నవ్వుతూ కనిపించారు.

పదిహేను నిముషాల్లో తిరిగి వచ్చిన నాకు, ఎంత వెదికినా ఆజనసమూహంలో మావాళ్ళు కనబడలేదు. విసుక్కుంటూ ప్రోగ్రాం జరుగుతున్న హాలులోపలికి వెళ్ళాను. ఆ హాలు చూసేటప్పటికి కొద్దిగా డిసప్పాయింట్ అయ్యాను. రాజుని చూసినకంట మొగుణ్ణిచూస్తే మొత్తబుద్ధేసిందట వెనకటికి ఎవత్తెకో! న్యూయార్క్‌లో జరిగిన నాసా కలోసియంతో దీన్ని పోలిస్తే అలాగే అనిపించింది మరి! ఇనుప మడత కుర్చీలు ఒకే లెవెల్‌లో అర్ధచంద్రాకారంలో వేసి ఉన్నాయి దగ్గరదగ్గరగా. వెనకాల కూర్చున్న వాళ్ళకి స్టేజిమీద ఏంజరుగుతోందో అసలు కన్పిం

చదు. స్టేజికి కుడి ఎడమప్రక్కల కుర్చున్నవాళ్ళకి భూతాల్లాంటి స్థంభాలడ్డు. అక్కడక్కడ టి. వి.మానిటర్స్, స్టేజి రెండుప్రక్కల పేద్ద టి.వి.స్క్రీన్స్‌లో చూడాల్సిందే ప్రోగ్రామంతా!

మొదటిరోజు ఇనాగ్యురేషన్ కార్యక్రమం బాగానే జరిగింది 10 నుండి 12గంటల వరకు డాన్సులు పాటలు వగైరాలతో. అసలు గొడవంతా లంచ్ తరువాత 2 నుండి 5 గంటల వరకు జరిగిన కార్యక్రమంలోనూ, 7 నుండి 12గంటల వరకూ కార్యక్రమంలోనూ అయింది. ఏముందీ, ఎప్పుడూ ఉండే మైకుల గొడవే!! పోడియంమైక్, స్టేజి వెనకాల టేప్‌లో ఉపయోగించే మైకులు తప్పిస్తే, స్టేజిమీది ఏ ఒక్కమైకూ పనిచెయ్యలేదు. ఆఖరికి డ్రామాలో నటిస్తున్న వాళ్ళు వేసుకున్న కార్డ్‌లెస్ మైక్‌లు కూడా పనిచెయ్యలేదు. హ్యూస్టన్ నుండి వచ్చిన వంగూరి చిట్టెంరాజుగారి బృందం 'ప్రిస్క్రిప్షన్ సినిమా' అన్న చక్కటి డ్రామా మైకుల మూలాన మధ్యలోనే ఆపివేయాల్సివచ్చింది. వెంపటి చినసత్యంగారి శిష్యురాండ్రు లైవ్‌మ్యూజిక్‌తో ప్రదర్శించిన 'కూచిపూడి నాట్యకదంబం' అంశం మ్యూజిక్ అసలు వినబడనందు వల్ల మేమెవ్వరం ఆనందించలేక పోయాం. ఇండియా నుండి వచ్చిన శ్రీమతి భద్రకాళి బృందంవారి బుఱ్ఱకథకి ఆర్టిస్టుల గొంతులు వినిపించకుండా హమ్మింగ్‌సౌండ్ ఎక్కువయిపోతే, ఓపిక తగ్గిపోయిన ప్రేక్షకులు గోల మొదలెట్టారు. సరే! ఇక సినీ ఆర్టిస్టులు ప్రదర్శించిన డ్రామాలో మైకులు అంతకన్నా పనిచేయలేదు. ఆర్టిస్టులమీద ఉన్న గౌరవంకొద్దీ అలాగే ఓపిగ్గా అర్ధరాత్రి 12గంటలదాకా ఉండి, ప్రోగ్రాము ముగిశాక మాబసలకి చేరుకున్నాం. 'దేముడా! ఈ మైకులేవో రేపటికన్నా సరిగ్గా పనిచేసేలా చెయ్యి'. అని ప్రార్ధిస్తూపడుకున్నాను.

కానీ ఆదేవుడు 'ఐ విల్ సేవ్ హర్ ప్రేయర్స్ ఫర్ హర్ వోన్ పర్సనల్ ప్రాబ్లమ్స్, దీని కోసం ఎందుకు వేస్ట్ చెయ్యడం' అనుకున్నాడేమో మరి— ఆమరుసటిరోజు అంటే సోమవారం సౌండ్ సిస్టమ్ ఇంకా అన్యాయంగా తయారయింది. ఎంతో ఉత్సాహంతో న్యూయార్కు నుండి వచ్చిన యడవల్లి నాగేశ్‌వారి బృందం స్టేజీమీద ఉన్న మూడు స్టాండింగ్‌మైకులతో ఎలాగో సర్దుకుపోయామనిపించారు. తప్పనిసరిగా సోఫాలో కూర్చుని చెప్పాల్సిన డైలాగులు అసలు వినిపించలేదు. ఈడ్రామాని 'బాబోయ్‌బామ్మ' ఇంతకుముందు సరైన సౌండ్‌సిస్టమ్‌తో చూసిన నేను, మిగతావాళ్ళ దురదృష్టానికి జాలిపడ్డం తప్ప ఇంకేం చేయలేకపోయాను.

కాలిఫోర్నియా నుండి వచ్చిన పసుమర్తిబృందం వారి డ్రామా 'తాంబూలానికి తంటాలు' మధ్యలోనే ఆపివేయాల్సి వచ్చింది. వీళ్ళందరూ రిహార్సల్స్ అవీ వేయడానికి ఎన్ని పాట్లుపడి ఉంటారో, ఎంత ఖర్చులకి లోనయ్యుంటారో తలుచుకుంటే చాలా బాధగా అనిపించింది.

దాని తరువాత ప్రదర్శించబడిన మన యువతరంవారి 'కిరణ్ లెటర్‌మాన్' టాక్‌షో ఒక్కముక్కకూడా వినబడలేదు. ఇంతసేపు ఓపిగ్గా కూర్చున్ననాకు బ్లడ్‌ప్రెషర్ ఎక్కువయిపోతుంటే ఏదో చెయ్యాలని తాపత్రయపడి, వాలంటీర్స్ ఆపుతున్నా ఆగక, స్టేజి వెనకకివెళ్ళి అక్కడివాళ్ళకి మొరపెట్టుకున్నాను ఈ మైకులేవో సరి చేయండర్రా అని. ప్రయత్నిస్తున్నామని జవాబు. ఇంకా ఓ పదినిముషాలాగి నేనూ గోలచెయ్యడం మొదలెట్టాను. చిన్నప్పుడు నాకు ఈలలు వేయటమంటే చాలా సరదాగా ఉండేది. అది ఆడలక్షణం కాదనే అమ్మచేత అస్తమానం చీవాట్లు తినలేక మానేశాను. ముందుసీట్లో నిద్రోవడానికి రెడీగా ఉన్న ముగ్గురుకుర్రాళ్ళని నాదగ్గరున్న చాక్లెట్‌బార్స్ లంచంగా ఇచ్చి ఈలలువేయమని బతిమాలాను. లంచం అఖ్ఖర్లేదు 'వుయ్‌ఆర్ లుకింగ్ ఫర్ సమ్ ఎక్సైట్‌మెంట్. వుయ్‌ఆర్ రెడీ ఫర్ యు'. అని జవాబిచ్చారు. ప్రక్కనే 'జెంటిల్‌మాన్ ఆఫ్ ది ఫస్ట్ ఆర్డర్' అని బిరుదు తెచ్చుకున్న మా 'శ్రీరామచంద్రులూ', వారి నెఫ్యూ ఎంతో సంతోషంతో గోలచేయటంలో నాతో సహకరించడానికి ఒప్పుకున్నారు. మా అందరిగోలా భరించలేక ఆర్గనైజర్సు కొద్దిసేపు ప్రోగ్రాం ఆపివేశారు. ఈ మధ్యలో కాస్త కాళ్ళు స్ట్రెచ్ చేసుకుందామని మేము హాలునుంచి బైటపడ్డాం. తిరిగివచ్చేటప్పటికి శ్రీమతులు సుశీల, జిక్కి, శ్రీ రామకృష్ణగార్ల మ్యూజిక్ మొదలెట్టారు. దాని తరువాత తానాసభల వోట్ ఆఫ్ థాంక్స్.

ఇదంతా చదివాక ఎందుకొచ్చిన తానాసభలు బాబూ అని మీరనుకుంటే నేను మీకు నిజం చెప్పలేదన్న మాట. నాకు ఎంతోనచ్చిన, నన్ను మురిపించిన విషయాలు కూడా మరి చాలానే ఉన్నాయి. భోజన సదుపాయాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. చాలాసేపు లైన్స్‌లో నిల్చోకుండా, కూర్చోవటానికి కుర్చీలు బల్లలు వెతుక్కోకుండా రుచికరమైన పదార్థాలతో ఏడెనిమిదివేల జనానికి భోజనసదుపాయాలు సమకూర్చిన నిర్వాహకులకు నా అభినందనలు. ప్రతి ప్రోగ్రాము ఠంచనుగా టైముకి మొదలుపెట్టారు. అసలు ఇదంతా తెలుగువాళ్ళు ఆర్గనైజు చేస్తున్నారా అన్న అనుమానంకూడా వచ్చింది. రాజకీయనాయకులుకానీ, పారిశ్రామికవేత్తలు కానీ వచ్చి గంటల తరబడి ఉపన్యాసాలపేరుతో ప్రేక్షకులను బోర్ కొట్టించడంగానీ, వాళ్ళకి సన్మానాలపేరుతో మరో రెండుగంటలు వృథా చేయడంగానీ జరగలేదు.

చాలా ఏళ్ళుగా ఇక్కడే స్థిరనివాసం ఏర్పరచుకున్న మనలో ఇక్కడే పుట్టి పెరుగుతున్న మన పిల్లల్లో, యువతీయువకుల్లో కూడా చాలా ఉన్నతస్థాయికి చెందిన కళాకారులున్నారని నిరూపించింది తానా!

చివరిగా— కాలేజీరోజుల్లో, పుస్తకాలపురుగు(అని అబ్బాయిలచేత), బుద్ధిమంతురాలు( అని ప్రొఫెసర్లచేత) బిరుదులు సంపాదించుకున్న నాలాటి మధ్య వయస్కురాలైన స్త్రీలోని చిలిపితనాన్ని, అల్లరిచేయాలన్న కుతూహలాన్ని బయటకు తెచ్చిన తానాకు నా కృతజ్ఞతలు!!! ●

* ఈ కథలూ, కార్టూన్ల పోటీలో ఒక్కొక్కటి రూ.125/-ల బహుమతి పొందిన కార్టూన్లు




* పవన్, డోర్ నెం 8-150, ప్రకాష్ నగర్, కడప-516 004.

*With Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- Business ✦ Executive
- Professional ✦ Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

YOUTH FORUM

# TELUGU JYOTI'S 20 QUESTIONS OF THE MONTH

127 TH EDITION

Topic: **DESERTS**

- *Bharati Kalasapudi*, New Hyde Park, NY

( Every month 20 questions are being presented here. Answers could found elsewhere in the magazine readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated. )

1. What is it that makes a place desert?
2. What are the vast stretches of sand in a desert called?
3. Approximately how much land area in the world does deserts cover?
4. Which is the only continent that does not have a desert, which continent all most all a desert?
5. What is the largest desert in the world, which countries it covers?
6. What is the "Sahara" mean?
7. Why the Matmatans who live in Tunisia Build their homes under the ground?
8. What are the two ways to get water in the Sahara?
9. Where and what are the hottest and lowest temperatures recorded?
10. Explain an optical illusion that occurs while crossing the desert you can see a glittering lake in front of you even it is not really there?
11. Which are the states the Mojave desert covers in the US?
12. Which is the animal called as "The Ship of Desert"?
13. Which is the Northern most desert?
14. What are the two types of camels?
15. What type of camels live in the Central Asian deserts?
16. How many and which deserts are there in Asia?
17. Which is the driest desert in the world?
18. Which are the countries, does the Gobi desert cover?
19. Which is the famous plant found in some deserts?
20. Which is the only desert that the Wild Bactrian camels live in?

( Answers 38 )



# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

న్యూజెర్సీ కథల పోటీలో రెండవ స్థానంలో ఎంపికై 3000 రూపాయిల బహుమతిని గెల్చుకున్న కథ

# విలువల విందు

— లీలామణి

అలారం మోతకు చటుక్కున మెలుకువ వచ్చింది. బద్ధకంగా మళ్ళీ నిద్రలోకి జారుకోబోయినదాన్నల్లా మధ్యాహ్నం సుజాతావాళ్ళని భోజనానికి పిల్చిన విషయం గుర్తుకు వచ్చి ఉలిక్కిపడి లేచాను. పనమ్మాయి కూడా రెండు రోజులదాకా రాదని జ్ఞాపకం రాగానే బద్ధకమంతా వదిలిపోయింది. మంచం దిగుతూ అలవాటుగా "ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం" శ్లోకాన్ని మననం చేసుకుంటుంటే ఆ దేవికి బదులు సుజాత ముఖమే కళ్ళ ముందు కన్పిస్తోంది. సుజాత వాళ్ళాయన మూర్తిగారూ, మా ఆయనా కొలీగ్స్ కావడం, మా ఇళ్ళు కూడా దగ్గరే కావడం, నేనూ సుజాతా సమవయస్కులమవటం మా స్నేహానికి కొన్ని కారణాలు. బదిలీ కారణంగా వాళ్ళీ ఊరు నుంచి దూర ప్రాంతానికి వచ్చే వారమే వెళ్ళిపోతున్నారు. వెళ్ళిపోయే స్నేహితురాలికి వీడ్కోలుగా ఇవాళ వాళ్ళని మా ఇంటికి లంచ్‌కి పిలిచాను. వాళ్ళది ముచ్చటైన చిన్న కుటుంబం – సుజాత, మూర్తిగారూ, వాళ్ళ ఎనిమిదేళ్ళ ముత్యం శ్వేత.

వీధిగుమ్మం కడిగి ముగ్గు వెయ్యటం కూడా నా డ్యూటీయే



ఇవాళని గుర్తుకొచ్చి ఆలోచనలు చెదిరాయి. మా బాస్‌కి నిద్రాభంగం కాకుండా మంచం దిగి బెడ్‌రూం దాటి పిల్లల గదిలోకి తొంగిచూశాను. మా సిసింద్రీలు ఇద్దరూ గాఢనిద్రలో వున్నారు.

వీధి తలుపు తియ్యగానే తూరుపుగాలి ఆత్మీయంగా పలకరించింది. ఇంటిముందు ముచ్చటగా పెంచిన తెల్ల గులాబీలు తలలూపుతూ 'గుడ్మార్నింగ్' చెప్పాయి. వంగి వాటిని చేత్తో స్పృశించాను. మంచుతో తడిసి స్వచ్ఛంగా, మృదువుగా వెన్నముద్దల్లా వున్నాయి. అన్నట్టు వెన్నముద్దలంటే గుర్తొచ్చింది – మూర్తిగారికి మలయ్ కోఫ్తాలంటే ఇష్టమని సుజాత చెప్తుండేది. వాటినీ ఇవాళ్టి లంచ్‌లో చేర్చాను.

గబగబా గుమ్మం కడిగి ముగ్గు వెయ్యసాగాను. ఇలా పొద్దున్నే ఈ తాజా గాలి పీలుస్తూ మొక్కలతో, పువ్వులతో కబుర్లు చెప్తూ ముగ్గు వెయ్యటం ప్లజంట్‌గా వుంది. వీధిలోని వేపచెట్టు మీద కోయిల కూస్తోంది. కృష్ణశాస్త్రిగారి కోయిలేమో తొందరపడి వసంతం రాకుండానే కూస్తోంది. పోతనవారి కోయిల మామిడి చిగుళ్ళు వదలదు. ఈ సిటీ కోయిల వేప చిగుళ్ళు తిని వగరుగా కూస్తోంది.

ఒక గంటలో ఆయన్ని ఆఫీసుకీ, ఇద్దరు పిల్ల పిశాచుల్నీ స్కూలుకీ పంపించడమనే 'యజ్ఞం' పూర్తిచేశాను. వాళ్ళు వెళ్ళాక లోపలికొచ్చి ఇంటిని చూస్తే అదో యుద్ధభూమిలా వుంది. అసహాయ శూరురాలిలా, వన్ ఉమన్ ఆర్మీలా కార్యరంగంలో దూకాను. వంటింటి సింక్‌లో నిన్నట్నించీ ఎదురు చూస్తున్న అంట్లగిన్నెలు తోమడంతో మొదలుపెట్టి సోఫాల్లో చదివి వదిలేసిన న్యూస్‌పేపర్లూ, నోటుపుస్తకాలూ మడత పెట్టి సర్ది, ఎక్కడబడితే అక్కడ జల్లిన విడిచిన బట్టలన్నీ ఏరి ఉతికి, తలుపులకి తోరణాల్లా తగిలించిన తుడుచుకున్న తడి తువ్వాళ్ళు ఆరవేసి, పక్కలు దులిపి, ఉతికిన దుప్పట్లు పరిచి, ఇల్లు తడిగుడ్డతో అద్దంలా తుడవడంతో ఆ సహస్రావధానాన్ని ముగించాను. స్నానం కానిచ్చి దేవుడి ముందు దీపంపెట్టి ఆదిత్య హృదయం, లక్ష్మీ అష్టోత్తరం హడావుడిగా వల్లించుకున్నాను. మొక్కుబడిగా వల్లిస్తున్నానా అని మధ్యలో ఓ క్షణం గిల్టీగా అన్పించి పటంలోని లక్ష్మీదేవివైపు క్షమించమన్నట్టు చూశాను. ఆవిడ "ఫర్వాలేదులే అమ్మాయ్" అని అభయమిస్తూ నవ్వినట్టనిపించింది.

వంటపనిలో తల మునకలవుతుండగా బయట ఎవరో పిలిచినట్టయింది. ఈ వేళప్పుడు వచ్చేదెవరా అనుకుంటూ తలుపు తీశాను. ఎదురుగా దశరథ! నన్ను చూడగానే ముఖమంతా నోరు చేసుకు నవ్వుతూ, చేతులు జోడించి "నమస్తే దొర్సానీ" అన్నాడు. దశరథ వయసు అరవై దాటి వుండవచ్చు. పెద్ద వయసవడం వలన కూలిపన్లకు పోలేదు. ఇలా అప్పుడప్పుడూ వచ్చి మొక్కలకి పాదులు తియ్యటమూ, కలుపు, గడ్డీ తీసి శుభ్రం చెయ్యటమూ వగైరా పనులు చేసి పదో పరకో తీసికెళ్తుంటాడు. అతనికి పెరట్లో పని అప్పజెప్పి తిరిగి వంట పనిలో పడ్డాను.

గారెలకు పిండి రుబ్బడం మినహా వంట దాదాపు పూర్తయినట్టే. పప్పు రుబ్బుదామని మిక్సీలో వేస్తే మిక్సీ తిరగలేదు. పాడయినట్టుంది. ఇప్పుడేది దారి? అని తల పట్టుక్కూర్చున్నాను. ఒక్కటే దారి కన్పించింది. స్టోర్ రూమ్‌లో దుమ్ముపట్టిన రోలు తీసుకొచ్చి దాంట్లో రుబ్బడం!

ఆ రోలు తీసుకొచ్చి, శుభ్రంచేసి రుబ్బడం మొదలుపెట్టేసరికి తాతలు దిగొచ్చారు.

పాడుతూ పనిచేస్తేనన్నా అలుపుండదేమోనని వాక్‌మన్ తెచ్చుకుని బాలమురళీకృష్ణగారి తిల్లానా – కదనకుతూహల రాగంలోది చెవుల్లో పెట్టుకుని ఆయన్తోపాటు గొంతు కలుపుతూ వీరావేశంలో విజృంభించి పప్పంతా రుబ్బేశాను! ఏ మాట కామాటే చెప్పుకోవాలి – అవేళ పెరుగ్గారెలు దూదుల్లా వున్నాయని భోంచేసేటప్పుడు అందరూ మెచ్చుకున్నారు. కష్టానికి ఫలితం దక్కింది.

వంటంతా పూర్తిచేసి, నేనూ ఫ్రెషప్ అయి ఇంటి అలంకరణకు ఫినిషింగ్ టచెస్ ఇవ్వటం మొదలెట్టాను. భోజనం చేసేటప్పుడు చుట్టూ పరిసరాలు కూడా ఆహ్లాదంగా వుండాలి కదా? డైనింగ్ టేబుల్ మీద తెల్లని అల్లికబట్ట పరిచి, లాజపాలా డిన్నర్ సెట్ అమర్చాను. ఫ్లవర్ వాజ్‌లో మా గులాబి మొక్కని మొహమాటపెట్టి తెచ్చిన ఒకే ఒక తెల్ల గులాబీ సన్నని సువాసనలు వెదజల్లుతోంది. ఒక మూలనుంచి శివకుమార్ శర్మ సంతూర్ వాద్యం మంద్రంగా మధురంగా విన్పిస్తోంది. అతిథులకోసం అంతా సిద్ధమైనట్టే!

అనుకున్న టైమ్‌కు సుజాతావాళ్ళూ వచ్చారు. మా ఆయన కూడా వచ్చేశారు. కుశలప్రశ్నలూ, పలకరింపులూ అయ్యాక, నావెనుకే వంటింట్లోకి వచ్చిన సుజాత అక్కడి వంటకాలన్నీ చూసి ఆశ్చర్యపోయింది. "ఇంత తక్కువ టైంలో ఎన్ని రకాలు చేశావ్? ఒక్కర్తివీ ఎంత శ్రమపడ్డావో!" అని మెచ్చుకుంటూ వుంటే నా అలసటంతా మర్చిపోయేను.

అవేళ్టి నా విందు గ్రాండ్ సక్సెస్ అయింది. వండిన ఐటమ్స్ "అద్భుతం, డెలీషియస్, టేస్టీ" అని మెచ్చుకున్నారు అతిథులు. ఎప్పుడూ పొగడని మావారు కూడా తర్వాత నా దగ్గరకొచ్చి "ఇవాళ వంటకాలు బ్రహ్మాండంగా వున్నాయోయ్" అన్నప్పుడు, నా వంట బాగుందని నమ్మకం కలిగింది.

భోజనాలు ముగించి కాసేపు పిచ్చాపాటీ చెప్పుకున్నాక వాళ్ళు వెళ్ళిపోయేరు. వెళ్ళేటప్పుడు మూర్తిగారు పాలక్ పనీర్‌ని ప్రత్యేకంగా మెచ్చుకుంటూ "సుజాతని నేర్చుకోమని ఎన్నిసార్లో చెప్పానమ్మా, విన్పించుకోనేలేదు. నువ్వయినా చెప్పి నేర్పించు" అన్నారు.

వాళ్ళు వెళ్ళేక ప్లేట్లు సర్దుతుండగా పెరట్లోంచి "పని అయిపోయింది దొర్సానీ" అన్న దశరథ పిలుపు విన్పించింది. లోపల్నించి డబ్బులు తెచ్చి అతనికిచ్చేను. ఒంటికి పట్టిన చెమటను పై పంచెతో ఒత్తుకుంటున్నవాడల్లా ఆగి రెండు చేతులతోనూ డబ్బులు అందుకున్నాడు. వచ్చే వారం మళ్ళీ వస్తానని చెప్పి నా దగ్గర సెలవు తీసుకుని వెళ్ళాడు. వెళ్ళిపోతున్న అతన్ని వెనక్కి పిల్చి మిగిలిన అన్నమూ, కూరలూ పెట్టి పంపించాను.

మా టూరు ప్రోగ్రామ్ కాన్సిలవడంతో ఎన్నేళ్ళకో గానీ కలవమనుకున్న సుజాతను మూడ్రోజులకే చూసే అవకాశం లభించింది. ఇవాళ రాత్రికే వాళ్ళ ప్రయాణం. ఆ మధ్యాహ్నం వాళ్ళింటికి బయల్దేరాను, ఆఖరిసారి వీడ్కోలు చెప్పడానికి. వాళ్ళింటి గుమ్మం ముందు చాలా



ఆడంబరాల మధ్య జీవించేవాళ్ళకు అవతలి వాళ్ళ అచ్చమైన అభిమానం కూడా ఆడంబరంలాగే కనిపిస్తుంది. మలినం లేని చూపుకు మాత్రమే అందులోని స్వచ్ఛత కనిపించేది. విలువైన వ్యక్తులు వేరుగానూ, వ్యక్తుల విలువలు వేరుగానూ వుండడమే విలువల విలోమం!

చెప్పలు కన్పిస్తున్నాయి. లోపల్నించి గోలగా మాటలు. మా మహిళామండలి సభ్యులంతా అక్కడే వున్నట్టున్నారు. లోపలికి వెళ్ళబోతూ, సుజాత మాటల్లో నా పేరు విని ఠక్కున ఆగిపోయేను. "క్రిందటి వారం జయా వాళ్ళింటికి భోజనానికి వెళ్ళాం. అనకూడదు గానీ ఆవిడ వంట ఘోరం. ఏదీ నోట్లో పెట్టుకోలేకపోయాం. తనకే చెయ్యడం వచ్చినట్టు ఇన్ని రకాలు చేసింది. ఆ పాలక్ పనీర్ని చూస్తేనే చెరువుకు పట్టిన నాచులా అసహ్యం వేసింది. దానికితోడు ఆవిడ గొప్పలొకటీ – తన కాంపాక్ట్ డిస్క్ ప్లేయరూ, డిన్నరు సెట్టూ, సోఫా కవర్లూ చూపించడానికి ఎన్ని తిప్పలు పడిందనీ..."

నా చెవులు ఆపై వినడం మానేశాయి. నిశ్శబ్దంగా వెనక్కి తిరిగేను. అవమానంతోనూ, బాధతోనూ, రోషంతోనూ మనసు మొద్దుబారింది. సుజాత నన్నెంత అపార్థం చేసుకుంది? ఆమెను సంతోషపెట్టడానికి నేను చేసిన ప్రయత్నాలు 'గొప్పలు'గా ఆమెకు ఎందుకు కన్పించాయి? ఆరోజు వంట బాగా కుదిరిందని ఖచ్చితంగా చెప్పగలను. మరి సుజాతకు నా వంట 'ఘోరం'గా ఎందుకు అన్పించింది?

ఉబికి రాబోతున్న కన్నీళ్ళను అతి ప్రయత్నంమీద ఆపుకుంటూ తల వంచుకు నడుస్తున్న నేను, "జయగారూ! ఇటురండి" అన్న పిలుపు విని ఆగాను. ఆలోచనల్లో మా వీధి రావడం కూడా గమనించలేదు. మా ఇంటికి మూడిళ్ళవతల వుండే రాధగారు వాళ్ళింటి గేటుముందు నిల్చుని పిలుస్తున్నారు. అప్రయత్నంగా అటు నడిచాను. అక్కడ మా ఇరుగుపొరుగువాళ్ళు – జలజ, రమ, మీనాక్షి, కల్పన వగైరాలంతా కూడా వున్నారు.

"రండి రండి... మీ గురించే అనుకుంటున్నాం" అంది నన్నాహ్వానిస్తూ రమ. ఇక్కడ కూడా నా గురించేనా? రాని నవ్వును పెదవుల మీదకు తెచ్చుకుంటూ "ఏమిటి నా గురించి అనుకుంటున్నది?" అని అడిగాను.

"మీరు అద్భుతంగా వంట చేస్తారుట" రమ అంది. అది వెక్కిరింపా? అనుమానంగా చూశాను ఆమెవైపు. ఈలోగా జలజ అందుకుంది. "మీది పెద్ద మనసట. చేతికి ఎముక లేదట". నాకేమీ అర్థం కాలేదు. ప్రశ్నార్థకంగా రాధవైపు చూశాను. ఆవిడ నవ్వుతూ, "మొన్నెప్పుడో దశరథకు మీ ఇంట్లో భోజనం పెట్టారటగా. మా అందరి దగ్గరా మిమ్మల్ని ఒకటే పొగడడం. ఆకాశానికెత్తేస్తున్నాడు మిమ్మల్ని" అంది.

"నమస్తే దొర్సానీ!" పరిచితమైన పలకరింపునకు పక్కకు తిరిగి చూశాను. రాధా వాళ్ళింట్లో మొక్కలకు పాదులు చేస్తున్నట్టున్నాడు దశరథ. నా మాటలు విని చేతిలో గడ్డపారతోనే వచ్చేడు. "మంచిగున్నవా?" అని నన్ను ఆప్యాయంగా పలకరించి, వాళ్ళవైపు తిరిగి చెప్తున్నాడు "గీ దొర్సానింట మొన్న పనికి బోయినపుడు కడుపునిండా బువ్వెట్టింది. అంత కమ్మటి బువ్వ నా జలమలో ఎప్పుడు తిన్లే. అన్నపూర్ణమ్మ తల్లి, దరమాత్మురాలు" అని, నావైపు తిరిగి దండం పెట్టి, "నీ ఇల్లు సల్లగుండాలి. నేను సచ్చిందాకా నిన్ను మరువ. యాది జేస్తా వుంటా" అన్నాడు ముఖమంతా నోరు చేసి నవ్వుతూ.

ఆ నవ్వు, నా స్నేహితురాలు నా మనసుకు చేసిన గాయపుమంటకు పూసిన నవనీతంలా చల్లగా, హాయిగా అన్పించింది!!!

## న్యూజెర్సీ కథల పోటీ నుంచీ సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథల జాబితా

1. ప్రయాణ భారతంలో అనుభూతిపర్వం ... గౌతమి, హైదరాబాద్
2. తలవంపులు అనే సిగ్గుకథ ... పెయ్యేటి రామలక్ష్మి, విజయనగరం
3. పనస చెట్టు ... అరసూర్ శ్యామసుందర్, రామచంద్రపురం
4. మొక్కుబడి ... ఎస్. నూర్ అహ్మద్, హిందూపురం
5. నానిగాడి ముద్దు ... గొల్లపూడి రాజ్యలక్ష్మి, కడప
6. చరమాంకం ... అనామకుడు, మద్రాసు
7. జీవనవేదం ... యాళ్ళ అచ్యుతరామయ్య, హైదరాబాద్
8. అసలు విషయం ... ఐ.ఎస్.వి. శ్రీనివాస్, విశాఖపట్నం
9. స్వార్థం ... మాచిరాజు కామేశ్వరరావు, అనంతపురం
10. తమ్ముడి బదిలీ ... 'సరసి', హైదరాబాద్
11. డ్యూటీ ... సారె రామమోహనరావు, విశాఖపట్నం
12. ముత్యాలదండ ... కె. వరలక్ష్మి, జగ్గంపేట
13. దొరగారి మనసు ... తొత్తడి గణపతిరావు, విశాఖపట్నం
14. అతడు – ఆమె ... సృజన్‌సేన్, తెనాలి
15. చదువురాని తల్లి ... చెంగల్వ రామలక్ష్మి, మచిలీపట్నం
16. బ్లో అవుట్ ... డాక్టర్ పైడిపాల, అమలాపురం
17. పవిత్రద్వేషి ... ఇంద్రగంటి లక్ష్మీనారాయణ, విశాఖపట్నం
18. సామ్యం ... శివల జగన్నాథరావు, అనకాపల్లి
19. తోడయ్యే వయసు ... కోరుకొండ సత్యానంద్, రాజమండ్రి
20. వాళ్ళిద్దరూ ... రమాదేవి జాస్తి, హైదరాబాద్
21 కొత్త రాగం ... పి.ఎస్. లక్ష్మి, విజయనగరం
22. అమ్మని పంచుకుందాం ... కె.వి. నరేందర్, చిల్వకోడూర్
23. పురుషరేఖ ...నిశాపతి, మెదక్
24. జాబిల్లి పుట్టింది ... కొండా కుసుమకుమారి, మచిలీపట్నం
25. ఆడమనసు ... శాంతా సూరవు, నరసన్నపేట
26. అంతశ్శత్రువు ... బెహరా వెంకటసుబ్బారావు, విజయనగరం
27. ఇంక్రిమెంట్ ... ఆర్కాట వెంకటరమణ, గుంతకల్లు
28. మేరాహిమేరా, తేరాభీ మేరా ... సూర్య కళారెడ్డి, నెల్లూరు
29. పాశమా, పారిపో ... జి. అమంత, హైదరాబాద్
30. ఉగాది తెచ్చిన హోం కమింగ్ ... కె.ఆర్.కె. మోహన్, హైదరాబాద్
31. దూరం ... యస్సెమ్మీజ్, కందుకూరు

◆ <u>కార్టూన్‌కు *125* రూపాయిల చొప్పున ఈ క్రింది వారి కార్టూన్లను ఎంపిక చేశాము</u>

1. పవన్
2. వి. వెంకటేశ్వర్లు (ఎక్కలదేవి)
3. తస్నీరు వెంకటేశ్వర్లు (తస్నీరు)
4. కె. దాలినాయుడు (దానా)
5. టి. ఏడుకొండలు (టి. కొండలు)
6. జి. వెంకటేశ్వరరావు (వెంకట్)
7. విజయశ్రీ
8. బాలెం సత్యనారాయణ (బాలెం)
9. పడాల శ్రీనివాసులు (పడాల)
10. టి. అప్పారావు (గౌతమ్)
11. దేవులపల్లి రఘు
12. బి. సుధీర్
13. జి. రాంమోహన్
14. క్షత్రి కిరణ్
15. వి. బావాజి
16. కె.వి. కృష్ణారావు (క్రిష్)
17. వి. ఓంప్రకాష్ (ఓ నావ – కుంచే మురళి)
18. ఎ.వి.కె. కృష్ణమోహన్ (మోహన్)
19. రెంటాల మెహర్ (ఆర్. మెహర్)
20. ఎస్.వి.ఎస్.ఆర్. కృష్ణ (సమయం)

# అణ్వస్త్ర మహాయుగం

పి.వి.జి.

## ఏభై ఏళ్ళక్రితం

అది ఒక సోమవారం
పగలంతా వేడి గాడ్పులు
సంధ్యవేళ కారుమబ్బులు
నాకు తెలిసిన చిన్నతనంలో
మావూరిలో ఒక మామూలు రోజు
జూలై నెల పదహారవతేదీ
ఏభైఏళ్ళక్రితం

ట్రినిటి లో క్రిటికల్‌మాస్
అయిదేళ్లు అతి రహస్యంగా
కష్టపడి పనిచేసిన ఫలితం
లోకహంతకులని ఓడించి
లోకాన్ని రక్షిద్దామని
శ్రమపడిన ప్రజ్ఞావంతులు
లాస్ ఏలమాస్ పటాలం
పనిగట్టుకు సమకూరుస్తోంది
ప్రళయాగ్నికి హోమకుండం
ఏభైఏళ్లక్రితం

భూగోళం యివతలి పక్కన
మావూరు కాలవగట్టున షికారు
రోడ్డుపై దుమ్ము పార్కులో బెంచి
మున్సిపల్ రేడియోలో వార్తలు
వాతావరణం పొడిగా వుంది
ఇంకా వెలుతురుగానే ఉంది
ఏభైఏళ్లక్రితం

భూగోళం అవతలి పక్కన
అగ్గిపుల్ల ముట్టించారు
కుక్కగొడుగు పొగమేఘం
అగ్నిగోళపు టవతారం
భరించరాని చప్పుడు
కళ్ళు మిరుమిట్లు కమ్మాయి
వాతావరణం కల్లోల మైంది
అంతా వెలుతురై వెలిగింది
ప్రళయాణువు భువిని తాకింది
ఏభైఏళ్లక్రితం



## అణుశక్తి ఘటాలు

అణ్వాస్త్రాలనేకమై
బంధించాయి మానవాళిని
సందిగ్ధ విషమావస్థ

నానావిధ నరహంతక
విధ్వంసక బాంబులనేకం
చెంబుసైజు బండిసైజు
రకరకాల షేపుల్లో
స్టాకుచేసి దాచుకున్న
ప్రభుత్వాల మద్దతు
లోకానికి మచ్చతెచ్చె

అణు శక్తి బాంబులు
అనేకవేలు కట్టిన
ప్రభుత్వాల ప్రభావం
పెరిగిన ఈ లోకంలో
బలవత్తర నాయకులు
ప్రకటనలు చేశారు

"పరమాణుశక్తికి
రెక్కలిచ్చే రాకెట్లను
'మార్వ్' చేసాం
'మర్వ్' చేసాం
సబ్‌మెరీన్లు బాంబర్లు
బాలిస్టిక్ మిసిల్స్
అన్నిటికీ అతికించాం
మారణ అణ్వాస్త్రాలు
మమ్మెదిరించే ముఠాలు
నిల్లు ఈ ప్రపంచంలో
మాకున్న మారణాయుధాలే
మీకున్న శాంతి భద్రత
ఇదే న్యూక్లియరు డిటరెన్సు
పరమాణు పరస్పర భద్రత"
సగర్వంగా పలికారు

అణుశక్తిని తనశక్తిగ
కళ్లమేసి కదపగలిగి
సాంకేతిక శాస్త్రీయత
సాధించిన మానవుడు
అహంకారమణచలేక
అనుమానం మానలేక
లో దాగిన దానవుణ్ణి
తరిమిగొట్టి పీడలేక

అణుశక్తి అమ్మవారికి
బజారులో జాతరకట్టి
అణుశక్తి ఘటాలను
నెత్తినెట్టి నాట్యమాడె

## అణుశక్తి బీజాక్షరాలు

సిసిసిఐ, సిత్రిఐ, సిక్యూబ్డ్ఐ
కమాండ్, కంట్రోల్
కమ్యూనికేషన్ ఇంటలిజన్స్
అణ్వస్త్ర గణాధిపతులకు
అత్యవసర ఆధరువులు
అధికారుల ఆధిక్యానికి
కావలసిన బీజాక్షరాలు

సిసిసిఐ సిధం నమః
ఎంత పెద్ద వెలుతురో
ఎంత పెద్ద చప్పుడో
బీజాక్షర ప్రత్యక్షం
మనందరి అదృశ్యం

## మనకు మిగిలే లోకం

పరమాణు గదులపెట్టెలో
పదిలంగా దాచి పెట్టిన
బ్రహ్మరాక్షసి భూతాన్ని
బయటపెట్టి బడాయికొట్టిన
భూలోకపు నరలోకానికి
భవిష్యత్తు భయానక నరకం

ప్రపంచంలో ప్రతివాడికి
పరమాణుబాంబులుంటే
మతి మాలిన లోకానికి



మిగిలిన సన్మానం
శాశ్వత స్మశానంలో
సామూహిక సంహారం

మానవుడే దానవుడై
మారణయంత్రాల మీటలు
మతి మరచి నొక్కి సొక్కితే
మనకు మిగిలే లోకం
మనంలేని భూలోకం

## మానవత్వపు అమానుషత్వం

విజ్ఞాన ప్రణాళిక లెదిగి
సాంకేతిక సంపదలు పెరిగి
శృంగార భోగాల మరిగి
సౌభ్రాత్రం, సౌహార్ద్రం
తరిగిన జీవిత మార్గంలో
మునిగిన మానవత్యం

తనజీవిత సరిహద్దులు
ఇతరుల నుదిటి గీతలు
మెలికలుపడి అల్లుకున్నాయని
తనసంఘం పరసంఘమనే
వివక్షతలు వ్యత్యాసాలు
కల్పిత నిర్మాణాలని
అడ్డుపడే గోడలు కావని
మరచిన మానవత్వం

అర్థంకాని భాషలలో
వ్యర్థమైన భావాలతో
ప్రభుత్వాల భేటీలలో
ఇరుక్కు పోయిన మానవత్వం
చేసుకున్న మహాపాపం
అణ్వాస్త్రాల గిడ్డంగులే.

విజ్ఞానపు గుళికలకి
మారణాస్త్ర ప్రణాళికలకి
మధ్యనున్న సంబంధం
తనకున్న అహంకారమని
తెలుసుకోని మానవత్వానికి
రాబోయే అవతారం
మనకు తగని అమానుషత్వం

# కొత్తగా రెక్కలొచ్చెనా?

పూడిపెద్ది శేషుశర్మ

అర్థరాత్రి ఒంటిగంట అయింది. మూడుగంటలుగా నిద్రరాక అటూ ఇటూ మంచంమీద దొర్లుతోంది మీనాక్షి. ఎంత ప్రయత్నించినా కునుకు పట్టడంలేదు. మర్నాడు ఆదివారం ఉదయాన్నే పనికి పోవాల్సిన అవసరంలేదు. కాని ఉదయం పది లోపల వాళ్లొస్తారు. కనీసం ఏడుకైనా లేచి, ఇడ్లీలు పచ్చడి చేయాలి. రాత్రే సాంబారు, ఖీర్ చేసింది. ఏదైనా కూర, కొంచం ఉప్మా కూడా చే స్తే బాగుంటుంది. కాని ఏంచేయడానికి ఎందుకో మనస్సు పీకుతోంది. ఏదో బెంగ భయం అందోళన.

తను చేస్తున్నపని లోకం ఎంతవరకు ఆమోదిస్తుంది? పూర్వంలా తను తలెత్తుకు తిరగ గలదా? తనకెక్కడిది అంత ధైర్యం? అంత ధైర్యం, చొరవా, చురుకుతనం ఉంటే తను ఈ పరిస్థితుల్లో ఉండేది కాదేమో? ఏమిటో తన ప్రమేయం లేకుండానే తనకు పెళ్లి చేసేరు. ఇల్లు దాటి బయట అడుగు పెడితేనే బెంబేలెత్తిపోయే పల్లెటూరి పిల్ల తను. అలాంటిది తనవ్యక్తిత్వానికి ఏవిధంగానూ అనుకూలంగా లేని ఈ అమెరికాలో అడుగు పెట్టింది, పద్ధెనిమిదో ఏట. అంతే, అప్పటినుండీ, నీళ్లలో నుండి బయట పడ్డ చేపలా అయింది. తన పరిస్థితి. ఈ సంస్కృతికి, పరిసరాలకి అలవాటు పడాలని తను ప్రయత్నం చేసింది. కాని ఏమి సాధించగలచింది తను? గతం తలుచుకుంటూంటే, ఎక్కడలేని దుఃఖం పొల్లుకొచ్చింది మీనాక్షికి.

మీనాక్షి గోవిందయ్యగారి నలుగురు ఆడసంతానంలో పెద్దది. దివిలి అగ్రహారంలో తనకున్న అయిదెకరాల మాగిణీలో, వరి పండించి, ఎలాగో కుటుంబంతో ఈదుకుంటూ వస్తున్నాడు గోవిందయ్య. మగసంతానం కలగక పోతుందా అని నాలుగు సార్లు చూశేడు. కాని అతని కోరికకి భిన్నంగా నాలుగుసార్లూ అమ్మాయిలే పుట్టారు. ఆఖరి సంతానాన్ని కంటూ పురిటిలోనే అలి కన్నుమూయడంతో గోవిందయ్య పని గోరుచుట్టుమీద రోకటిపోటులా తయారయ్యింది. తల్లి పోవడంతో చెల్లెళ్ల సంరక్షణ పదేళ్ల మీనాక్షి మీద పడింది. స్వతహాగా నెమ్మదిగా ఉండే మీనాక్షి, తండ్రికి, చెల్లెళ్లకి అన్నీ అమరుస్తూ తన చదువుమీద అంత శ్రద్ధ చూపించలేక పోయింది. ఇంట్లో ఉన్న విధవ మేనత్త వంటా వార్పు చూసుకున్నా, మిగతా పనులన్నీ తనే చేసుకుంటూ పోయేది మీనాక్షి. అ పల్లెటూళ్లో ఎలాగో పదోక్లాసు పరీక్ష గట్టెక్కించాననిపించి, చదువుకి కాస్తా సున్నా చుట్టింది. చిన్నప్పటినుండి, కుటుంబబాధ్యతనంతా తండ్రితోబాటు మోస్తూ వచ్చిందేమో అందరి ఆడపిల్లల్లా కట్టుకునే భర్త గురించి గాని, తనభావి జీవితంగురించి గాని, కలలు కనలేదు ఆ పిల్ల. తన ధ్యేయం కేవలం తనకుటుంబానికి మూడుపూట్లా అన్నం పెట్టడం తమకనీస అవసరాలన్నీ తీరేటట్టు చూసుకోవడం మాత్రమే. తను పెళ్లిచేసుకుంటే నాన్నకి బోలెడంత ఖర్చు. పైగా తను లేకపోతే ముగ్గురు చెల్లెళ్లని ఎవరు చూసుకుంటారు అనుకునేది ఎప్పుడూ. అందుకే తన పెళ్లిగురించి ఎప్పుడూ ఆలోచించలేదు. అలాంటిది తనకి పద్దెనిమిదో ఏట పెళ్లి చేయాలని తండ్రిఅనుకుంటూ ఉంటే ఏదో ఆందోళనకు గురైంది మీనాక్షి. తన మేనత్త కొడుకు శంకరాన్ని తనని చేసుకోమని తండ్రి అడిగేడన్న సంగతి తెలియదు మీనాక్షికి. శంకరం ఇంజనీరు. చాలా తెలివైన వాడు, పైగా అందగాడు. అతనంటే ఇష్టపడనివారు ఉండరు. అన్నీ ఉన్న శంకరం ఏమీలేని తనని పెళ్లి చేసుకుంటాడంటే ఆశ్చర్యపోయింది మీనాక్షి. కేవలం మేనత్త తనమీద జాలిపడి కొడుకుకి చేసుకుంటోంది అనుకుంది. లేకపోతే, శంకరం ఎన్నడూ తనమీద ఏవిధమైన ఆకర్షణ, ఆసక్తి ఉన్నట్టు ప్రవర్తించలేదు. ఎప్పుడేనా ఇంటికొస్తే , తండ్రినీ, తనమేనత్తని ఎలా పలకరించేవాడో, తనతోనూ అలాగే మాట్లాడేవాడు. అలాంటిది హఠాత్తుగా ఇప్పుడు తనని కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటాడంటే ఇందులో ఏదో ఉంది, అని అనుకుంది మీనాక్షి. ఎలాగో తండ్రి బలవంతంమీద తన పెళ్లి అయిపోయింది శంకరంతో. పెళ్లిలో చాటుగా ఎవరో అన్నమాటలు తన హృదయంలో ముల్లులా గుచ్చుకున్నాయి మీనాక్షికి. శంకరానికి ఎవరో దూరపు చుట్టం ఇంకో ఆవిడతో అంటోంది. "అదేమిటి, అంత అందగాడు, తెలివైన వాడిని, చదువూ, సంధ్యా, రూపూ రేఖా లేని అక్కు పక్షికి ఎలా కట్టబెట్టేరు" అని."మరేం లేదు. వాడు ఎవరినో ప్రేమించాడట. అది కాస్తా బెడిసి కొట్టిందట. తల్లి మేనకోడలి మీద జాలిపడి "ఒరే, నాకోసం చేసుకోరా" అని బతిమాలితే చేసుకొన్నాడు. అంతే" అంది ఇంకో ఆవిడ. నిజమే తనలో ఏ ప్రత్యేకతా లేదు. ఏవిధంగానూ తను శంకరానికి సరిపోదు. ప్రేమించిన అమ్మాయి అందలేదన్న విరక్తిమీద జాలిపడి నన్ను చేసుకున్నాడు బావ. అటువంటి వ్యక్తితోతనమీద ఆధారపడిఉన్న చెల్లెళ్లనందరినీ వదిలి ఏ పట్నంలోనో ఎలాగ బ్రతక గలదు? అని భయపడింది మీనా. కాని తను అనుకున్నదానికి భిన్నంగా శంకరం ఎంతో ఆప్యాయంగా ఉండేవాడు. పెళ్లయిన ఆరునెలలకే అమెరికా వచ్చేసింది మీనా. వచ్చేముందు శంకరం తల్లి మీనాక్షిని దగ్గర కూర్చోబెట్టుకొని పండువిప్పి చేతిలో పెట్టినట్టు చెప్పింది అన్నీ.

"చూడు మీనాక్షీ, నేను ఇలా అన్నానని నువ్వు బాధ పడవద్దు. నీకు చిన్నతనంలోనే తల్లి పోవటంతో చెప్పేవారెవరూ లేరు. నేనిప్పుడు చెప్తున్నాను విను. శంకరంచాలా మంచివాడు. కాని వాడికి కొన్ని కోర్కెలూ, ఆశలూ ఉన్నాయి. తన భార్య ఇలా ఉండాలి. తన సంసారం ఇలా నడవాలి అని మనస్సులో ఉంది వాడికి. వాడి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ నువ్వు సర్దుకు పోతావని నేను ఆశిస్తున్నాను. వాడిది పెద్ద చేయి. మనుషులు కావాలి వాడికి. అందరినీ ఇంటికి పిలవడం, వాళ్లని సంతృప్తి పరచడం, వాడికి మహదానందాన్ని కలిగిస్తుంది. ఇల్లు నీటుగా, ఆధునికంగా ఉండాలి. భార్య, పిల్లలు చక్కగా కళకళలాడుతూ ఉండాలి.

చురుగ్గా నవ్వుతూ, తుళ్లుతూ పనిచేసుకుపోయే వాళ్లంటే వాడికి ఎంతో గౌరవం. నువ్వు అలా లేవనికాదు. కాని లేమిలో పెరిగావు నువ్వు. పైసా ఖర్చుపెట్టాలంటే పది సార్లు ఆలోచించాల్సిన పరిస్థితుల్లో పెరిగావు నువ్వు. కాని ఆ పద్ధతి నువ్వు ఇకముందు సాగించేవంటే శంకరానికి నచ్చక పోవచ్చు. ఇంకోటి, నువ్వు భయం, జంకు తగ్గించుకోవాలి. కాస్త నలుగురితో మాట్లాడడం, చొరవగా ముందుకు పోవడం, ' చక్కగా అలంకరించుకోవడం, ఇవన్నీ నువ్వు అలవాటు చేసుకోవాలి. శంకరం నిన్ను పెళ్లి చేసుకోవడానికి నా వత్తిడి కొంత కారణం. అలా అని నువ్వంటే వాడికి అభిమానం లేదని కాదు. నిజం చెప్పాలంటే వాడికి నువ్వంటే ఎంతో గౌరవం. మీ ఇద్దరూ ఆనందంగా కాపురం చేయాలని నా ఆశ. వాడి మనస్సు కాస్త అర్థం చేసుకొని ప్రవర్తిస్తావు కదూ" అంటూ ప్రాధేయపడుతూ మాట్లాడింది శంకరం తల్లి.

"కేవలం నామీద జాలితో నన్ను పెళ్లిచేసుకున్నాడు. అలాంటి వ్యక్తితో కాపురం చేస్తూ తనకి అనుకూలంగా నా వ్యక్తిత్వాన్ని పూర్తిగా మార్చుకోవాలి. అదెలా సాధ్యం?" అని లోలోనే బాధ పడింది మీనాక్షి.

* * *

అమెరికా వచ్చిన ఏడాదికే పుట్టింది అనిత. శంకరంకి పెద్ద కంపెనీలో మంచి హోదాగల ఉద్యోగం. అతనంటే అందరికీ అభిమానం, గౌరవం. అతన్ని చూస్తూ, అతని భార్యనయినందుకు తను గర్వించాలో లేక అతనితో ఏవిధంగానయినా తులతూగ నందుకు బాధపడాలో తెలిసేది కాదు మీనాక్షికి. మంచి ఇల్లూ, ఇంటినిండా అధునాతనమైన పరికరాలూ, పని మనుష్యులు, ... ఎప్పుడూ దేనికి లోపం లేకుండా ఉండాలనేది శంకరం మనస్తత్వం. అందరికీ అన్నివిధాలుగా సాయం చేస్తాడు. అందరితోనూ స్నేహంగా ఉంటాడు. "వెన్ యు ఆర్ ఇన్ రోమ్ బి లైక్ రోమన్" అంటాడతడు. స్విమ్మింగ్, టెన్నిస్, బౌలింగ్, హైకింగ్, అన్నీ అంటే చాలా ఆసక్తి అతనికి. కాని మీనాక్షి తత్వం పూర్తిగా వ్యతిరేకం. డబ్బుని చాలా జాగ్రత్తగా ఖర్చు పెట్టడమే తెలుసును మీనాక్షికి. ఇంటినిండా సామానులు. పని మనుష్యులు ఉంటే ఎలా ఉంటుందో ఆమె ఎప్పుడూ ఊహించుకోలేదు కూడా. బీరువానిండా వందలకొలదీ చీరలున్నవాళ్లు ఉంటారని ఆమె ఎప్పుడూ ఆలోచించలేదు. పనిమనిషిలా పనిచేయడం తెలుసుగాని, పనిమనుషులచేత ఎలా చేయించుకోవాలో తెలియదు ఆమెకు. పట్టణంలో పుట్టి, ఏలోటూ లేకుండా పెరిగిన శంకరంకి ఈ పాశ్చాత్యదేశంలో ఈ వాతావరణానికి అనుగుణంగా మారడం ఏమీ కష్టంకాదు. కాని మీనాక్షి కూపస్థ మండూకంలా పెరిగింది. నాన్న తప్పితే, వేరే మగపురుగు ఉనికి లేని కుటుంబంలో పెరిగిన తను, ఈ దేశంలో అందరి మగాళ్ల ముందూ డ్రెస్సులు, పేంట్లు, అవీ వేసుకొని ఏంతిరగ గలదు? స్విమ్మింగ్, టెన్నిస్ అవి ఏంనేర్చుకోగలదు? ఎబిసిడిలకి మాత్రమే పరిమితమైన ఇంగ్లీషు తనది. తన భర్తకై అనుకూలంగా ఎలా మారిపోగలదు తను? మొదట్లో నెమ్మదిగా అన్నీ చెప్పేవాడు శంకరం. కాని రాను రానూ అతనిలో ఏదో చికాకు, అసంతృప్తి కనిపించేది మీనాక్షికి. ఎంతనుకున్నా భర్తకి నచ్చేటట్లు చేయడం చేతనయ్యేది కాదు మీనాక్షికి.

మిగతా ఆడవాళ్లందరూ మంచి మంచి నగలు పెట్టుకొని, పార్టీలిస్తూ, హైసొసైటీ లేడీస్‌లా టిప్ టాప్‌గా పోతూ ఉంటే, తనేమో ఎక్కడున్నావు గొంగళీ అంటే, వేసినచోటే ఉన్నా"నంటూ ఇంకా ఒక పల్లెటూరు బైతులా ఉన్నానే అని బాధ పడేది మీనా. కానీ వాళ్లలా మారలేకపోయింది. ఎప్పుడూ ఆనందంగా ఉండే తత్వం శంకరంది. గంభిరంగా ఉంటుందెప్పుడూ మీనాక్షి. ఉన్నప్పుడే ఆనందించాలి అంటాడు శంకరం. రేపటి సంగతి చూచుకోవాలి అంటుంది మీనాక్షి. లోకంతోపాటు మనమూ మారాలంటాడు శంకరం. మనకు నచ్చింది మనం చేద్దాం, ప్రపంచంకోసం మనం బ్రతుకుతామా అంటుంది మీనాక్షి. ప్రపంచం అంతా చుట్టి రావాలంటాడు శంకరం. కడుపులో చల్ల కదలకుండా ఉండడం అలవాటు మీనాక్షికి. ఇంత విభిన్న మనస్తత్వాలు గల మేమిద్దరం కలిసి, ఆనందంగా బ్రతకడం ఎలా అని వాపోయేది మీనాక్షి.

పాప పుట్టినపుడు తన తల్లిపేరు "లక్ష్మి" అని పెట్టాలని అనిపించినా, భర్త చెప్పినట్టు "అనిత" అని పెట్టడానికి అభ్యంతరం పెట్టలేదు మీనాక్షి. కానీ ఏదో వెలితి మనస్సులో ఉండిపోయేది. రాను, రాను ప్రతి విషయంలోనూ వారిద్దరిమధ్య ఘర్షణ మొదలయ్యేది. ఎప్పుడూ పైకి దెబ్బలాడుకునేవారు కాదు. కాని అవతలి వ్యక్తి మనస్సులో ఏముందో గ్రహించుకునేవారు. క్రొత్త ఇంట్లో దిగినపుడు ఇంటినిండా క్రొత్తసామాన్లు కావాలనేవాడు శంకరం. అంత ఖర్చు అనవసరం అనేది మీనా. ఊరుకునేవాడు శంకరం. తనకంపెనీ వాళ్లందరినీ పెద్ద పెద్ద రెస్టారెంట్స్‌లో డిన్నర్‌కి ఏడాదికి ఒకటో రెండో సార్లు తీసుకెళ్లేవాడు శంకరం. మీనానికూడా రమ్మనేవాడు. మొదట్లో వెళ్లేది. ఎందుకో ముళ్లమీద కూర్చున్నట్టుగా అనిపించేది మీనాక్షికి. తరువాత వెళ్లడం మానుకుంది. ఎంత చెప్పినా అత్త చెప్పినట్టు మసులుకోలేక పోతోంది తను. ఎవరైనా అందమైన అమ్మాయి, చలాకీగా, చొరవగా శంకరంతో మాట్లాడుతూ ఉంటే చూసి, ఛీ, శంకరం ఎంత పొరపాటు చేశాడు, అలాంటి భార్య ఉంటే ఎంత హాయిగా ఉండేవాడు అని అనుకునేది మీనాక్షి. అనిత పెద్దవుతున్నకొద్దీ, ఆమె సంరక్షణ భారం అంతా శంకరం మీదే పడింది. అనిత కూడా ఏవిషయంలోనైనా తల్లిని అడగాలంటే జంకుతూ ఉండేది. మెలమెల్లగా ఇంగ్లీషయితే నేర్చుకుంది మీనా గాని తన వేషంలో నైతేనేం, ప్రవర్తనలోనైతేనేం, మార్పుతెచ్చుకోలేకపోయింది. ఒక విధమైన ఉదాసీనత, నిర్లిప్తత పేరుకుపోయింది ఆమెలో.

అనిత అక్షరాలా శంకరం కూతురు. తండ్రిలా అందంగా,ఆకర్షణీయంగా ఉంటుంది. చక్కగా తయారవ్వడం, సినిమాలు చూడడం, టెన్నిస్ ఆడడం, ఇవన్నీ అనితకెంతో ఇష్టం. పైగా స్కూల్లో అందరితో స్నేహం చేస్తుంది. స్నేహితులందరినీ ఇంటికి తీసుకొస్తూ ఉంటుంది. వాళ్లతో చిన్న పిల్లాడిలా కలిసిపోయి ఆడుకుంటాడు శంకరం. వాళ్లతో కలవలేక ఏంచెయ్యాలో తెలియక విడిగా ఉండిపోయేది మీనాక్షి. ఏకారణం వల్లనో అనిత తర్వాత రెండుకాన్పులు పోయిన మీనాక్షికి మళ్లీ పిల్లలు పుట్టలేదు. రోజులు గడిచి పోతున్నాయి. అనిత కాలేజీలో జాయినయినతరువాత శంకరానికి, మీనాక్షికి కనీసం మాట్లాడుకోడానికైనా ఏవిషయమూ ఉండేది కాదు.

ఒకరోజు వాళ్ల స్నేహితుడు కేశవరావుగారింటికి డిన్నర్‌కి వెళ్లారు మీనాక్షి, శంకర్. కేశవరావుగారి చెల్లెలు గ్రీన్ కార్డ్‌మీద ఒక వారంక్రితం ఇండియానుంచి వచ్చిందట. ఆమెను పరిచయం చేద్దామని, కేశవరావుగారి భార్య పద్మ చిన్న పార్టీ ఇచ్చారు. ఉష చాలా కలుపుగోలు మనిషి. ఉస్మానియా యూనివర్సిటీలో సోషియాలజీ పి.హెచ్.డి. చేశారు. ఆవూళ్లో ఏదైనా రిసెర్చి పొజిషన్ దొరుకుతుందేమోని ప్రయత్నిస్తున్నానని చెప్పేరు కేశవరావుగారు. ఈ దేశం వచ్చిన నెల్లాళ్లలోనే ఉష మంచి మంచి డ్రెస్సులు వేసుకొని, చక్కగా కుదురుగా జుత్తు కట్ చేయించుకొని బొమ్మలా తయారయ్యేది. మరీ అందగత్తె కాకపోయినా, ఆమె తయారయ్యే విధానం ఆమె రూపానికి ఎంతో ఆకర్షణ నిచ్చేది. ముప్ఫయి అయిదేళ్ల వయస్సున్నప్పటికీ, చిన్న పిల్లలా చలాకీగా ఉండేది ఉష. ఎప్పుడైనా ఉష ఫోన్ చేసినప్పుడు శంకరం ఫోన్ ఎత్తితే ఇద్దరూ చిన్న పిల్లవాళ్లలా హాయిగా మనస్సు విప్పుకొని మాట్లాడుకొనేవారు. "మీనాగారూ, మీరు మరీ అన్యాయం. మీ ఆయనచేత డబ్బు ఖర్చు పెట్టించుకొని, బొమ్మలా తయారవ్వకుండా, ఆ పాతవేషం ఇంకా ఎన్నాళ్లండీ. మీ అమ్మాయి ఇక్కడ ఎలాగూలేదు టింగురంగా అంటూ క్రొత్తగా పెళ్లయిన జంటలా తిరగండి, మీ ఛాదస్తం, మీరూనూ, బతికున్నప్పుడే అనుభవించాలి." అంటూ మీనాని వెక్కిరిస్తూ ఉండేది ఉష. వచ్చిన మూడు నెలలకే వేరే ఎపార్ట్‌మెంట్ తీసుకొని, స్వంతకారు కొనుక్కొని అమెరికన్ అమ్మాయిలా తయారయింది ఉష. తను ఎందుకు పెళ్లి చేసుకోలేదో ఎవరికి తెలియదు.

కాలేజ్‌నుండి గ్రాడ్యుయేట్ అవగానే అనిత ఒక రోజు తన్క్లాస్‌మేట్ డేవిడ్‌ని పెళ్లిచేసుకుంటానని చెప్పింది. శంకరం కొద్దిగా బాధ పడినా, ఏంచేస్తాం. అని పెళ్లికి ఒప్పేసుకున్నాడు. మీనాక్షి ఏమీ మాట్లాడలేకపోయింది. పెళ్లికి ఏంచెయాలో తెలిసేది కాదు మీనాక్షికి. చాలా మట్టుకు శంకరమే చేసేవాడు. నేనూ సాయంచేస్తానంటూ ఉష శంకరంతో సహా పెళ్లిపనులన్నీ చకచకా చేసుకు పోయేది. అప్పుడు అనిపించింది మీనాక్షికి. వాళ్లిద్దరి మధ్యా ఏదో ఆకర్షణ ఉందేమోనని: "వాళ్లిద్దరినీ వదిలేస్తే ఎంత హాయిగా ఉన్నారూ? శంకరానికి 46 సంవత్సరాలు. తనకి నలభై ఒకటి. ఇంకా కనీసం, పాతిక సంవత్సరాల జీవితం ఉంది. అన్నాళ్లు ఈ సంఘర్షణలతో, మూగవాళ్లలా ఏం బ్రతుకుతాం? తను శంకరం జీవితంలోంచి తప్పుకుంటే? శంకరం ఒప్పుకుంటాడా! ఉహుఁ తనలా ఒప్పుకోడు. కాని మేమిద్దరం కలిసి ఉండడం వల్ల ప్రయోజనమేమిటి. అనిత తన దారిని తను చూసుకుంది.శంకరం కూడా తనదారిని తను చూసుకుంటే మంచిదేమో!" అలా నడిచేవి మీనా ఆలోచనలు. కాని శంకరంతో అలా చెప్పలేక పోయింది. నిజానికి తను శంకరంని వదలి ఉండగలదా? అతను లేకుండా తన బ్రతుకు ఎలా ఉంటుందో ఊహించలేక పోయింది మీనాక్షి.

అయిన ఒక నెల్లాళ్లకి శంకరం "మీనా, నీకు నా అవసరం లేదు. మనం సమాంతరరేఖల వంటి వాళ్లం. ఒకరినొకరు అర్థం చేసుకొని బ్రతకడం మనిద్దరికి చేత కావటంలేదు. నువ్వు బాధ పడతావని నాకు తెలుసు. కాని నేను వేరే దారి చూసుకుంటున్నాను. ఇవిగో డివోర్స్ పేపర్లు. ఈ ఇల్లు, బేంక్‌లోని కేష్ నీపేర వదిలేస్తున్నా నేను శాన్‌ఫ్రాన్సిస్కోకి ట్రాన్స్‌ఫర్ చెయించుకుంటున్నా. అక్కడనేను ఉషని పెళ్లి చేసుకుంటా. నీతో మాట మాత్రానికైనా చెప్పకుండా ఇదంతా ప్లాన్ చేసినందుకు బాధ గా ఉంది నాకు. నువ్వు నన్ను అర్థం చేసుకుంటావని నాకు తెలుసు." మీనాక్షి ముందు పేపర్ల కట్టపడేసి పోయాడు శంకరం. వెక్కి వెక్కి ఏడ్చింది మీనా. శంకరాన్ని తను తప్పు పట్టగలదా? మెల్లిగా తేరుకోడానికి కొన్నాళ్లు పట్టింది. ఎల్లాగో చిన్న ఉద్యోగం సంపాదించింది. అనిత, భర్త జర్మనీ వెళ్లి పోయారు. శంకరం, ఉష కాలిఫోర్నియా వెళ్లిపోయారు. మీనా క్రొత్త జీవితం ప్రారంభించింది. తనతో పని చేస్తున్న సరోజతో స్నేహం కుదిరింది మీనాకి. సరోజ భర్త క్రొత్తగా వచ్చారావూరికి.వాళ్ల సహాయంతో ఇల్లు అమ్మేసి, చిన్న కాండో కొనుక్కుని, ఒంటరి జీవితం గడపసాగింది. ఇండియా వెళ్లి తను ఎవరి ముఖం చూడగలదు? చెల్లెల్లందరికీ ఎలాగో పెండ్లి చేశాడు తండ్రి. ఇంక తనెవరి దగ్గరని ఉంటుంది? ఈ దేశంలోనే ఉండి పోవాలని నిశ్చయించుకుంది మీనాక్షి.

ఉద్యోగంలో చేరిన తరువాత కొంచంకొంచంగా మార్పు రాసాగింది ఆమెలో. సరోజ ప్రభావం వల్ల మంచి చీరలూ, నగలూ కొనుక్కునేది. కొద్దిగా జుత్తు ట్రిమ్ చేసి, అందంగా జడవేసుకొనేది. మేకప్ చేసుకోవడం ఇష్టంలేకపోయినా, ఆఫీసులో పార్టీలకి చక్కగా తయారయ్యేది . ఆకొద్ది మార్పులవల్ల తన రూపులో ఎంత తేడా వచ్చిందో గ్రహించింది మీనా. రాను రాను తనలో భయం పోవడం క్రొత్త ఉత్సాహం రావడం గ్రహించింది. తన పరిధిలో తను ఉండేదేమో సరోజ భర్త మోహన్‌కి కూడా ఆమె అంటే గౌరవం. తనగురించి మీనాక్షి సరోజకి ఏమీ చెప్పలేదు, కాని సరోజకంతా తెలుసు.

ఒకరోజు సాయంత్రం మీనాక్షితో ఏదో మాట్లాడాలని వచ్చింది సరోజ. "మీనాక్షిగారూ, నేను మీదగ్గర చనువు కొద్దీ, ధైర్యంచేసి, ఇది చెప్పదలుచుకున్నా. మీకు ఇష్టంలేకపోతే చెప్పండి. కాని బాధ పడకూడదు. మీకు డివోర్స్ అయి మూడేళ్లయిందని నాకు తెలుసు. మీకు ఇంకా కనీసం ముప్పయి ఏళ్లజీవితం ఉంది అవునా? ఒంటరిగా ముఖ్యంగా ఈ దేశంలో గడపడం దుర్భరం. ఇండియాలో అయితే వీధి గుమ్మంలో కూర్చుంటే కాలక్షేపం అయిపోతుంది. లేదా ఏ గుడికో, ఏ సభలకో, ఏ ఆధ్యాత్మిక ప్రసంగాలకో పోతే కాలక్షేపం, ముక్తి, మోక్షం. కాని ఇక్కడో; సాయంత్రం అయిదు గంటలకి ఇంటికి వస్తే రాత్రి పది వరకూ గోళ్లు గిల్లుకొని కూర్చోవాలంటే ఎంతకష్టమో ఆలోచించండి. పోనీ ఇంట్లో పిల్లలున్నారా, అంటే అదీ లేదు. మీ ఒక్కగానొక్క కూతురా ఆ జర్మనీలో వెళ్లి కూర్చుంది. ఇంతకు ముందు జరిగిపోయిందేదో అయిపోయింది. ఈ మూడేళ్లల్లోనూ, మీలో ఎంతో మార్పు నేను గమనించా. మీకు నచ్చిన వ్యక్తిని, మీ అభిప్రాయాలతో ఏకీభవించిన మనిషిని, మీరెందుకు పెళ్లి చేసుకో కూడదు? " ఉద్రేకంతో చెప్పుకుపోతోంది సరోజ. మీనాక్షికి ఏం చెప్పాలో తెలియలేదు.

"చూడు సరోజా. నువ్వు చిన్న దానివి. నీ భావాలే వేరు. నాకు ముట్లుపోయే వయసొస్తోంది. ఇప్పుడు పెళ్లేమిటి? వేళాకోళం చేస్తున్నావా?" నవ్వుతూ అంది మీనాక్షి.

"నేను నిజంగా చెప్తున్నాను వినండి. నా ఫ్రెండ్ సరళ డిట్రాయిట్‌లో ఉంటుంది. వాళ్లపెదనాన్నగారి కొడుకు శ్రీరామ్ మయామీలోరేడియాలజిస్టు. శ్రీరామ్ భార్య బ్రెస్ట్ కేన్సర్‌తో ఆరేళ్లక్రితం చనిపోయింది. అతని వయస్సు 48 సంవత్సరాలు. కొడుకులిద్దరూ కాలేజీలో చదువుతున్నారు. వాళ్లిద్దరూ తండ్రిని పెళ్లిచేసుకోమని బలవంతం పెడుతున్నారట. ఎవరైనా తెలుసా? అని అతను సరళని అడిగాడుట. సరళ చెప్పేదేమిటంటే అతడు చాలా నెమ్మదిమంచివాడూనూ. ఆర్భాటాలకు పోడట. నిరాడంబరంగా ఉంటాడట. అలాంటి వ్యక్తి కావాలని నాతో చెప్పింది. చెప్పేదేమిటంటే, అతడు వచ్చేవారం ఈ వూరు ఏదో కాన్ఫరెన్సుకి వస్తున్నాడట. మా ఇంటికి వస్తాడు. మీరు ఒప్పుకుంటే గనక, వచ్చే ఆదివారం ఉదయం శ్రీరామ్‌ని మీఇంటికి తీసుకు వస్తాను. మీరిద్దరూ ఒకరితో ఒకరు మాట్లాడుకోండి. మీ ఇద్దరూ ఇష్టపడి, కుదురుతుందంటే పెళ్లిచేసుకోవచ్చు. లేదా నష్టం ఏమీ లేదు. మీరు నో అనకండి. ప్లీజ్" బతిమిలాడింది సరోజ.

"చూడు సరోజా. నాకు జీవితంలో రెండో పెళ్లి గురించి ఆలోచనలేదు. నా వ్యక్తిత్వానికి అది సరిపడదు సరోజా" అంది మీనాక్షి.

"మీనాగారూ, మీరు అంత మరీ కొట్టి పారేయకండి. నేను, మోహన్ బాగా ఆలోచించే మీకు చెప్పడానికి నిశ్చయించుకున్నాం. మీ సంగతంతా శ్రీరామ్‌కి తెలుసు. తెలిసే ఆయన మిమ్మల్ని కలవడానికి ఒప్పుకున్నాడు. పోనీండి కనీసం ఆలోచించండి. ఇంకా వారంరోజులు టైముందిగా. మీరు మనస్సు మార్చుకుంటే నాకు చెప్పండి. ఇక వెళ్తా." నిరుత్సాహంగా లేచి వెళ్లింది సరోజ. సరోజవెళ్లిన తరువాత చాలా ఆలోచించింది మీనాక్షి. తన బ్రతుకుకి గమ్యం ఏమిటి? తన చెల్లెల్లెవరికీ తన అవసరంలేదు. శంకరాన్ని మళ్లి తన జీవితంలో చూడక పోవచ్చు తను. అనిత, భర్త పైదేశంలో ఉన్నారు. పైగా అతను అమెరికన్. వాళ్లకి గాని, వాళ్ల సంతానానికి గాని తన అవసరం ఉటుందని తను అనుకోదు. అలాంటప్పుడు తను ఒంటరిగా ఎన్నాళ్లు గడపగలదు? ఎవరిదారిన వాళ్లు వెళ్లిపోయారు. తనదారి తను చూసుకుంటే తప్పేముంది? విడాకులు, మళ్లీ పెళ్లి ఈ సంఘంలో తరుచూ చూస్తూనే ఉన్నాం. మనదేశంలో మనసంస్కృతిలో పెరిగిన వాళ్లలో కూడా ఎంతో మార్పు కనిపిస్తోంది, ఈ రోజుల్లో. నిజమే! క్రొత్తశతాబ్దంలోకి అడుగు పెడుతున్నాం. ఇంకా ఎన్నాళ్లు పాత పద్ధతులని పట్టుకొని

వేలాడతాం? పరిపరి విధాలుగా పోయాయి ఆమె ఆలోచనలు. చివరికి సరోజతో మాట్లాడింది మీనాక్షి.

"చూడు సరోజా. నాకు పెళ్లిమీద ఏలాంటి ఆపేక్ష లేదు. శరీరకమైన కోర్కెలు ఏనాడూ లేవు. కాని నువ్వు చెప్పినట్టు తోడూ, నీడ కోసం .... ఆలోచిస్తున్నా. నేను శ్రీరామ్ గారితో మాట్లాడతా అంతే! పెళ్లి ప్రస్తావన తేవడం నాకిష్టం లేదు." ఖచ్చితంగా చెప్పింది. తనలో ఎంత మార్పు! ఎటువంటి సంకోచం, సందిగ్ధం లేకుండా తన మనస్సు చెప్పినట్టు నిర్ణయాలను తీసుకో గలుస్తోందిప్పుడు తను. పూర్వం ఉండే సందేహం, సంశయం అంతగా కనిపించటంలేదు తనలో. సరే, ఎలా జరుగు తుందో చూద్దామని నిశ్చయించుకుంది మీనాక్షి. ఆలా ఆలోచనల్లోకి దిగిన మీనాక్షి నిద్రలోకి మెల్లిగా జారుకుంది.

మర్నాడు ఆదివారం. పదిగంటలు కొడుతూ ఉండగా సరోజ, మోహన్ వెనకాల ఇంకో కారులో శ్రీరామ్ దిగారు, మీనాక్షి ఇంటి ముందు. శ్రీరామ్ పెద్ద సుపురద్రూపి కాదు. కొద్దిగా పొట్టిలోకే లెక్క. చామన చాయ రంగు. ముఖంలో గంభిరత. ఏదో వస్తువుని పోగొట్టుకున్నవాడిలా అటూ ఇటూ దిక్కులు చూస్తూ లోపలికి అడుగు పెట్టాడు. సరోజ మీనాక్షిని శ్రీరామ్‌కి పరిచయం చేసినప్పుడు, ఒకరినొకరు సూటిగా కళ్లలోకి చూడలేకపోయారు. ముళ్లమీద కూర్చున్నట్లు ముభావంగా ఉండిపోయారు. కాస్సేపటికి మోహన్, శ్రీరామ్‌ని సంభాషణలోకి దించాడు. ఒకసారి మొదలెట్టిన తరువాత సంకోచంలేకుండా మాట్లాడగలగేడు శ్రీరామ్. ప్రతిమాటను జాగ్రత్తగా ఆలోచించి పైకి అనేవాడు శ్రీరామ్. అదంతా జాగ్రత్తగా గమనించింది మీనాక్షి. కాని పైకి ఒక్కముక్క అనలేక పోయింది. భోజనాలయిన తరువాత బయలుదేరారు సరోజా, మోహన్.

"శ్రీరామ్ గారూ, మీరు కాస్సేపు కూర్చొని రండి. తొందరేమీ లేదు" అని చెప్పి వెళ్లి పోయారు వాళ్లిద్దరూ. ఒంటరిగా శ్రీరామ్‌కి ఎదురుగా కూర్చోవాలంటే ఏదోలా ఉంది మీనాక్షికి. ఏం మాట్లాడాలో తెలియలేదు వాళ్లిద్దరికీ. కాస్సేపయిన తరువాత శ్రీరామే మొదలెట్టాడు సంభాషణ.

"ఆ ఫోటోలో ఉన్నది మీ అమ్మాయా?" అనిత, డేవిడ్‌ల ఫోటో చూపిస్తూ అడిగాడు శ్రీరామ్.

"అవును, మూడేళ్లయింది పెళ్లయి. ఇప్పుడు జర్మనీలో ఉన్నారు వాళ్లు" మెల్లిగా చెప్పింది.

"మీనాక్షిగారూ, సూటిగా ఒక్క మాట అడుగుతాను మిమ్మల్ని. మీ మనస్సులో మాట చెప్పండి. నేను ఇక్కడ ఉండడం మీకు ఇష్టం లేకపోతే చెప్పండి వెళ్లిపోతాను" అన్నాడు శ్రీరామ్. నోటమాటరాక తల అడ్డంగా ఊపింది మీనాక్షి.

"మీనాక్షిగారూ, మీగురించి అంతా మా సరళ చెప్పింది. చూడండి మనం. పెళ్లి, జీవితం గురించి కలలు కనే యుక్త వయస్సులో లేం. కష్టసుఖాలు, ఒడి దుడుకులలో జీవితం గడిపి బాగా అనుభవం సంపాదించిన వాళ్లం. మీకు మొదటిసారి పెళ్లి కుదిరినప్పుడు అందులో మీ ప్రమేయం ఏమీ లేకపోవచ్చు. మీ ఇష్టా యిష్టాలతో పనిలేకుండా మీ జీవితం చాలా మట్టుకు గడిచిపోవచ్చు. కాని ఈనాడు మీ పరిస్థితి వేరు. ఇంకోళ్లగురించి ఆలోచించాల్సిన పనిలేదు మీకు. నేను నాకుగా ఇలాంటి పరిస్థితుల్లోకి దిగుతానని కలలో కూడా అనుకోలేదు. ఏదో చిన్న తనంలో అమ్మనాన్న చెప్పిన అమ్మాయిని కట్టుకున్నాను. నా సంసారం స్వర్గమయం కాకపోయినా, అది ఒక నరకమని విలపించాల్సిన పరిస్థితి నాకు ఎన్నడూ కలగలేదు. ఎలాగో ఒక సంసార పద్ధతికి ఆలవాటు పడ్డా. పిల్లలిద్దరూ పెద్దవాళ్లయ్యారు. విధి వశాత్తు నా భార్య పోయింది. మళ్లీ సంసార లంపటంలోకి దూకటం అవివేకమేమోనని చాలా సార్లు నాకు అనిపించింది. కాని నాకొడుకులిద్దరూ వాళ్లదారిన వాళ్లు పోతున్నారు. నాకు ఈ ఒంటరితనం పనికి రాదని చెబుతున్నారు. ఆలోచించాను. ఎందుకో వాళ్లు చెప్పిన దానిలో నిజం ఉందేమోనని అనిపిస్తోంది. అందుకే ఈ ప్రయత్నం. మీరేమంటారు?" ప్రశ్నార్థకంగా ఆపాడు శ్రీరామ్.

"ఏమిటో నాకంతా అయోమయంగా ఉంది" గొంతు గాద్గదికంగా అయిపోయింది మీనాక్షికి, ఆపుకోలేనంత దుఃఖం వచ్చేసింది. చేతుల్లో ముఖం దాచుకొని వలవలా ఏడ్చింది.

"సారి మీనాక్షి గారూ, మీకు దుఃఖం తెప్పించేను. చూడండి. ఇందులో బలవంతమేమీ లేదు. అయ్యో ముప్ఫయి ఏళ్లి దాటితే పెళ్లవదు ఎలా అని బెంగలేదు. వయస్సు మీరితే అవిటి పిల్లలు పుడతారు ఎలా? అని ఆలోచించాల్సిన అవసరం మనకు లేదు. ప్రస్తుతానికి, మీకిష్టమయితే, మనం స్నేహితులుగా ఉండిపోదాం. మనిద్దరికి నచ్చి, కుదిరితే తర్వాత ఆలోచిద్దాం" బుజ్జగిస్తున్నట్లు అన్నాడు శ్రీరామ్.

"నిజమే! శ్రీరామ్ చెప్పిన దాంట్లో ఎంత నిజముంది! ఇన్నాళ్లకి నా జీవితాన్ని, నా చేతులమీదుగా, నాకు తోచినట్లు మలచుకోడానికి అవకాశం వచ్చింది. నా జీవితాన్ని పంచుకునే వ్యక్తికి, నాకూ పొత్తు కుదురుతుందా, మేమిద్దరం కలిసి అరమరికలు లేకుండా జీవించగలమా అనే ముఖ్యమైన విషయాల గురించి జాగ్రత్తగా ఆలోచించి, ఒక నిర్ణయానికి రావచ్చు. ఇందులో నన్ను వత్తిడి చేసేవారెవరూ లేరు. కాని ఇదంతా చేయగలిగే ధైర్యం తనలో ఉందా? తను అందరిలోనూ తలెత్తుకొని తిరగ్గలదా? ఛ. ఇప్పుడు తనకి పెళ్లి పెడాకులూ ఏమిటి, ఎవరైనా నవ్విపోతారు. ..." అని ఆలోచిస్తోంది మీనాక్షి.

"లోకం ఏమనుకుంటుంది అని ఆలోచిస్తున్నారా? ఆరోజులు పోతున్నాయి మీనాక్షిగారూ. ఈ కాలంలో ముఖ్యంగా ఈ దేశంలో ఇలాటిది కొత్తేమీ కాదు. మనలాంటి వాళ్లు చాలామంది ఉన్నారు. అయినా ఇతరుల సంగతి వదలెయ్యండి. మీరు ముఖ్యంగా సంతృప్తి పరచాల్సింది మీ మనసును. ఆత్మవంచన మట్టుకు చేసుకోకండి. మీకు నచ్చితేనే.... సరే – నేను బయలుదేరతానండి." కుర్చీలో నుండి లేచి నిలబడ్డాడు శ్రీరామ్. అతని మాటల్లో ఏదో చల్లదనం, ఊరట కలిగిస్తున్నట్టుగా అనిపించింది మీనాక్షికి.

"ఒక్కసారి ఉండండి. మొహంకడుక్కుని వస్తా" బాత్‌రూమ్‌లో చల్లని నీళ్లతో మొహం కడుక్కుంటే ఎంతో ప్రశాంతంగా అనిపించింది మీనాక్షికి. తిరిగి వస్తూ "కాఫీ కలపమంటారా?" మొట్టమొదటి సారిగా శ్రీరామ్ కళ్లల్లోకి చూస్తూఅడిగింది.

"ఇస్తే తాగుతా" తిరిగి కుర్చీలో కూర్చుంటూ అన్నాడు శ్రీరామ్. కాఫీ తాగి, బయలుదేరుతున్న శ్రీరామ్‌కి తన ఎడ్రస్, ఫోన్ నంబరు రాసి ఉన్న చిన్న కాగితం అందించింది మీనాక్షి. వెతుకుతున్న వస్తువు దొరికినట్టు, ఆ కాగితాన్ని పదిలంగా తన పర్సులో పెట్టుకొని కారు స్టార్ట్ చేశాడు శ్రీరామ్. అతని కారులోంచి "కొత్తగా రెక్కలొచ్చెనా గూటిలోని గువ్వపిల్లకి" – స్వర్ణకమలంలో పాట సన్నగా వినిపిస్తోంది. గుండెలమీద భారాన్ని ఎవరో కిందికి దింపినట్టనిపించి నిద్ర ఊపుకొస్తూంటే సోఫాలో నడుంవాల్చింది మీనాక్షి.

* * *

# మెఱుపులు: శ్రీ పింగళి లక్ష్మీకాంతం

**వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ**

ఈ మధ్య ఒక సంభాషణక్రమంలో, తెలుగు సారస్వతం మీద మక్కువ ఇగిరిపోని శ్రీ భావరాజు (పరబ్రహ్మ) మూర్తిగారు నన్ను తటాలున అడిగారు, 'మీకు పింగళి లక్ష్మీకాంతంగారు తెలుసునా' అని. 'బాగా తెలుసునండీ' అన్నాను. వారి ప్రశ్న, కలువను సరస్సు నెఱుగుదువా అన్న తీరు.

'అయితే వారిమీద ఒక చిన్నవ్యాసం వ్రాయగలరా, కేవలం మన వాళ్ళకు ఆయనను పరిచయం చేసే దృష్టితో' అన్నారు. నాకు వ్రాయటం వెన్నతో పెట్టిన వ్యసనం కాబట్టి, వెంటనే అంగీకరించాను. తత్ఫలితమే ఈ మెఱుపు.

వారి ఆదేశం పుణ్యమా అని, నేను పూర్తిగా గౌరవించే సారస్వతపుంగవులలో ఒకరైన లక్ష్మీకాంతంగారి మీద నాలుగు హృదయపూర్వకమైన వాక్యాలువ్రాసే అవకాశం కలిగింది. ఒక విధంగా ఇది ప్రయోజికమంటాను. ఎందుకంటే కాలక్రమాన వెనుకటి వ్యక్తులను, సారస్వత రంగంలో ప్రకాశించి అనివార్యమైన అదృశ్యతలోకి అంతర్ధానమైన పెద్దలను గుఱించి – వారి రచనలను చదవటంతప్ప – వ్యక్తులుగా తెలుసుకునే అనుకూల్యాలుకూడా తగ్గిపోతాయి. వడిగా ప్రవహించే ఆ దురదృష్టానికి ఇదొక చిన్నవంతెన వంటిది.

నేను ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 1938లో విద్యార్థిగా చేరాను. నా శాఖ తెలుగు కాదు, కామర్సు. అయినా నాకు అప్పటికే పద్యాలు అల్లే సరదా ఉండేది కాబట్టి, యూనివర్శిటీలో తెలుగు శాఖాధ్యక్షుడుగా ఉన్న లక్ష్మీకాంతంగారిని వెంటనే గుర్తుపట్టాను. ఆయన పొడగరి, రూపరి, మితభాషి, యుక్తశబ్దం యుక్తితో ప్రయోగించగలవక్త, సంభాషణాదక్షుడు. ఆయన జుట్టు అన్నివేళలా ఫాలభాగంమీద ఎగదువ్వినా నిలబడినట్లు ఉండేది. చూడగానే ఎవరా అనిపించే వాలకం మొత్తానికి. (ఇలాంటిదే శ్రీ విశ్వనాధ సత్యనారాయణ గారిది కూడా).

విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి పేరు విన్నవారికి, ఇంకా గుర్తు ఉన్నవారికి, ఆయనకు తెలుగుసారస్వతం మీద ఎంత అభిమానమో తప్పక విదితమవుతుంది. అప్పుడే మొదలుపెట్టబడిన కాలేజీ మాగజైన్‌లోని రచనలలో ఉత్తమమైన దానికి పది రూపాయలు (అని గుర్తు) బహుమానం ఆయన విరాళంచేశారు. డబ్బు కాదు మమ్మల్ని ప్రోత్సహించింది, రెడ్డిగారిచేతిలో ఆ ప్రదానం. ( ఆరోజులలో పది రూపాయలు కూడ తక్కువ కాదు లెండి! మా హాస్టలు బిల్లే 25 రూపాయలకు లోపుగా ఉండేది నెలకు). తొలి సంచికలో నా 'సంయుక్త'కు ప్రియమిత్రుడు రజనీ రచన (బహుశా 'చండీదాసు'కు ఉమ్మడిగా, ప్రథమబహుమానం వచ్చింది. వెంటనే లక్ష్మీకాంతంగారు నా బుజం తట్టి, 'చక్కని పద్యాలు వ్రాయటానికి ఒక్క తెలుగు ఆనర్సులోనే చేరనక్కర లేదోయ్' అన్నారు. ఇది నా గొప్ప చెప్పకోవటానికికాదు, వారి విద్యార్థి వాత్సల్యాన్ని, ప్రతిభ బీజప్రాయంగానైనా ఉన్నదని తనకు అనిపించిన వ్యక్తులను ప్రోత్సహించటంలో వారికున్న సహజ ఆసక్తిని తెలియ పరచటానికి వ్రాశాను.

నా 'సంయుక్త'కథ అంతతో ముగిసిపోలేదు. క్రమంగా ఆ పద్యానాటికను పూర్తి చేస్తే 1943లో. సి.ఆర్.రెడ్డిగారికి చదివి వినిపించాను, ఆ సన్నివేశం నాకు ఎంతగా చిరస్మరణీయమయిందో తెలియ పఱచటానికి ఇది తావు కాదు. ప్రస్తుత సందర్భం ఏమంటే, రెడ్డిగారు నా 'సంయుక్త'కు ఉపోద్ఘాతం వ్రాశారు. వ్రాసి వెంటనే అన్నారు, 'ఇది లక్ష్మీకాంతంగారికి చూపి ప్రచురణ– ఉచితం చేయించుకో.' రెడ్డిగారు 'కవిత్వతత్త్వ విచారము' వ్రాసిన ఉద్దండుడు, 'ముసలమ్మ మరణము', 'నవయామిని' వంటి పద్యకావ్యాలు వ్రాసిన ప్రతిభాశాలి. ఆయన ఈ మాత్రం పీఠిక వ్రాయటం ఏమాత్రం? అయితే లక్ష్మీకాంతంగారి మీద ఆయనకున్న విశ్వాసం, గౌరవం ఆయనను అలా అనిపించింది. లక్ష్మీకాంతంగారు ఎంతో సంతోషంతో ఆ పీఠికను పరిశీలించి నాకు ఇచ్చారు దాదాపు చెక్కు చెదరకుండానే.

నాకు సారస్వతంలో గల ప్రవేశం గమనించి మనస్ఫూర్తిగా ప్రోత్సహించారు లక్ష్మీకాంతంగారు. ఇలా ఎందఱిని చేరదీశారో, నా స్వంతవిషయంలో స్పష్టంగా నిరూపించబడ్డది కాబట్టి అప్రసక్తి కొద్దిగా వివరిస్తాను. 1945 ప్రాంతంలో నేనువ్రాసిన కొన్ని సారస్వతవిమర్శక వ్యాసాలను ఆయన పరిశీలించి, అవన్నీ ఒక పుస్తకంగా వేయమని సలహాయిచ్చారు. స్థానికంగా ఒక ప్రచురణకర్తకూడా దొరికాడు. ఆ పుస్తకానికి శీర్షిక ఏది పెట్టవలెనా అన్న విచారణ వచ్చినప్పుడు, లక్ష్మీకాంతంగారు అన్నారు, 'నీవు ఈ వ్యాసాలలో చేసినదేమిటంటే, కొన్ని గ్రంథాలను తీసుకొని వాటిలోని సౌందర్యం సమీక్షించావు. అందువలన దీనికి 'సౌందర్య సమీక్ష' అన్నపేరు యుక్తంగా వుంటుంది.' దానిలోని మొదటివ్యాసం 'సౌందర నందనం'మీద తరువాతిది 'కన్యాశుల్కం' మీద, మూడవది 'కిన్నెరసాని పాటల' మీద, నాల్గవది 'మృత్యుంజయము' మీద, అయిదవది 'ఆధునిక కవిత్వములో ప్రేమ' అన్న విశాలశీర్షిక క్రింద. వాటి క్రమంకూడా ఆయనే సూచించారు. కావ్యం, నాటకం, గేయం, శతకం అని. విన్న తర్వాత తేలికగానే అనిపిస్తుంది కాని, ఇలాటి సూచనక్రింద ఎంతో ప్రజ్ఞ ఉంటుంది. రసగ్రహణ కొలది అది తేటతెల్లమవుతుంది.

నా 'సౌందర్య సమీక్ష' వారికి ఎంత నచ్చిందంటే అది ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పాఠ్యగ్రంథంగా పెట్టించారు. అటుతర్వాత మిగత దక్షిణాత్య విశ్వ విద్యాలయాలు కొన్నింటిలో అది 'సంయుక్త' పాఠ్యగ్రంథాలయినాయి కొన్నియేళ్ళు.

లక్ష్మీకాంతంగారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1949లో ఉద్యోగ విరమణం చేశారు. తరువాత వారు చేసిన సత్కార్యాలలో ఒకటి ఆల్ ఇండియో రేడియోలో ప్రతి ఆదివారం సంస్కృతం నేర్పటం. ఇది ఎంతో ఆలోచనతోను, పట్టుదలతోను చేసివుండాలి. ఎందుకంటే క్రమంగా తెలుగుమీదనే అపేక్ష తగ్గి మొదలిడిన కాలంలో సంస్కృతం నేర్పటం సాహసంతోకాని అయిన పనికాదు. తెలుగుకు కూడ సంస్కృతప్రవేశం ఎంత ఉపయోగకరమో స్పష్టంగా తెలిసిన లక్ష్మీకాంతంగారు ఆ కార్యక్రమం చాలాదినాలు సాగించారు.

వారు తిరుపతిలో అన్నమాచార్యులమీద పరిశోధనచేసే దినాలలో నేనొకనాడు వారి యింటికి వెళ్ళాను. చక్కగా క్రిందకూర్చుండి, ఎదురుగా చిన్నబల్ల పెట్టుకొని, పూర్వకాలపు పల్లెటూరు విద్యార్థిలాగా వ్రాస్తున్నారు. ఇలాగే అలవాటుగల మఱొక ప్రసిద్ధ వ్యక్తి నాకు తెలిసిన వారిలో ఉన్నారు – శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు.

లక్ష్మీకాంతంగారి లోక వ్యవహారజ్ఞతనుసూచించే ఒక సన్నివేశం తెలియపరుస్తాను. ఆంధ్ర విశ్వ విద్యాలయానికి దగ్గఱలో 'స్పెన్సర్ డౌన్' అన్నప్రదేశంలో ఒక చిన్నస్థలం అమ్మకానికి వచ్చినప్పుడు నేను కొందామా వద్దా అని తికమకపడుతూండగా, ఆయన సలహాయిచ్చారు,

' కొద్దిరోజులలో విశాఖపట్టణంలో ఒక అంగుళం స్థలం దొరకదు' అని. వెంటనే కొన్నాను. ( తెలివి తక్కువగా తరువాత, మరొక స్థలంలో గృహ నిర్మాణ సందర్భంలో పైసలకు ఇబ్బంది అయి, అది అమ్మి వేశాను. నా తెలివితక్కువతనం అంతటితో ఆగలేదు. ఆ కట్టిన యిల్లుకూడా అమ్మాను, విశాఖపట్టణంలో నేలగిరాకీ ప్రసన్నమయ్యే కొద్దిరోజులకు ముందే.)

లక్ష్మీకాంతంగారిని గురించి నా అనుభవంలో తెలిసిన కొన్ని విషయాలు మీకు వినిపించాను, ఆయన వ్యక్తిగా ఎలాంటివాడో అని. ఆయన కవిత్వం గురించి వ్రాయటానికి ఇది తావుకాదు, ఈ వ్యాసం ఉద్దేశ్యమూ కాదు. సూచనప్రాయంగా, శ్రీ కాటూరి వేంకటేశ్వర రావుతో కలిసి వారు వ్రాసిన 'సౌందరనందము' మీద నేను ఏబది యేళ్ళ క్రింద వ్రాసిన విమర్శలోని తుది వాక్యాలతో ఈ వ్యాసం ముగిస్తాను. (ఆ రోజులలో వ్యాకరణయుక్తంగా సారస్వతవిమర్శనలు వ్రాస్తే వెలివేసేవారు కాదు).

"సౌందరనంద' మనగావే ఏదో ద్వ్యయీస్ఫురణ కల్గకమానదు. ఇది ఇర్వ్వరకుచెందినకథ, 'సుందరీ నందులకు.' అంతేకాదు. ఇది వ్రాసినదిర్వ్వరు, శ్రీ లక్ష్మీకాంతవేంకటేశ్వరకవులు, ఇదికృతి యిచ్చినదిర్వ్వరకు శ్రీ తిరుపతివేంకటేశ్వరులకు, ఇంతకును మించి యిది రెండువిధముల ప్రశస్తము; రూపమున కావ్యమయ్యు, ఆత్మలో నాకటతుల్యము. ఇందువర్ణింపబడిన ప్రధానవిషయములును రెండు: సుందరీనందుల ప్రణయకేళీ బౌద్ధధర్మమహత్వము, భౌతిక సుఖమునకు సారథి నిర్మించిన సుందరకావ్యమీ సౌందరనందము. ఇది భావవిషయకముగా, ఆధ్యాత్మికముగా ఇక భాషావిషయకముగానో, పురాతన-అధునాతన కవితారీతుల అద్భుతసమ్మేళనమీ సౌందరనందము. స్వరూపనిర్మాణములలోను, కవితారీతిలోను, సౌందరనందము మేలి కలియిక. ఇదొక గంగాయమునలసమ్మేళనమువంటిది. శ్రీ తిరుపతి వేంకట కవులు త్రొక్కిన కవితామార్గమున సంచరించిన ఈ సోదరకవులు 'నీవిడినట్టి భిక్ష యిది నీకె యొసెంగద మిప్డు విందుగా'నని వినమ్రతతో గురుదక్షిణగా సమర్పించుకొన్న ప్రియనైవేద్యమీ సౌందరనందము.'

లక్ష్మీకాంతంగారిని గురించి పూర్తిగా తెలిసికోదలచినవారు ఇటీవల వారి విద్యార్థులు – ఒక కళా ప్రపూర్ణతోసహా 'రజనీ' – ప్రచురించిన 'రసజ్ఞశిల్పి' అన్న శతజయంతి సంచికను చూడండి. ఇంకా ఉత్సాహం ఉన్నవారు కనీసం వారి 'సౌందర నందము' చదవండి, నా విమర్శన సరసమేమో గమనించండి.

(న్యూజెర్సీ కార్టూను పోటీలలో బహుమతి పొందినది)




* వి. వెంకటేశ్వర్లు (ఎక్కలదేవి) పోస్టు & మండలం రాజాపేట, జిల్లా నల్గొండ-508 105

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**

(609) 627-2228

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES
## (T.I.P.S)
## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# అర్థం – అపార్థం

**బేతనపల్లి బోస్,** Fairlawn, NJ

మోహిని, మోహన్ పార్టీనుండి ఇంటికివచ్చి బెడ్‌లో పడేదానికి రాత్రి ఒంటిగంట అయ్యింది. పార్టీ ఎంతహుషారుగా జరిగిందో అంతకు డబుల్ కోపంగా, పిచ్చిగా, కన్ఫ్యూజింగ్‌గా వున్నారిద్దరు. తిరిగివస్తున్నప్పుడు మౌనం. బెడ్‌లో మౌనం. ఎవరి ఆలోచనల్లోకి వాళ్ళు జారిపోయారు.

మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లాలని ఆశీర్వదించి పెళ్ళిచేశారు పెద్దలు. కాని మూడు అర్థాలు, ఆరు అపార్థాలుగా ఎందుకు అయిపోతుందో మోహిని, మోహన్‌లకు అర్థం కావడంలేదు. అసలుకారణం ఏమయివుంటుందో?...

ఫ్రెండ్ జయలక్ష్మి ఇంటి దగ్గరనుండి పార్టీకి పిలుపు, ఆప్యాయంగా ఆహ్వానం వస్తే, మోహినికి ఉత్సాహం ఉరకలువేస్తుంది. కారు పరుగులుతీస్తుంది. ఉద్యోగరీత్యా దూరంగా వుంటున్న స్నేహితురాళ్ళ మధ్య దూరం అన్నది చాలా చిన్నసమస్య. జయలక్ష్మి వాళ్ళు వుండే స్టేటన్ ఐలండ్‌కి మోహినివుండే పరామస్‌కి 35 మైళ్ళు. అది చాలా దూరం, అని వాళ్ళు ఎప్పుడూ అనుకోలేదు.

మోహన్‌చేసే కొన్నిపనుల్లో, మోహిని మెచ్చుకొనేవి కొన్నివున్నాయి. అందులో డ్రైవింగు వకటి. ఇద్దరికీ డ్రైవింగు లైసెన్సులు వున్నాయి. ఇద్దరూ కల్సి, ఎక్కడికైనా వెళ్ళాల్సినప్పుడు మోహన్ డ్రైవ్ చేస్తాడు. మోహిన్ని ప్రక్కన కూర్చోపెట్టుకుని డ్రైవ్ చెయ్యడం మోహన్‌కి 'మాచో' ఫీలింగు అయితే, మొహినికి అబలగా అతనిమీద ఆధారపడటం హాయిగావుంటుంది. నీట్‌గా తయారయ్యి, హుషారుగా పార్టీకి బయలుదేరారు.

ఆకాశవాణి మోహినీ కేంద్రం అంటూ స్పెషల్‌గా రికార్డుచేసుకొన్న కేసెట్ ఆన్ చేసింది. దూరం తరిగిపోతుంది, మాటలు సాగిపోతున్నాయి. మోహన్ వెనకనే వస్తున్న కారు డ్రైవరు హెడ్ లైట్సు బ్లింక్ చేసి, కొంతసేపటికి ప్రక్క లేన్‌లోకి వచ్చి, ఒక అగ్లీ లుక్ వేసి, మధ్యవేలు చూపించి, స్పీడ్‌గా లాగించుకు వెళ్ళిపోయాడు.

వెనుకనుండి వచ్చిన డ్రైవరు అలా చెయ్యడం చూసిన మోహినికి బ్లడ్‌బాయిల్ అయిపోయింది. హేపీ మూడ్ ఆఫ్ అయిపోయింది. ఎరుపెక్కిన కళ్ళతో మోహన్ వంక చూస్తూ కాస్త ఎగ్రెసివ్‌గా డ్రైవ్ చెయ్యకూడదూ! అని తల గిరుక్కున తిప్పుకొని, బయటకు చూస్తూ ఆలోచనలో పడిపోయింది. చెడు చూడొద్దూ, మాట్లాడవద్దు, వినవద్దు అన్నసూక్తి ప్రకారం ఎంత వద్దనుకొన్నా ఏదో ఒక సెన్సు ద్వారా మెసేజ్ అందుతూనేవుంది. సమయం, సందర్భం బట్టి సంతోషమో, విచారమో, కోపమో, కలిగించికమానవు. ఇప్పుడూ అదే జరిగింది. చిన్నప్పటినుండీ ఎంతో ఏక్టివ్‌గా ఉండేదనీ! చదువు, ఆటల్లోనే కాకుండా ఆర్ట్సులో పాల్గొంటూ, అన్నింటిలో ముందువుంటూ, ఎవ్వరితో ఎప్పుడూ చెప్పించుకోవడం గాని, తప్పు పట్టించుకోవడంగాని జరగ లేదు. కాలేజీ జీవితం ఎంతో థ్రిల్లింగ్‌గా ముగిసింది. కాలేజీ అయిపోగానే వుద్యోగం వచ్చింది. అమెరికాలో తెలుగు బాగా నేర్చుకొంది. అమ్మా నాన్నల మాటప్రకారం, ఇండియా వెళ్ళి, మోహన్‌ని సాంప్రదాయబద్ధంగా పెళ్ళిచేసుకొంది. స్వాతంత్ర్యజీవనానికి నాందిగా అపార్టుమెంటు తీసుకొని, క్రొత్తజీవితం మోహన్‌తో ప్రారంభించింది. ఏమిటో, మొహన్ ఎప్పుడూ, ముడుచుకొన్న నత్తలా వుంటాడు. కవ్వించినట్లు, ఏమి తినాలనుకొంటున్నావు ఈ రోజు? అని అడిగితే, నీ ఇష్టం, నే చూశ్ళేను నీ కష్టం అని చల్లగా వుండిపోతాడు. తన వంట ఎలా లైక్ చేశాడా, ఏమి కామెంటు చేస్తాడా అని ఆత్రంగా ఎదురుచూసే మోహినికి ఎప్పుడూ నిరాశే. నిశ్శబ్దంగా తినేకంటే ఇష్టాఇష్టాలు చెప్పి అడిగి చేయించుకోవాలని మోహిని మనసు కోరుకుంటుంది. చిన్న అనుభూతికి కూడా దూరం అయినట్లో, కరువైనట్లో అనిపిస్తుంది. మోహన్‌తో మాట్లాడినఫ్రెండ్స్, రెలెటివ్స్ మాత్రం, మోహన్ మాటతీరుకో, హుందాప్రవర్తనకో ఇంప్రెస్ అయిపోయి జెంటిల్‌మన్ అని బ్రాండ్‌చేసేశారు. మంచివాడు, నిదానస్తుడు. గొప్పే, అవసరానికి మించిన ఆలోచనలు, భయాలు పప్పు సుద్ద అని మనసులో విసుక్కుంది. అప్పుడప్పుడు చిన్నమార్పుగా, ఈ గెట్‌టుగెదర్స్ బాగానే వుంటాయి అనుకొంటూ ఆలోచన్లు పార్టీవైపు మళ్ళించింది.

నిశ్చలంగావున్న సరస్సులో చిన్నరాయి విసిరినా ప్రకంపనలు కలుగడంతో పాటు, సరస్సు రాయిని కూడా తనలోనే ఇముడ్చుకొంటుంది. మొహన్ మనస్సు కూడా అలాగే వుంది అప్పుడు. అమెరికా వచ్చిన ఈ మూడు మాసాల్లోనే మోహన్‌కి మధ్యవేలు మెసేజ్ గురించి బాగానే తెల్సింది. మోహిని తీక్షదృక్కులు ఒక వైపు, వెనుక డ్రైవరు చేసిన పనికి, ముఖం చిన్నబోయింది. క్షణంలో తేరుకుని ఆలోచనలోపడ్డాడు. 'డిఫెన్సివ్ డ్రైవింగ్ చాప్టర్ ప్రకారం, ఎవ్వరి 10 మైల్సు స్పీడ్‌కి టూ కార్స్ డిస్టెన్స్ సేఫ్టీకుషన్ వుంచుకోవాలి. ముందు కారు సడెన్‌గా ఆగినా, ఆకారుతో క్రాష్ అవకుండా, నీ కారు హాయిగా అపుకొనేందుకు టైమ్ వుంటుంది' మోహన్ డ్రైవ్ చేస్తున్నది టూ లైన్ హైవే. అందులో ఒక లేన్ కన్‌స్ట్రక్షన్‌వల్ల క్లోజ్‌చేశారు. రోడ్ సైన్ ప్రకారం 45 MPH వెళ్ళాలి. అందరూ 55 MPH వెళ్తున్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్‌రూల్ ప్రకారం 10,12 కార్ల దూరం వుంచుకొన్నాడు మోహన్. ముందు కారుకి మోహన్‌కి మధ్య 10,12 కార్ల దూరం చూసిన వెనుక డ్రైవరు మోహన్‌ని పుష్ చేస్తూనేవున్నాడు. మోహన్ చలించలేదు. కన్‌స్ట్రక్షన్ ఎండ్ అన్న బోర్డు రావడం, వెనుక డ్రైవరు ప్రక్క లేన్‌లోకి వచ్చి హడావుడి చేసి వెళ్ళడం జరిగాయి. (స్పీడు లిమిట్స్‌కి మించి డ్రైవ్ చెయ్యడం, టర్న్ లేని చోట టర్న్ చేయడం, కర్వ్ 15 MPH అన్న చోట రేస్‌గా కట్ చెయ్యడం, రెడ్ లైట్స్‌కి ఆపకుండా వెళ్లిపోవడం, రకరకాలుగా 'లా'ని బ్రేక్ చెయ్యడం, మోహన్ రోజూ చూస్తున్నదే, వింటున్నదే. మనిషి స్వేచ్ఛను అరికట్టే 'లా' కొంతమందికి అయినా బాధను కలిగించకమానదు. స్వేచ్ఛను ప్రకటించుకొనే ప్రయత్నమే 'లా బ్రేక్' చెయ్యడం, పట్టుబడడం ఫైన్స్ కట్టుకోవడాలు. అందులో పిచ్చి ఆనందం వుందో, హీరోయిజం వుందో మరి. న్యూయార్కులో రెడ్ లైట్స్ బీట్ చేసే వాళ్ళను గురించి హిడెన్ కెమెరాస్ ఎక్కువ చేస్తున్నారట. ఏటిట్యూడ్స్‌లో మార్పు రావాలని We want hand not finger' అన్న స్లోగన్‌తో పోస్టర్స్ పెట్టిస్తున్నారట. మనిషినడిచే వేగం బట్టి ఆ మనిషి అప్పటి మానసికస్థితిని చెప్పొచ్చు. చేతులు ఆలోచనకి అడ్డంపడితే, వంకర ఆలోచనలతో చేసే ఒంకర టింకర డ్రైవింగువల్ల దండిగా ఏక్సిడెంట్స్ మాత్రం అవుతాయి.) పొరుగింటితో పోటీ పడితే చల్ల కుండ చిల్లి పడిందన్నట్లు. పోయేవాడిని పోనీయకుండా కార్ రేస్‌లో ఓడి పోయినట్లు ఎందుకు మోహిని అంతలా అప్‌సెట్ అయ్యింది మోహన్‌కి అర్థంకాలేదు. (కోపంలో ఆంధ్రులు విశ్వామి

త్రుడివంశానికి చెందినవారని విన్నాడు. మరి వెనుకటి కార్‌లో వైట్ డ్రైవరు దూర్వాసుడివంశానికి చెందిన వాడై వుండొచ్చు. ఎక్కడి ఆంధ్రా! ఎక్కడి అమెరికా! ఏమిటో ఈ కోపం కనెక్షన్!)

ఇలా ఆలోచనలు సాగుతుండగానే, కారు టర్న్‌పైక్ వదలి గోతల్స్ బ్రిడ్జి దాటి స్టాటన్ ఐలెండ్ లోకి ఎంటర్ అయ్యింది. రిచ్‌మండ్ ఎవెన్యూమీద లెఫ్ట్ తీసి, కొంతదూరం వెళ్ళేసరికి దారితప్పినట్లు గ్రహించాడు మోహన్. చిన్న పాయింట్ తెలియదా అని ఇంకొకరి గురించి నవ్వుకొనే బదులు, అసలు కష్టం ఏమిటో కనుక్కొనేదానికి ప్రయత్నిస్తే ఫలితంవుంటుంది. బుర్ర వుపయోగించు నీకే తెలుస్తుంది అనడం కూడా సలహాయే. బాగా టైమ్ వుంటే ఆలోచించి ప్రశ్నకు జవాబు తెలుసుకోవచ్చు. డ్రైవ్ చేస్తున్నప్పుడు తిన్నగా వెళ్ళాలా, కుడి వేపుకా, ఎడమ వేపుకా అన్నది తెలియనప్పుడు కన్‌ఫ్యూజింగ్‌గా వుంటుంది. ఎప్పుడు దారి తప్పినా, మోహిని ఇచ్చే సలహా ఏమిటో మోహన్‌కి తెలుసు. సలహాకాదు మోహన్‌కి కావల్సింది. దారి ఎటు అన్న ప్రశ్నకు జవాబు మాత్రమే. గాస్ స్టేషను దగ్గర ఆపి వెళ్ళాల్సిన అడ్రసు కోసం ఇంక్వయిరీ ప్రారంభించాడు.

హనుమాన్ జంక్షన్ దగ్గర నిలబడి, విజయవాడ ఎటు, ఏలూరు ఎటు, గుడివాడ ఎటు అంటే చిన్న పిల్లాడైనా బాగానే చెబుతాడు అక్కడ. అది ఆంధ్రా మాట. ఇక్కడి పరిస్థితి వేరు. మోహన్ చేస్తున్న పనికి నవ్వాలో కోపగించుకోవాలో తెలియలేదు మోహినికి. రెండు వీధుల అవతలి వీధి పేరేంటి అని అడిగితే చాలామంది చెప్పలేరు. తెలియదు అని భుజాలు ఎగరేసుకు పోతుంటారు. కొంత మందికి తప్పుచెప్పి మిస్‌లీడ్ చేస్తుంటారు. దారి తప్పినప్పుడు మాప్ దగ్గర పెట్టుకు స్టడీచేసి అడ్రసు కనుక్కొనివెళ్తుంది మోహిని. గైడు చేస్తున్న మోహన్‌కి దగ్గరవ్వాలని అనుకొంటే, మోహన్ నీ సహాయం లేకుండానే డ్రైవ్ చెయ్యగలను అన్నట్లు ప్రవర్తించడం మోహన్‌కి డిగ్రేడింగ్‌గా కోపంగా వుంది.

ఇండియన్ పంక్చుయాలిటీ ప్రకారం కాస్త లేటుఅయినా చేరవల్సిన అడ్రసుకు బాగానే చేరారు. జయలక్ష్మి, హస్‌బెండ్ సుధారాం మోహినీ, మోహన్‌లను సాదరంగా ఆహ్వానించి లోపలికి తీసికెళ్ళారు. ఆంధ్ర అందాలు, ప్రపంచంలోని సంతోషాలు ఒక్క ఇంట్లో బంధించిన ట్లుగా వుంది లోపల. పార్టీ వాతావరణంతో ఇల్లు కళకళలాడిపోతుంది. మోహన్‌కి రఘు, మూర్తి, తిరుమల రావు, కృష్ణ, చంద్రశేఖర్, మహేష్ తదితరులకు పరిచయం చేశారు సుధారాం. వాళ్ళ మధ్య చోటు చేసుకుకూర్చొన్నాడు మోహన్. స్నాక్స్ సప్లై చేస్తూ ఏం తీసుకొంటారు అని అడిగాడు సుధారాం. అప్పటికే కొంతమంది ముందు గ్లాసుల్లో డ్రింక్స్ నింపివున్నాయి. నో, థాంక్స్ అంటూ కోక్ తీసుకొన్నాడు. స్నాక్స్ తింటూ సాలోచనగా అందరివైపు చూస్తూ, ఆలోచనల్లోకి వెళ్ళిపోయాడు. ఆల్కహోల్, దాని పరిణామాలు, ఎడిక్షన్, మెంటల్ ప్రాబ్లమ్స్ , సోషల్ ప్రాబ్లమ్స్. వైన్ తీసుకొనేదానికి కూడా మోహన్ ఇష్టపడడు.

ప్రక్కనే లేడీస్ గ్రూప్ లోనుండి మోహిని, మోహన్నే గమనిస్తూ వుంది. పెళ్ళికాక ముందు నుండీ కూడా, తనకు కాబోయే హస్‌బెండ్‌ని లిక్కర్ గ్లాసుతో, మాన్లీగా చూడాలన్న కోర్కె వుంది, మోహినిలో. ఎప్పుడు ఏ రకమైన లిక్కర్సు కమర్షియల్స్ విన్నా అంత లీనంగా వున్న కోర్కె పడగవిప్పుక పైకివస్తుంది. ఈ మధ్య 'హెన్నెసీ' బిల్‌బోర్డు చూసిన దగ్గరినుండీ ఈ చిలిపి కోర్కె అబ్‌సెషన్‌లా అయిపోయింది. పులకింతల కౌగిలి, పారవశ్యపు కౌగిలి. బిల్ బోర్డులో అబ్బాయి కౌగిలిలో, అరమోడ్పు కన్నులతో ముద్దు తీసుకొంటున్న అమ్మాయి తనయితే, పొదివిపట్టుకున్న అబ్బాయి మోహన్ అంతే. భాషకందని భావాలతో ఊహల్లో తేలిపోతుంది. ఆ కల ఇప్పుడు నిజం చేసుకోవలెనన్న కోర్కె కోటిగొంతులతో పిలుస్తున్నట్లు వుంది. ఇంటాక్సికేషన్ బిల్‌బోర్డు ఆర్టులో వుందో, తియ్యని ముద్దులో వుందో, వెచ్చని కౌగిల్లో వుందో, వయస్సులో వుందో తెలుసుకొనే భావోద్రేకంతో మోహన్ దగ్గరకువెళ్ళి, కంపెనీగా తీసుకొంటే బావుం టుంది కదా అన్నట్లు చూసింది. చిరుమందహాసం, చూపుల్లోని సందేశం మోహన్‌కి అందింది. మోహన్ ఇష్టానికి వ్యతిరేకంగా డ్రింక్ తీసుకొనేదానికి ఇష్టంలేక మౌనంగా వుండిపోయాడు. మోహన్ మౌనం స్వర్గంలో వున్న మోహిన్ని కుదిపి వాస్తవం లోకి తీసుకొచ్చినట్లయింది. ఆశాభంగంతో ఒక విధమైన నిర్లిప్తత అవహించింది మోహినిలో.

ఇంతలో రఘుచేతిలో ప్లేయింగుకార్డ్సు రాముడి చేతిలో ధనస్సులా ఎయిర్ ఇండియా వాళ్ళ మహారాజాలావంగి ఆటకు ఆహ్వానిస్తున్నట్లు మోహన్‌వైపు చూస్తూ పార్టీ అంటే—

చిరు నవ్వులకు శ్రీకారం – ఆనందానికి ఆరంగేట్రం
మనమే ఒక కుటుంబం – మనదేలే సంతోషం
సొంత భాషలో భాష్యం – మనసుకే వసంతం
ఆంధ్ర భోజనం బ్రహ్మాండం – జీవుడికే శాంతం

చతుర్ముఖ పారాయణం, వేద పారాయణం
లోకాభిరామాయణం, నారాయణం
ఎడతెగని హాస్యం, పరమ శివుడి చిద్విలాసం
పాపీ చిరాయువు, పార్టీ చిరాయువు

రండీ అంటూ మోహన్ చెయ్యిపట్టుకు తీసుకొనివెళ్ళి కూర్చోపె ట్టాడు. ఆటరాని మూర్తి మోహన్ ఆటను అబ్జర్వ్ చెయ్యడంలో పడ్డారు. కార్డ్సు ఎంత నున్నగా జారిపోతున్నాయో, అంత ఈజీగా లక్ష్మీదేవి కూడా ఒకరి చేతిలోనుండి ఇంకొకరి చేతిలోనికి జారిపో తుంది. గెలిచిన ఆనందం కొందరికి ఒక రకం కిక్కు ఇస్తుంటే, ఓడిన విచారం కొంత మంది పోకెట్టు మీద మరో రకం కిక్కునిస్తుంది. ఆటలో ఫన్ వుంది, పట్టుదల వుంది, ఆనందం వుంది, విచారం వుంది. క్విక్ కాలుక్‌లేషన్, ఫూలిష్ ఏక్షన్‌వుంది. గేమ్‌లో ఎట్రాక్షన్ వుంది. టెన్షన్ వుంది, అటెన్షన్ వుంది. కాలానికి బిగికౌగిలే కళ్ళెం కానవసరం లేదు. పేకాటకుకూడా ఆ గుణంవుంది. ఆకలి నిద్ర గుర్తుకురావు అంటే వింతలేదు. మూర్తి, మోహన్ ఆటనేర్చుకోవడం, జట్టుగా లోకి దిగేయడం జరిగిపోయాయి. కొద్ది సేపట్లో తనను తాను మర్చిపోయాడు మోహన్.

మోహన్‌తో మాట్లాడుతూ, వీలయినంత ఎక్కువ టైమ్ స్పెండు చెయ్యాలనుకొన్న మోహినికి, మోహన్ ఇలా పేకాటలో మునిగిపోవడం నచ్చలేదు. మోహినికి పేకాటమీద ఇష్టం లేదు. మోహన్‌కి పేకాట ఇష్టం అయినట్లేవుండటం, అప్‌సెట్టింగ్‌గా వుంది. ఇంతలో భోజనాలకు పిలుపు వచ్చింది. మోహన్ సరిగ్గా తింటున్నాడా లేదా చూసేదానికి మోహన్ దగ్గరకు వచ్చిన మోహిని, 'పేకాటలో మునిగి పోయే బదులు నన్ను కాస్త పట్టించుకోవచ్చుగా' అంది నెమ్మదిగా. ఎంత నెమ్మదిగా అన్నట్లు వున్నా మాటల్లోని షార్పునెస్ గమనించాడు మోహన్. కాస్త సిగ్గువల్ల, కొత్తవల్ల, పేకాట మజావల్లనో మోహినికి కాస్త దూరంగావుండటం నిజమే కాని మోహిన్ని పట్టించుకోలేదని ఎందుకు అనుకొంటుందో అర్థంకాలేదు.

భోజనాల టైమ్‌లోనూ, డెసర్టు తింటున్నప్పుడు మోహిని చను వుగా అందరి మగవాళ్ళతో మాట్లాడడం, నవ్వడం మోహన్‌కి అదోలావుంది మనసులో. రామాయణం అంతా విని రాముడికి సీత ఏమవుతుంది అంటే, వావివరుసల గురించి ఆరుద్రగారు భక్తులు ఎలా

అనుకొంటే అలా అవుతారని అన్నారే గాని ఖచ్చితంగా ఫలానా అని చెప్పలేదు. రాజపుత్ర వంశాల్లో అన్నా చెల్లెళ్ళ వివాహాలు జరిగినట్లు తెలుస్తుంది. 'వరుస కాదు నా కంటా మనసు వుంటే చాలంట' అని ఈ మధ్య సినిమాపాటకూడా విన్నాడు. ఆడ మగ ఆకర్షణ అనేది సహజం. అది ప్రకృతి నిజం. వావివరుసలు అసహజం. సంఘం కట్టు బాట్లు కల్పితం. ఇలా ఆలోచించుకొంటూపోతున్న మోహన్ అందరితో ఫ్రీగా వుండలేకపోతున్నాడు. అమెరికా సంబంధం అంటే, ఆడపిల్లలు కాస్త అడ్వాన్స్‌గా వుంటారని చెప్పకోగా విన్నాడు. అనుభవంలో మోహిని ఫ్రీనెస్ భరింలేకుండా వున్నాడు. కోపంగా వుంది. ఈర్ష్యగా వుంది. ఏం జరుగుతుందో తెలియని కనఫ్యూజింగ్‌గా వుంది.

మోహన్ ముఖంలో మారుతున్న రంగుల్ని మోహిని గమనిస్తూనే వుంది. మోహన్ ఎందుకలా అయిపోతున్నాడో కొంతవరకే ఊహించింది. అమెరికాలో సంఘభయం కాదు. ఒక విధంగా భార్య భర్తలు స్వేచ్ఛజీవులే, ఒకరి ప్రవర్తన మీద ఇంకొకరి నిఘా వుండదు. నమ్మకమే పునాది. ప్రేమే బంధం. అన్యోన్యంగా హాయిగా సాగాల్సిన జీవితంలో ఈ అపశ్రుతు లేమిటో? మోహినికి ఈ అనుభవాలు చేదుగావున్నాయి. తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఫీల్ అయ్యింది. అవివేకం ముందు నడుస్తుంటే వివేకం వెనుక సీట్ తీసుకోవడంలో వింతేముంది! అంతరాత్మకు మించిన న్యాయస్థానం ఏముంటుంది? పూర్తిగా మౌనం వహించింది మోహిని.

పార్టీ నుండి శలవు తీసుకొని మౌనంగానే ఇల్లు చేరారిద్దరు. మోహన్‌కి జీవితం అంటే ఆనందమో అసంతృప్తో అర్థంకావటంలేదు. సున్నితమైన అనుభవాల్ని అనుభూతులకు తను దూరం అవుతున్నట్లుగా వుంది చదువులోను, వుద్యోగ విషయాల్లోను ఎప్పుడూ విజయమే గాని అపజయం ఎరుగదు. పెళ్ళికి ముందు తనే జీవితం, ఇప్పటి పరిస్థితి, కుటుంబమే జీవితం. కాలేజీ డిగ్రీలు తన మేధస్సుకి సింబల్ అయితే మారీడ్ లైఫ్‌లో ఓనమాలు మొదలయినట్లున్నాయి. సహజీవనంలోవుండే కష్టసుఖాలను అర్థంచేసుకొని సరిదిద్దుకోవల్సింది ఎంతోవుంది. పెళ్ళి చెయ్యడం తల్లితండ్రులబాధ్యత అయితే సంసారం దిద్దుకోవడం పిల్లల బాధ్యత. సంఘం కట్టుబాట్లు, రీతి రివాజులకంటే, సంసారంలో వుండే సుఖం కంటే, మోహన్ వ్యక్తిత్వం, భావోద్రేకాలను అర్థంచేసుకోవడం, అతని దృష్టితో సమస్యలను చూడడం చాలా ముఖ్యం. అతనిలో వుండే బలహీనతలను జయించగలిగే బలాన్ని, స్ఫూర్తిని ఇచ్చి సహజీవనంలో వుండే అసంతృప్తిని తొలగించి ఆనందం అందుకొనేందుకు గట్టి నిర్ణయంచేసుకొంది మోహిని. కొద్ది సేపటికి మోహిని మనసులో ప్రశాంతత చోటుచేసుకొంది.

ధైర్యం, సాహసం, లోతు, ఆలోచన మగలక్షణాలు అన్నారు. ఎంతో కాన్ఫిడెంట్‌గా, కాస్త డిమాండింగ్‌గా, కమాండింగ్‌గా, ఎంతో డైనామిక్‌గా వున్న మోహిని గుఱించే ఆలోచిస్తున్న మోహన్ ఉలిక్కిపడ్డట్టు అయ్యాడు. అంటే మోహిని మగలక్షణాలు వున్న ఆడమనిషైతే, తనేమో సిగ్గు, మొహమాటం, ఒక విధమైన న్యూనత, ఈర్ష్య వున్న ఆడలక్షణాలుగల మగవాడన్నమాట. ఓరగా ప్రక్కనే పడుకొని వున్న మోహిన్ని చూస్తూ, ఎనీవే షి విల్ బి ఎ గ్రేట్ మదర్ టు మై ఛిల్డ్రిన్ అనుకొంటూ, మెచ్చుకోలుగా దగ్గరకు జరిగాడు. మూడంకె వేసుకొని బుంగమూతి పెట్టుకు పడుకొన్న మోహిని బుగ్గమీద సున్నితంగా ముద్దుపెట్టుకొని, పశ్చాత్తాపమూ, ప్రేమ మిళితమైన గొంతుతో అయాం సారీ మోహి, అంటూ మృదువుగా, ఆర్తిగా దగ్గరకు తీసుకొన్నాడు. మీ టూ అంటూ దగ్గరకుజరిగింది. మీలో హార్మొనీ వున్నా లేకపోయినా మా పని మేం చేసుకుపోతాం అన్నట్లు ఇద్దరి హార్మోన్స్ ఫక్కునవ్వాయి.



**F95087101:** Telugu parents invite alliance from broad minded professionally qualified candidates for their daughter, raised and educated in India upto MBBS, thereafter MD in USA, citizen, practicing, 31, 5'4", slim, good looking, innocent divorcee with a child, caste no bar, Reply with biodata to P.O. Box 360705, Strongsville, OH 44136-0012.

**M95085401:** Parents invite correspondence for Engineer son, 26, 5'8", citizen, employed in a fortune 100 company, born in US from professional girls. Caste no bar. Parents, PhDs, continuousUS residents since 1965. Please reply to 7477 Greenfarms Dr. Cincinnati, OH 45224. Ph: (513) 729-1430

Address for Corres: 1-Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

---

## సమస్యాపూరణం:2

దుగ్ధ, స్నిగ్ధ, దగ్ధ, ముగ్ధ పదాలతో ప్రణయకుపిత అయిన నూతన వధువును వర్ణించునప్పుడు......

దుగ్ధ పయోధియై మనసు దోహలమందిన దేహదాహమై
స్నిగ్ధ కపోల రాగరుచి చిత్రిత చిత్ర వివర్ణ వర్ణయై
దగ్ధ మనోరథ ప్రభు రథాంగ శుభాంగ విభంగ భంగియై
ముగ్ధ వసించె శోకజల ముగ్ధరలోచన లోచనాంతయై.

సాధారణంగా స్త్రీని మల్లెపూవుతో, పురుషుణ్ణి భ్రమరంతో పోలుస్తారుకదా. మరి శ్రీశైలంలో తద్విరుద్ధంగా భ్రమరాంబిక, మల్లికార్జునస్వామి కొలువున్నారు., ఈ వైపరీత్యం.....?

అమ్మవారు భ్రమరి అయ్య మల్లీశుడు
సత్యమిదియె వర్ణ వ్యత్యయమయె
సృష్టి ధర్మమందు స్త్రీకుంభి భేదమా
లేదె లేదె చూడచూడ లేదు లేదు!!

— శతావధాని మాడుగుల నాగఫణిశర్మ
*Hyderabad, AP*

న్యూజెర్సీ కథలపోటీలో తృతీయ
బహుమతి 1500 రూపాయలు
పొందిన కథ

# అతడూ... అన్నంముద్దా...



"అమ్మా" కొడుకు పిలిచేడు.

"నాయనా, మల్లేశూ, అన్నం తిందు గాని రామ్మా"

మంగమ్మ చేతి ముద్దలు మల్లేశు గొంతులో ఒక్కొక్కటి దిగి వాడి చిన్ని కడుపులోని ఆకలి ప్రపంచాన్ని తునా తునక[illegible] చేస్తున్నాయి.

"అమ[illegible]ంగమ్మ తల్లీ..."

'ఎవడాడు? ముష్టి అడుక్కుంటూ రోడ్డు మీద వింత ప్రాణిలా దొర్లుతూ బొచ్చెతో, దుబ్బు జుట్టుతో వస్తున్న ఈడికి నా పేరెట్లా తెల్సిందీ' అనుకుంది మంగమ్మ.

అయితే ఆ సంగతి వాడిని అడగలేదు.

"నా కన్న తల్లి పేరు మంగమ్మ తల్లీ... అందుకే ఆ పేరే నా పెదాల మీద ఆడుతూ వుంటాది. చిన్నప్పుడే దూర లోకానికి వెళ్ళిపోయిందమ్మా నాయమ్మ..."

అంత నీరసంలోనూ వివరణ ఇచ్చాడు బిచ్చగాడు.

"రైళ్ళు పట్టాల మీద నడుస్తాయి. మనిషి రోడ్డు మీద నడుస్తాడు. నువ్వేంట్రా రోడ్డు మీద పాకుతున్నావ్?"

"ఆకలికి తట్టుకోలేక పురుగై పుట్టానమ్మా" అన్నాడు సిగ్గుతో తలను భూమిలోకి దించుకుంటూ...

"ఇదిగోరా ఈ అన్నం తిను"

మంగమ్మ వాడికి అన్నం పెట్టింది. అంతలో నిద్దరొచ్చింది. వాళ్ళకున్న చిన్ని అరుగు మీద అలానే నిద్దరోయాడు.

"అమ్మా వాడెవడమ్మా"

మల్లేశు అడిగేడు.

"వాడు బిచ్చగాడ్రా నాయనా... అందర్నీ అడుక్కుంటాడు. మంచి హృదయం కలవాళ్ళు వాణ్ణి ఆదుకుంటారు"

"నేను కూడా అడుక్కుంటానమ్మా"

"తప్పు బాబూ అలా అనకూడదు"

"అడుక్కునేవాళ్ళకి అన్నం పెట్టొచ్చా అమ్మా"

"అడిగినవాళ్ళకి పెట్టాలి..."

మల్లేశు చిన్ని చేతులతో బిచ్చగాణ్ణి లేపుతూ– "ఒరే బిచ్చగాడా– లేవరా లేచి నన్ను అన్నం పెట్టమని అడుగు. పెడతాను..."

మల్లేశు మాటలకు మంగమ్మకు ఆశ్చర్యంతో కూడిన నవ్వు వచ్చింది.

* * *

బిచ్చగాడు ఎప్పటికో లేచాడు.

"అమ్మా– అన్నం పెట్టమ్మా"

మంగమ్మని అడిగేడు.

"లేదురా"

"పెట్టవా తల్లీ..."

"అన్నం పెట్టను... అలా చెట్టు నీడకి పద..."

ఎందుకు? లాంటి ప్రశ్న వాడి కళ్ళల్లో తిరిగింది.

వాడి చూపులో కామమనే ఎర్రటి జీర...

ఆమె కోపంగా చూసింది.

వాడు మొదటి మాటకు వచ్చేడు.

"అమ్మా అన్నం పెట్టమ్మా"

"పదరా... చెట్టు కిందికి..."

ఆ ఇద్దరూ నడుస్తుంటే మల్లేశు అనుసరించేడు.

"ఇప్పుడెలా వుందిరా..."

"చల్లగా వుందమ్మా."

ఒక కాయ కోసి ఇచ్చి తినమంది.

"ఎలా వుందిరా–"

"ఆకలి తీరిపోయిందమ్మా... తాగడానికి నీళ్ళు కావాలి"

బిచ్చగాడు కొత్త కోరికని వెక్కిళ్ళ రూపంలో వెలిబుచ్చుతున్నాడు.

"దాహం తల్లీ.... ఇన్ని నీళ్ళు..."

ఆమె మాట్లాడడం లేదు.

మల్లేశు– నీళ్ళు మింగుతున్నాడు.

"దాహం... దాహం..."

అయినా ఆమె మాట్లాడడం లేదు.

తల్లికి చెవుడెప్పుడొచ్చిందబ్బా అని మల్లేశు ఆశ్చర్యపోయాడు.

"అమ్మా నీళ్ళంట..."

మల్లేశు రికమెండేషనూ అక్కడ దూది పింజలా ఎగిరిపోయింది.

"నీళ్ళివ్వకుండా నన్ను చంపేస్తావా అమ్మా..." గట్టిగా అరిచేడు.

ఆ అరువుకి అటు పది మైళ్ళూ, ఇటు పది మైళ్ళూ దూరాన వున్న ప్రతి చిన్ని నీటి చుక్కా ప్రతిధ్వనించి వుండాలి.

"అదిగో అటు చూడు.."

అడబాల వి.వి. సత్యనారాయణ

చూశాడు.

"వాళ్ళు నీళ్ళను ఎంతో దూరం నుండి మోసుకొస్తున్నారు. వెళ్లు..."

అమ్మ ఆదేశించింది.

వాడు అయోమయంగా అటు వెళ్ళాడు.

నేను కూడా వెళ్తానమ్మా అన్న మల్లేశుని చంకన ఎత్తుకుంది.

"వాడిని వెళ్ళనీరా మల్లేశూ..." అంది.

అందరి చంకల్లోనూ నెత్తుల మీదా కావిళ్ళలోనూ ఒకో బిందెనూ, కుండనూ, అన్నిటిని కలగలిపి అందర్నీ కరిగిస్తూ నీళ్ళకి ప్రార్థించేడు వాడు.



"ఎవరూ ఇవ్వలేదమ్మా"

బిచ్చగాడు ఫిర్యాదు చేశాడు.

"అదిగో ఆ నెత్తిమీద నాలుగైదు ఒకదానిమీద మరొకటి పేర్చుకుని నడవలేక నడుస్తోంది చూడు. అక్కడికెళ్లరా..." అంది.

"వెళ్లేనమ్మా. ఆమె కూడా ఈయలేదు"

మళ్లీ మరో నీరస సమాధానం.

"అలాక్కాదు... ఆమెను కాస్సేపు అనుసరించు... అంటే వెనకాతల నడు..."

"ఏయ్ ఎవర్నువ్వు... అంటూ నన్ను గద్దించిందమ్మా..."

బిచ్చగాడు మళ్లీ తిరిగొచ్చేసేడు.

"అలా క్కాదు. 'నీ నెత్తి మీద అంత భారం వుంది కదా. కొంత బరువు నా నెత్తి మీద పెట్టు' అని అడుగు..."

అలాగే అడిగేడు.

ఆమె అంగీకరించింది...

ఆమె ఇచ్చిన నీళ్ళు త్రాగి మళ్లీ ఎప్పటి చెట్టు కిందికి వచ్చేడు.

"ఏమైందిరా..."

"ఆమె నీళ్లిచ్చిందమ్మా..."

"మంచిది. అలాగే అందరికీ పని చేసి పెట్టు. అన్నీ ఇస్తారు..."

మల్లేశూ... మంగమ్మా ఇంటికి నడిచేరు.

వాడు చెట్టుకిందే ఆలోచిస్తూ వుండిపోయేడు...

* * *

వాడీసారి నిటారుగా నడుస్తూ వచ్చాడు.

"అమ్మగారూ" అన్నాడు.

మల్లేశు వాళ్ళమ్మతో చెప్పాడు.

"నీ గొంతు మారిందిరా."

మంగమ్మ మెచ్చుకుంది.

"నా పేరు కూడా గుర్తొచ్చిందమ్మా"

"అలాగా. భలే..."

"భలే భలే..." మల్లేశు చప్పట్లు కొట్టేడు.

"అందరికీ అన్నీ చేసిపెడుతున్నావా? అలా పెడితేనే ఎవరేనా ఏదేనా పెడతారు..."

గతం మాట తన మాటల్లో గుర్తు చేసింది.

"గంగకు మాత్రమే చేశాను. చేస్తున్నాను. చేసినందుకు ప్రేమ పుట్టిందమ్మా..."

"పెళ్లి పుట్టలేదేంట్రా"

మంగమ్మ నవ్వింది.

మల్లేశు రెండు చేతులూ అమ్మ మెడకు లంకె వేశాడు. వాడి వీపు మీద దబదబా రెండు కొట్టి ముద్దు పెట్టింది. వాడు చేతిలోని కర్రను విరిచాడు. మరిచిపోయిన జేబులోని బెల్లం ముక్కను 'బుగ్గ'కు అందించాడు.

"వస్తానమ్మా"

"నీ పేరేమిట్రా"

"పెద్ద మల్లేశు"

వాడు వెళ్లినవైపే ఆలోచించింది.

చినుకులు దారిని తడుపుతున్నాయి.

"అమ్మా- వానా వానా వల్లప్పా- పాఠం అప్పచెబుతానమ్మా"

"ఇంటికెళ్లేక-"

మంగమ్మా- మల్లేశూ చినుకులై కురుస్తూ ఇంటికి చేరుకున్నారు.

* * *

"అమ్మా"

మల్లేశు గొంతులో "గంగ" గొంతూ మిళితమై పలికింది.

"పెళ్లి చేసుకున్నార్రా మీ ఇద్దరూ..."

మంగమ్మకు వయస్సు కాస్త ఎక్కువైనా గొంతు బానే పలికింది.

"అవునమ్మా- ఇదుగో- ఈడు నా కొడుకు."

అని చేతిలో పెట్టాడు.

మల్లేశు వాడి వంక కాస్త గర్వంగానూ కాస్త ఆదోలానూ చూస్తూ మొత్తానికి పరిశీలిస్తున్నాడు.

"ఈడు నీ కొడుకేనమ్మా..."

"ఏమిట్రా..."

"అదంతేనమ్మా. ఇది నా మొదటి ప్రసాదం... నువ్వే తీసుకో. ఆ రోజున అన్నం ముద్ద పెట్టి వదిలెయ్యలేదు. చెట్టుకాడికి తీసుకెళ్ళి ప్రకృతికి అర్థం చెప్పేవు... నీళ్ళ బిందెల మధ్యకు వదలి సహకారానికి అలవాటు చేసి ప్రేమ అంత ఎత్తు పెంచావు. పెళ్లి అయి ఇప్పుడు బిడ్డకి తండ్రినీ అయ్యాను. బ్రతుక్కి అర్థం చెప్పిన నీకు నా రక్తాన్ని మ్మా.

"వీడికి నువ్వేమీ చెయ్యొద్దు. అసలు నువ్వేమీ చెయ్యొద్దు. అన్నీ ఈడే చేస్తాడు. వాడి కడుపుకు ఇంత అన్నం పెట్టు చాలమ్మా" అంటూ సజల నయనాలతో చేతులు జోడించాడు.

గంగా నమస్కరించింది.

మంగమ్మ కళ్ళూ వర్షించాయి.

ఒక చెయ్యి ఎత్తుగా మల్లేశు చేతి మీద వేసి రెండో చే ఆ పసిబిడ్డ తల నిమురుతుంటే దేవతలు కూడా 'మాతృదేవోభవ...' అనుకుని తృప్తిగా కళ్ళుమూసుకున్నారు. ☆



డాక్టర్ సి. నారాయణరెడ్డి

# పాటలో ఏముంది నా మాటలో ఏముంది

కొన్ని యుగళగీతాల్లో ఆంగిక సాత్వికాభినయాలను ప్రవేశపెట్టినా, ప్రత్యేకించి శాస్త్రీయ నృత్య గీత సన్నివేశాలను కల్పించిన సందర్భాలు కొన్ని చిత్రాల్లో వుంటాయి. 1966, 67 సంవత్సరాల్లో నేను రాసిన అలాంటి మూడు నృత్యప్రధాన గీతాలను ఈ పుటల వేదికపైన ప్రదర్శిస్తాను.

శ్రీ సి.యస్.రావు దర్శకత్వంలో యు. విశ్వేశ్వరరావుగారు నిర్మించిన 'కంచుకోట' చిత్రంలో ఇద్దరు నర్తకీమణులపైన చిత్రీకరించిన నృత్యగీతం రాశాను. అప్పటికి విశ్వేశ్వరరావుగారు నిర్మాతగానే వున్నా, చిత్రకథా రచనలో, స్వరకల్పనలో అభిరుచి, అభినివేశం వున్న భావుకులు. సి.యస్.రావుగారు సినీ కళారంగంలోని అన్ని కోణాలను క్షుణ్ణంగా ఎరిగినవారు. శ్రీ యన్.టి.ఆర్. కథానాయకుడిగా నిర్మించిన 'కంచుకోట' చిత్రంలో మహారాజు పాత్రధారి పితామహనటులు శ్రీ చిత్తూరు నాగయ్యగారు. రాజుగారి సోదరుని పాత్ర ధరించినవారు ప్రముఖ కన్నడ నటులు శ్రీ ఉదయకుమార్.

ఆస్థానంలో ఈ ఇరువురి సమక్షంలో రాజనర్తకి, మరో నర్తకి అభినయించే గీతమిది. అయితే ఇది కేవలం వినోదార్థం కల్పించింది కాదు. ధర్మనిరతితో రాజ్యపాలనం చేసే ఆ మహారాజు వ్యక్తిత్వాన్ని, అతి రసికతతో శ్రుతిమించిన చేష్టలు చేసే ఆ రాజసోదరుని ప్రవృత్తిని ఆ గీతంలో చిత్రించాలి. ఆ ఉభయ పాత్రల శీలావిష్కరణం, ప్రేక్షక మనోరంజనం దృష్టిలో పెట్టుకుని ఆ నృత్యగీతాన్ని విరచించాను.

సుశీల, జానకి దీటుగా, ధాటిగా పాడిన ఆ పాటను స్వరపరిచింది శ్రీ కె.వి. మహదేవన్. మహాదేవన్‌గారు నేను ఆ పాట రాసేటప్పుడు అస్వస్థంగా వున్నారు. వారికి సమర్థ సహాయకులుగా వున్న సంగీత రచనా కోవిదులు శ్రీ పుహళేందికి నేను రాసిన ఆ గీతం వినిపించి, అందులో పాటించవలసిన సూక్ష్మాంశాలను వివరించి హైదరాబాదుకు వచ్చేశాను. నేను ఎదుట లేనప్పుడు రూపొందిన ఆ గీతం కొన్నేళ్లపాటుగా సంగీత నాట్యకళాప్రవీణులను అపారంగా అలరించింది. ఇంతకూ ఆ పాట పల్లవి? ఇదిగో మీ ముందు కదులుతున్నది – ఇలా –

"సరిలేరు నీ కెవ్వరు –
నరపాల సుధాకర
సరిలేరు నీ కెవ్వరు!
సురవైభవాన – భా
సుర- కీర్తిలోన"

ఇది రాజనర్తకి పాడే పల్లవి. మరి మరో నర్తకి పలికింది. అదిగో – ఇదే

"సరిలేరు నీ కెవ్వరు –
రతిరాజ సుందర
సరిలేరు నీ కెవ్వరు!
సిరిలోన గానీ – మగ
సిరిలోన గానీ"

మొదటి పల్లవి మహారాజునుద్దేశించింది. రెండో పల్లవి ఆ రాజానుజుణ్ణి సంబోధించింది. "సరిలేరు నీ కెవ్వరు" అనేది ఇద్దరికీ వర్తించింది. ఇద్దరూ అసమానులే. దేంట్లో? అక్కడే వుంది తేడా. పెద్దాయన సురవైభవంలో, భాసుర కీర్తిలో. చిన్నాయన సిరిలో, మగసిరిలో. ఆయన నరపాల సుధాకరుడు. అంటే పల్లవి ధర్మప్రభువు. ఈయన రతిరాజ సుందరుడు. అంటే రసికశిరోమణి. చరణాల్లో కూడా ఆ ఉభయపాత్రల ప్రవృత్తులను మరింత వివరంగా వర్ణించాను. మొదటి ప్రభువును గురించి ఇలా అభివర్ణిస్తుంది రాజనర్తకి –

"ప్రజలను నీ కంటి పాపలుగా
కాచి
పరరాజు లదరంగ కరవాలమును
దూసి
శాంతిని వెలయించి – మంచిని
వెలిగించి
జగతిని లాలించి పాలించినావు."

రెండో ప్రభువును గురించి ఇలా పలుకు వినుకులను చిలుకుతుంది ఆ మరో నర్తకి.

"మరుడే తొందరచేయ విరిబోణులను గూడి
మధువే పొంగులువార మనసార
తూగాడి
నవ్వులు చిలికించి – మువ్వలు
పలికించి
యవ్వన వీణలు కవ్వించినావు"

ఒకరు పరరాజ శిక్షకులు, ప్రజారక్షకులూ అయితే, మరొకరు మరులెత్తి మధువెత్తి యవ్వన వీణలు కవ్వించినవారు. తరువాతి చరణం ఒకటి సంస్కృత పదగుంభితంగా సాగితే, మరొకటి తేటతేట తెలుగు మాటల్లో జాలువారింది. ఇవే ఆ ఉభయ చరణాలు –

"రాజభోజ రవి తేజ దాన జిత
కల్పభూజ జోహార్
వీటుగుల్కు సుమకోటి తేనెలా
నేటి తేటి జోహార్"

ఈ రెండు పాదాలు ద్రుత గతిలో కరవళ్ళు తొక్కాయి ఆ నర్తకీద్వయం లాగే. కళ్యాణి రాగంలో కమనీయంగా అవతరించిన ఈ గీతం సాధారణ నృత్య గీతాల్లా కాకుండా పల్లవిలోనే రాగపరంగా విలక్షణతను సంతరించుకుంది. అసలు పాట ఎత్తుగడలోనే "సరిలేరు నీ కెవ్వరు" అని పై స్థాయిలో అనడం ఆ ఇరువురి అసదృశత్వానికి కలిగించిన చతురాభివ్యక్తి. అలాగే మొదటి రెండు చరణాల్లో 'మెలొడీ' ప్రధానంగా కట్టిన బాణీ "రాజభోజ" మంచి నాలుగు పంక్తుల వరకు తురంగ ధాటితో కదను తొక్కడం సన్నివేశ చారిమకు మారాకు హత్తినట్టయింది. ఈ పాటలోని "సరిలేరు నీకెవ్వరు" అనే మొదటి పంక్తి తదనంతర కాలంలో పత్రికల్లో ఘనకార్యాలను చేసేవాళ్ళను ఉద్దేశించి రాసేటప్పుడు శీర్షికగా మారడం గమనించదగిన అంశం. కళ్యాణి రాగంలోని అన్ని అంచులను అందంగా స్పృశించిన ఈ నృత్యగీతం ఆ కోవకు చెందిన నృత్యగీతాల్లో గణనీయమైందిగా భావిస్తున్నాను.

1966లో శ్రీ గుమ్మడి కథానాయకుడిగా వెలువడిన కొత్త "భక్త పోతన"లో సింగభూపాలుని ఆస్థాన నర్తకి భోగినిపైన చిత్రించిన నృత్యగీతం రాశాను. "సరిలేరు నీ కెవ్వరు" గీతానికి నృత్య దర్శకుడు చిన్ని, సంపత్ పాత్రోచిత అభినయాన్ని సమకూర్చినట్టే, ఈ గీతానికి ప్రముఖ కూచిపూడి నృత్యదర్శకులు శ్రీ పసుమర్తి కృష్ణమూర్తి అందమైన అభినయ గంధం అలదిచూపారు. శ్రీ రామినీడు దర్శకత్వంలో రూపొందిన ఆ చిత్రంలో కాఫీ రాగంలో జావళి కోవలో నేను రాసిన ఆ నృత్యగీతాన్ని పాడింది శ్రీమతి యస్. జానకి. పల్లవి ఇది –

"అందెలు పలికెనులే –
ఔరా
ఇందరు రసికులు ముందర
నిలువగ"

రాగంలో తొలి అలను ప్రసరించిన ఈ గీతం ఆ రాజనర్తకి నర్తనాతిశయానికి సంకేతం. తనకు ప్రియస్థానంలో వున్న జనప్రియ భూపాలుడు అందుకు ఊతం. అందుకే ఆ స్వాతిశయం అటు అప్సరసలదాకా, ఇటు రామయ్య అర్ధాంగి దాకా తరగెత్తింది. ఆ చరణం ఇది –

"నందన వీధుల నటియించే సుర
చందన గంధులు పందెము
వేయగ
మందిరమున శ్రీరామచంద్రుని
సందిట వెలసిన జానకి మురియగ
అందెలు పలికెనులే"

తన నృత్యం రక్తికీ, భక్తికీ రమణీయ సేతువని నర్తకి ఆత్మసత్యయం. ఎదురుగా శ్రీనాథ పోతనలున్నారు. రాజగద్దెపై సర్వజ్ఞ సింగనామధేయుడున్నాడు. ఆ సమ్మిశ్ర పారవశ్యంలో ఉబికింది రెండో చరణం–

"మంద హాసములు చిందెను కవి
రాజు
మంజు హాసములు చిలికెను
మహరాజు
మధుర భాగవత సుధ లొలికించిన

"మహనీయుడు దీవనలందించగ
అందెలు పలికెనులే"

శృంగారనైషధ కర్త, "కవిరాజ" బిరుద భర్త శ్రీనాథుడు చిందేవి మంద హాసాలే కదా! మరి పోతన్న చిరునవ్వులు చిలకలేదా? లేదు. ఆ భక్తకవి ఆ రాశిలోనివాడు కాదు. ఆయన ఆంధ్ర భాగవత రూపకర్త. అందుకే దీవెనలందించాడు. కవిరాజుకూ, మహారాజుకూ ఒక్కొక్క పంక్తి కూర్చి పోతన్నకు రెండు పంక్తులు కూర్చడం ఈ చిత్రానికి అతడు కథానాయకుడు అనే అంశాన్ని వ్యంజింపజేయడం కోసమే. పల్లవి, రెండు చరణాలు అసమాపక క్రియలతో పూర్తి అయి "అందెలు పలికెనులే" అనే తొలి పాదంతో అనువదింపబడడం ఈ గీతంలోని సాహిత్య పరమైన ప్రత్యేకాంశం. రాగప్రవృద్ధంగా, రససిద్ధంగా ఈ గీతానికి బాణీ సమకూర్చిన రాజేశ్వరరావుగారు తమ సహజ చమత్కార, పారీణ ధోరణిలో నన్ను చూసి ఓ కొనమెరుపు విసిరారు – "బాగుంది సార్! అబ్బ! ఎన్ని ప్రాసలు. అందునా "ద" ప్రాసలు చేర్చి రాశారు పాటను. భేష్!" ఆయన కన్ను అర్థాన్ని ఓరగా పెట్టి శబ్దంపైన పడిందని నా కర్థమైంది. సుమారు పది బిందుపూర్వక 'ద'కారాలు ప్రాసాను ప్రాసలుగా, సునాయాసంగా ఆశుధోరణిలో ప్రయోగించిన నా పదజాలంలోని కిటుకును ఆయన పట్టుకున్నారని అట్టే తెలిసిపోయింది. ఏం చేస్తాను? అరమోడ్పు కళ్ళతో ఓ 'మందహాసం' చిందాను కృతజ్ఞతాపూర్వకంగా.

ఆ ప్రాంతంలోనే నేను రాసిన మరో నృత్యగీతం "భామా విజయం" చిత్రంలోనిది. చలనచిత్ర రంగంలో అప్పటికి గాంగేయ పదవిలో వున్న శ్రీ సి. పుల్లయ్యగారు ఆ చిత్రదర్శకులు. శ్రీ టి.వి. రాజు సంగీత దర్శకులు. నా బాల్యంలో కరీంనగరంలో హైస్కూలు విద్యార్థిగా వున్నప్పుడు నాలుగైదుసార్లు తనివితీరా చూసిన హిట్ చిత్రం "గొల్లభామ"కు రూపాంతరం ఇది. యన్.టి.ఆర్., దేవికలు కథానాయకనాయికలుగా వున్న ఈ చిత్రంలో నాయకుడు తాను మరులుగొన్న మోహినిని సంభావిస్తూ తన్మయావస్థలో పాడిన గీతమది. 'మోహిని' పాత్రలో ప్రముఖ నటి, నర్తకి యల్. విజయలక్ష్మి ఉన్నట్టు గుర్తు. కీంవలాస్ రాగంలో శాస్త్రీయ రుతిలో, గంభీర గతిలో సాగిన ఆ గీతం పల్లవి ఇది –

"భువన మోహినీ –
అవధిలేని యుగయుగాల
అమృత వాహినీ"

సందేహం లేదు. ఆ మోహిని అక్షరాలా అప్సరోభామినే. అందుకే పల్లవితోపాటు చరణాలన్నిటినీ తెలుగు పలుకు సోకని సంస్కృత సమాసాలతో గుంఫించి గీత గాంభీర్యాన్ని పెంచాను. నాయకుడు సురతరుణిని వర్ణిస్తున్నాడు కాబట్టి అలా సుందర సమాస బంధురంగా రాస్తే సముచితంగా వుంటుందని అప్పటి నా భావన. మొదటి చరణం ఇది –

"నీల నీల కుంతలా – వి
లోల మృదుల చేలాంచలా
తరళతరళ భావ గగన
సురభిళ నవచంచలా
మధుర మధుర హాసినీ
మదన హృదయ వాసినీ"

నీల కుంతల చేలాంచల వర్ణనలతోపాటు 'పరిమళించిన మెరుపుతీగ' అని వర్ణించడం కవితాపరంగా కొత్త జిలుగే. అలాగే 'మన్మథుని హృదయంలో నివసించేదానా' అన్న భావన కూడా నవ్యతా స్పర్శ వున్నదే. రెండో చరణంలో కూడా పద భావపరంగా ఈ స్థాయినే పాటించాను –

"మదమరాళ గామినీ
మంజుల మధు యామినీ
ఝుళం ఝుళిత మణినూపుర
లలిత లయ విలాసినీ
రాగతాళ భావ రంజనీ!"

ఈ చరణంలో ఆ మోహినిని "మధుయామిని" – అంటే వసంత రాత్రి అనడం కొత్త తలపు కులుకే. "లయ విలాసిని" అనే పదబంధం కూడా నూతన భావగమకం కలిగిందే.

ఎవరు తీర్చిదిద్దిన చిత్రాలను నా పసితనంలో చూసి పరవశించానో, ఆ చలన చిత్ర ప్రపితామహులు శ్రీ పుల్లయ్యగారు ఈ చిత్రంలో నేను రాసిన మొత్తం ఎనిమిది పాటలను ఆమోదించడం, ప్రత్యేకించి ఈ నృత్య గీతాన్ని "చాలా బాగుందండీ" అని మెచ్చుకోవడమంటే నాకు వంద మనసులతో ఆశీస్సులిచ్చుకోవడమే కదా! ◐


# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**
(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**
(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**
(201) 777-9595

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

# ఖనిజాలు, ఖనిజలవణాలు

వేమూరి వేంకటేశ్వరరావు,

మన శరీరం బరువు సగటున నూరు కిలోలు అనుకుందాం. అందులో తొంభయి ఆరు కిలోల ప్రాప్తికి ఉదజని (హైడ్రొజన్), ఆమ్లజని (ఆక్సిజన్), నత్రజని (నైట్రొజన్), కర్బనం (కార్బన్), అనే నాలుగు మూలకాలే తూగుతాయి. మిగిలిన నాలుగు కిలోల మేరకి తూగే మూలకాలు అన్నిటినీ గుత్తగుచ్చి ఖనిజాలు (మినరల్స్) అని కాని ఖనిజ లవణాలు (మినరల్ సాల్ట్స్) అని కాని పిలుస్తారు.

మన ఆరోగ్యానికి విటమినులు ఎంత ముఖ్యమో, ఖనిజాలు కూడ అంతే ముఖ్యం. నిజానికి విటమినులు, అజములు (ఎంజైములు), హార్మోనులు, మొదలయిన రసాయనాల తయారీకి ఈ ఖనిజాలు అత్యవసరం. ఈ దృక్కోణం నుండి చూస్తే ఖనిజాలు విటమినుల కంటె ముఖ్యమేమోనని అనిపిస్తుంది. ఎముకలు, దంతాలు సరిగ్గా తయారవడానికీ, గుండె సరిగ్గా కొట్టుకోవడానికీ, తిన్నతిండ సరిగ్గా అరగడానికీ ఈ ఖనిజాల తోడు కావాలి. వీటి మోతాదు ఎక్కువయినా, తక్కువయినా సరే గుండె జబ్బు, మధుమూత్రవ్యాధి, రక్తపు పోటు, కేన్సరు వంటి జబ్బులు వచ్చే సావకాశం ఉంది.

మన శరీరానికి కావలసిన ఖనిజ లవణాలు అన్నీ భూమిలో దొరుకుతాయి. భూమిలోంచి మొక్కలలోకి, అక్కడనుండి, జంతువుల శరీరాల్లోకి, మన శరీరంలోకీ చేరతాయి. పైన చెప్పిన నాలుగూ కాకుండా, ప్రకృతిలో ఇంకా వంద మూలకాలు (ఎలిమెంటులు) ఉన్నాయి. వీటిల్లో మన శరీరానికి అతి ముఖ్యంగా కావలసినవి ఇరవైరెండు. ఈ ఇరవైరెండింటిలో ఏడు పెద్ద పెద్ద మోతాదుల్లోనే ఉంటాయి. వాటి పేర్లు ఇవి: ఖటికం (కేల్సియం), హరింతం (క్లోరీన్), మెగ్నీసియం, భాస్వరం (ఫోస్వరస్), పొటాసియం, సోడియం, గంధకం (సల్ఫర్). పెద్ద మోతాదంటే, శరీరంలో ఒకొక్క మూలకం దరిదాపు అర కిలో దాటి తూగే అవకాశం ఉంది. మిగిలిన పదిహేను మూలకాలు అతి స్వల్పమైన మోతాదులో మాత్రమే మన శరీరంలో ఉంటాయి. ఈ పదిహేనూ మన ఆరోగ్య రక్షణకి అవసరమని తెలిసింది కాని ఇవి మన ఆరోగ్యాన్ని ఎలా కాపాడుతున్నాయో ఇంకా కూలంకషంగా అర్థం కాలేదు. బాగా అర్థం అయినవి క్రోమియం, రాగి (కాపర్), ప్లవనం (ఫ్లోరీన్), అయొడీన్, ఇనుము (అయిరన్), మంగనం (మేంగనీస్), మోలిబ్డినం, సోమం (సెలినియం), యశదం (జింక్). మిగిలిన తొమ్మిదింటి గురించి ఇంకా బాగా అర్థం కాలేదు. ఏది ఏమైతేనేమి, ఈ ఇరవయి రెండు మూలకాలూ శరీరానికి అత్యవసరం - అతి స్వల్ప మోతాదులో మాత్రమే. ఎంత తక్కువంటే, ఇవన్నీ కలిపి రోజుకి రెండు వందల మిల్లీగ్రాములు చాలు.

ఇవే కాకుండా మన శరీరానికి హాని చేసే మూలకాలు కూడా మనకి అప్పుడప్పుడు తారస పడుతూ ఉంటాయి. వీటిల్లో ముఖ్యమయినవి నాలుగు: సీసం (లెడ్), బంగారం (గోల్డ్), పాదరసం (మెర్క్యురీ), కేడ్మియం. ఈ నాలుగూ, మానవుని దైనందిన కర్మకాండల ఫలితంగా, ముందు వాతావరణంలో చేరి, అక్కడనుండి మొక్కలలోకి, తదుపరి జంతువుల శరీరాల లోకి చేరి, ఆఖరున మన శరీరంలో తిష్ట వేసికొని, నెమ్మది నెమ్మదిగా మన శరీరాన్ని విష పూరితం చేస్తాయి.

ఇప్పుడు మన శరీరానికి పనికొచ్చే స్వల్ప మోతాదు ఖనిజాల సంగతి చూద్దాం. ఇనుము రక్తచందురం (హిమోగ్లోబిన్) తయారీకి అత్యవసరం. ఈ రక్తచందురమే ఆమ్లజనిని ఊపిరి తిత్తుల దగ్గర గ్రహించి, శరీరం అంతటికీ సరఫరా చేస్తుంది. ఇనుము సరిపడ్డంతగా లేకపోతే రక్తపువిరుగుడు (ఎనీమియా) అనే రోగం వస్తుంది. నీరసం, ఆయాసం ఈ జబ్బు లక్షణాలు. మాంసం, గుడ్లు, ముదరాకుపచ్చగా ఉన్న ఆకుకూరలు, బటానీలు, గింజలు, కిసుమీసు పళ్లు, మొదలయిన పదార్థాలలో ఇనుము విస్తారంగా దొరుకుతుంది. ఇనప పెనం మీద వేసిన అట్లు తిన్నా, ఇనప గిన్నెలలో వండిన వంట తిన్నా కూడ ఇనుము శరీరానికి సరఫరా అవుతుంది.

ఇక అయొడీన్ సంగతి చూద్దాం. మన శరీరంలో ఉండే కాకళగ్రంధి (థయిరాయిడ్) అనే వినాళ గ్రంధి పనిచెయ్యడానికి అయొడీన్ అత్యవసరం. ఈ గ్రంధి కుత్తిక్కాయ(ఏడమ్స్ ఏపిల్) కి రెండు పక్కలా ఉంటుంది. తినే ఆహారంలో అయొడీన్ సరిపడా లేకపోతే, ఈ గ్రంధి పెరిగి పెద్దదవుతుంది. ఈ వ్యాధిని గళగండం (గోయిటర్) అంటారు. సముద్రపు ఉప్పులో అయొడీన్ విరివిగా ఉంటుంది కనుక సముద్రపు ఉప్పు వాడే వారికి ఈ వ్యాధి రాదు.

యశదాన్ని ఇంద్రియ ఖనిజం అనొచ్చు. యశదం మోతాదు తక్కువయితే పెరుగుదల సరిగ్గా కొనసాగదు కనుక యుక్తవయస్సులోకి వచ్చే పిల్లల ఎదుగుదలకి ఇది చాలా అవసరం. అంతే కాదు. ఇది తక్కువ అయితే రుచి, వాసన సరిగ్గా తెలియవు. దెబ్బలని మానిపించేటప్పుడు కూడా యశదం ముఖ్యమయిన పాత్రే వహిస్తుంది.

రాగి ఆరోగ్యానికి మంచిదని మన పూర్వీకులకి కూడా తెలుసు. శరీరంలో రాగి మోతాదు తక్కువయితే ఇనుము ఒంటపట్టదు. అందుకనే కాబోలు, పడుక్కునే ముందు రాగి పంచపాత్రలో నీళ్లు పోసికొని, తెల్లారి లేవగానే తాగే వారు మా భగవాన్లు తాత గారు.

సెలినియం జీవకణాల ఆరోగ్యానికి మంచిది. మన జీవకణాలని నాశనం చేయగలిగే శక్తి ఉన్న శాల్తీలలో స్వతంత్ర రాసులు (ఫ్రీ రేడికల్స్) అనేవి ఒకటి. వీటి వీరవిహారాన్ని అరికట్టి, జీవకణాల ఆరోగ్యాన్ని కాపాడడానికి సెలినియం బాగా తోడ్పడుతుంది. మన పర్యావరణం కల్మషపూరితం అవుతున్న ఈ రోజులలో స్వతంత్ర రాసులు విచ్చలవిడిగా చేసే వీరవిహారాన్ని అరికట్టడం చాలా ముఖ్యం.

పళ్లు పుచ్చిపోకుండా ఉండడానికీ, ఎముకల గట్టితనానికీ ప్లవన లవణాలు అత్యవసరం. మన పళ్ల మీద ప్లవనం ప్రభావం అర్థం అయిన తర్వాత, అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో పుచ్చు పళ్ల రోగాన్ని అరికట్ట గలిగేరు. ఎముకలు ఎదగడానికి మంగనం కూడా కావాలి.

క్రోమియమ్ తక్కువయితే ఇన్సులిన్ తయారీకి ఆటంకం వస్తుంది. ఇన్సులిన్ తగినంతగా రక్తంలో లేకపోతే మధుమూత్ర వ్యాధి వస్తుంది. జీవకణాల జీవన ప్రక్రియలకి (మెటబాలిక్ ఏక్టివిటీస్‌కి) మోలిబ్డినం ముఖ్యంగా కావాలి.

తగినంత మోతాదులో ఈ లవణాలని శరీరానికి ఎలా సరఫరా చెయ్యడం? నాలుగు రుచులతో సక్రమమైన ఆహారం తింటూన్నంత సేపూ మనకి కావలసిన విటమినులు, లవణాల గురించి బెంగ అక్కరలేదు. పప్పులు, దినుసులు, పండ్లు, పిక్కలు, కాయగూరలు, ఆకుకూరలు, పాడి వస్తువులు తింటున్నంత సేపూ, చేపలూ, మాంసం అంతగా తినక పోయినా ఫరవా లేదు. కాని వైద్యుడి పర్యవేక్షణ లేకుండా సొంత వైద్యం చేసికోవడం మాత్రం మంచిది కాదు.

**సంపాదన**

"నీ వయసులో లింకన్‌గారు కష్టపడి సంపాదించేవారు. తెలుసా?" అడిగాడు తండ్రి.

"ఆ విషయం . నాకు తెలియదు కాని, నీ వయస్సులో మాత్రం ఆయన అమెరికా ప్రెసిడెంట్‌గా వుండేవారు" చెప్పాడు కొడుకు. - పి.ఎస్.కుమార్

"నిన్న పర్సు చూసుకోకుండా హోటల్‌కి వెళ్ళాను. సర్వర్ భలే వెరయిటీగా బిల్ ఇచ్చాడనుకో..."

"ఎలా యిచ్చాడేంటి?"

"బిల్‌లో రుబ్బాల్సింది ఐదు కిలోల బియ్యం, రెండు కిలోల మినపప్పు అని రాసిచ్చాడులే..."

-భమిడిపాటి చైతన్య


**అమెరికా తెలుగు రచయితల కథా సంకలనం**

తెలుగు సారస్వతిక చరిత్రలో, మాకు తెలిసినంతవరకూ, ప్రవాసాంధ్రుల రచనలతో, విదేశంలోనే సమకూర్చబడి, ముద్రింపబడిన ఈ మొట్టమొదటి తెలుగు పుస్తకం జూలై నెలలో జరిగిన దశమ తానా సభల లో వెలువరింపబడి, సభా ప్రశంసలు పొందింది. ఇరవై నలుగురు అమెరికా తెలుగు రచయితల సృజనాత్మక కథానికలతో సర్వాంగ సుందరంగా ప్రచురించబడిన ఈ మొదటి సంకలనానికి సుప్రసిద్ధ సాహిత్యవేత్త, ప్రపంచంలోని ప్రవాసాంధ్రుల లో ప్రముఖులు డా. పెమ్మరాజు వేణుగోపాల రావు (అట్లాంటా వాస్తవ్యులు) సంపాదకులు.

Copies are available for a Tax-deductible donation of $10 or more from the publisher.

VANGURI FOUNDATION OF AMERICA, Inc.
( A non-profit literary & cultural organization)

Raju Vanguri
President

P.O. Box 966
Stafford, TX. 77497

Tel: (713) 493 9054
Fax: (713) 499 8179

**1.** Most scientists agree that the place which must have less than 10 inches of average rainfall per year, and also lack of water source. **2.** Ergs. **3.** 1/5 of the world land. **4.** Europe and Antarctic. **5.** The Sahara. It covers almost all of Western Sahara and Egypt and parts of Morocco, Algeria, Tunisia, Libya, Sudan, Chad, Niger, Mali and Mauritania. **6.** Desert. **7.** It is cooler under the ground. **8.** The Shadoof and The Waterwheel. **9.** Officially the hottest 136° F in 1922 at Al Azizyah, Libya and the lowest -128° F in 1983 in Antarctica was recorded. **10.** The optical illusion is known as "Mirage" and that occurs because of bending of the light rays by layers of the air at different temperatures. **11.** The Majave covers Southern Nevada, part of California and Southwestern corner of Utah. **12.** The Camel. **13.** The Arctic. **14.** An Arabian Camel with one hump and the Bactrian Camel with humps. **15.** The Bactrian Camels. **16.** 8 of them which are The Gobi, Turkesthan, Thar, Arabian, Negev, Takla Maken, Iranian and Tengger. **17.** The Atacama in South America and it also has the worlds largest single deposit of Sodium Nitrate. **18.** Southern Mongolia and Northern China. **19.** The Cactus. **20.** The Gobi Desert.

## పువ్వు

శీతల వాతావరణం
ప్రాక్ దిశ సూర్యోదయం
వడివడిగా పాదగమనం
శస్త్రధారి తోటమాలి ఆగమనం.

కళ్ళు తెరవని మొగ్గల అమాయకం
కళ్ళు తెరచిన పువ్వుల ఆరాటం
శాఖపై శస్త్ర ప్రయోగం
వినపడదా పువ్వుల ఆర్తనాదం.

శీతల జల జనిత చలనం
జీవనశక్తిని ఉత్తేజ పరచిన రసాయనం
వికసిత రేకల అందం
నాలుగు గోడల మధ్య పరిమితం.

ఆఘ్రాణించిన అమ్మ సున్నితం
అమ్మను మెచ్చిన పురుష కంఠం
రంగుల జాడీలో నాకు బంధం
నాలుగు కాళ్ళ మేజాపై మకాం

ఎగిరి గంతు వేసిన మార్జాలం
వాసన చూసి విడిచిన జాగిలం
కిటికి నుండి చూసిన తుమ్మెద నేస్తం
వివరిస్తాయా సోదరికి నా నిర్బంధం?

గణగణ మ్రోగుతున్న శ్రవణయంత్రం
అతిథుల ఆగమనం
అభ్యాగతుల నఖఖండన ఫలితం
నా జీవనస్రవంతికి ఆటంకం

స్వేచ్ఛాగాలి పీలుస్తున్న సోదరి జీవనం
శీతలయంత్రం జనిత వాయువు నా జీవనం
ప్రకృతి ప్రసాదం సోదరి నిలయం
ఐశ్వర్య ప్రాసాదం నా ఆశ్రయం
ప్రకృతి ఒడిలో సోదరి ఆనందం
వికృతి పట్టులో విన్పించని నా ఆక్రందనం

— గవరసాన సత్యనారాయణ
*Waltham, Mass.*


**H.E.L.P. FOUNDATION, Inc**
**(Non-profit tax exempt organization, ID# 22-3309963)**
**11 Patterson Court, Holmdel, NJ 07733**
**Tel: 908-264-7422**

*H*ealth and
*E*ducation for
*L*ess
*P*rivileged

## WALKATHON

**SEPTEMBER 10, 1995, SUNDAY, 9:00 am to 1:00 pm**

All Donations to support Orphans

No Age Limit. Anybody healthy and can walk a few miles can participate.

Will you please volunteer a few hours of your time to make a difference in the life of an orphan. Please bring your family and friends and show you care for the needy, helpless, and destitutes.

Special appeal to high school kids. They will get a certificate from the Foundation for doing community service.



**WE NEED WALKERS AND VOLUNTEERS**

***For details please call Madhavi Polepalle at 908-264-7422***

***ALL DONATIONS A[illegible] TAX DEDUCTIBLE***


ఇది నా స్వంతం కాదు - వెనకెప్పుడో ఒక పత్రికలో చదివాను. అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రంలో పుచ్చకాయల (వాటర్‌మెలన్) తోటలు పుష్కలంగా వున్నాయి. హైవేలో డ్రయివ్ చేసుకుంటూ వెళ్తున్న దంపతులకి ఒక బోర్డు కనిపించింది: 'ఇక్కడ పుచ్చకాయలు వుచితం - మీరు తినగలిగినన్ని తినవచ్చు.'

ఆ దంపతులు కారు ఆపి, లోనికి వెళ్ళి, ఈ ప్రకటనలోని కిటుకేమిటి? - అని అడిగారు.

'మీరు తింటూ ఆ గింజలన్నీ ఈ బకెట్లో పడేయాలి. ఒక ప్రసిద్ధ కంపెనీకి ఈ గింజలతో, అంటే, ఈ విత్తనాలతో అవసరం వుంది' అని ఆ వ్యాపార రహస్యం చిరునవ్వుతో తెలిపాడు అక్కడున్న వ్యక్తి.

—వి కృష్ణవేణి
నెల్లూరు-3


# Peter Santhosh Kollory

**Attorney at Law**
216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.


Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents